Issued on 16-10-1957

VOL. V
No. 6



24th July, 1957
(Wednesday)

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Part II—PROCEEDINGS OTHER THAN QUESTIONS AND ANSWERS

CONTENTS

NOTE: *At the commencement of the speech denotes confirmation from the Member not received in time.

PRINTED BY AJANTA PRINTERS, SECUNDERABAD
FOR THE DIRECTOR, GOVERNMENT PRINTING PRESS
ANDHRA PRADESH, HYDERABAD.

1957

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[*Part II—Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Thirty-eighth Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 24th July, 1957.

The House met at Half Past Eight of the Clock

[*Mr. Speaker in the Chair*]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Notification issued under Sec. 11 (1) *of the Madras Motor Vehicles Taxation Act,* 1931

The Chief Minister (*Sri N. Sanjeeva Reddy*) : Sir, I beg to lay on the Table of the House, under sub-section (2) of Section 11 of the Madras Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931), a copy of Notification No. 58 issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931, published at page 176 in Part I of the Andhra Pradesh Gazette dated 7-2-1957.

Mr. Speaker : Paper laid on the Table of the House.

BUDGET — DEMANDS FOR GRANTS

DEMAND No. XXIV — Welfare of Scheduled Tribes, Caste etc. *Rs.* 2,19,81,600

DEMAND No. XXV — Other Miscellaneous Departments *Rs.* 93,24,700

The Minister for Social Welfare and Labour (*Sri D. Sanjivayya*) Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2,19,81,600 under Demand No. XXIV - Welfare of Scheduled Tribes, Castes, etc."

"That the Government be granted a sum not exceeding Rs. 93,24,700 under Demand No. XXV,. Other Miscellaneous Departments."

Mr. Speaker: Motions moved.

శ్రీ డి. సంజీవయ్య: అధ్యక్షా, 57–58 వ సంవత్సరపు ఆయవ్యయ పట్టికయందుగల 24, 25 పద్దును ప్రతిపాదిస్తూ దీర్ఘోపన్యాసము చేయక పోయినా, ఒకటి రెండు విషయాలు నేను చెప్పిన తరువాత దీనిపై చర్చ సాగించవలసినదిగా యీ విధాన సభాసభ్యులను కోరుతున్నాను. సాంఘిక సంక్షేమములో హరిజనులు గిరిజనులు విముక్తజాతులవారు, వెనుకబడిన జాతులవారియొక్క సంక్షేమం ఇమిడియున్నదన్న సంగతి అందరికి తెలిసినటు వంటి విషయమే. హరిజనులు అనేటటువంటివారు ఎవరు, అన్న ప్రశ్న ఉదయించినపుడు దానికి సమాధానము చెప్పవలసిన అగత్యముగాని, అవసరముగాని ఉన్నదని నేను భావించను. మాలమాదిగలు అంటరానివారుగా అనాది నుండి పరిగణింపబడుతున్నారు. ఈరోజు హరిజనులని పిలువబడుతున్నారు. "అరయ అనాదినుండి నిరాదరులయ్యు, నిరక్షరాస్యులౌ హరిజనులు"–వీరిని బాగుపర్చాలి, వీరికి అభివృద్ధిచేకూర్చాలి అన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇతోధికంగా కృషిచేస్తున్నది. అయితే మాలమాదిగల విషయం వచ్చినప్పుడు, ఎవరయ్యా యీ మాలమాదిగలు అని అడిగితే చాలా పేరెన్నికగన్న కవీశ్వరుడు యీ విధంగా చెప్పినాడు.

"మాల మాలకాదు మహిమీద నేడొద్దు
మాట తప్పినట్టివాడు మాల, వాని మాలయన్న
వాడెపో పెనుమాల"

అన్నారు కాబట్టి, కులముచేత మాలవాడు అని అనుకొంటే అది పొరపాటు. గుణముచేత మాలవాడౌతూంటారు. ఆ కారణంచేత అన్ని కులాలలోను, అన్ని వర్గాలలోను, అన్ని జాతులలోను అన్నిమతాలలోను మాలవారు ఉన్నారు అన్నటువంటి సంగతి ఒకటి తెలిసిపోతున్నది. వీరి సంక్షేమము గురించి మాట్లాడవలసివచ్చినపుడు, ప్రభుత్వము ఏమిచేస్తున్నదో అది చెప్పవలసిఉన్నది. వీరు అవిద్యచేత, విద్యావిహీనతచేత, నిరుద్యోగముచేత, ఆకలిబాధలచేత, అనారోగ్యముచేత బాధపడుతున్నారు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అంటే, అన్ని కులాలలోని మాట తప్పిన వారంతానా ?

శ్రీ డి. సంజీవయ్య : మాట తప్పినవాడే మాలైతే మాట తప్పినవాళ్లు లేకుండా ఉంటారా ? అందరూ మాట తప్పకుండా, అందరూ సత్యహరిశ్చంద్రులైతే సంతోషమే. అటువంటి పరిస్థితి, అటువంటి వాతావరణము రావాలనే మేము ఆకాంక్షిస్తున్నాము. వీరియొక్క అవిద్యను అనారోగ్యాన్ని తొలగించటానికి ప్రభుత్వం ఏవిధంగా దోహదం చేస్తోంది అన్న విషయంగురించి మాట్లాడవలసిఉన్నది. విద్య చాలా ప్రాముఖ్యత గలది. విద్యావిహీనతచేతనే వీరు యీ అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వము గ్రహించినది. "విద్యవిహీనః పశువు" అన్నారు. విద్యలేనివాడు వింతపశువు అన్నారు. కాబట్టి విద్యాగంధం వీరికి కలుగజేసినట్లయితే ఆ విద్యవల్ల విజ్ఞానం సంపాదించుకొని, విజ్ఞానముచేత ఆలోచనాశక్తి లోకజ్ఞానము ఇంగిత జ్ఞానము సంపాదించుకొని వారి అధ్వాన్న పరిస్థితికి కారణాలేవో వారే ఆలోచన చేసుకొని, వారే తమ పరిస్థితిని బాగు పర్చుకోటానికి ప్రయత్నంచేస్తారనే ఉద్దేశముతో విద్యకే ప్రధానమైన స్థానాన్ని ప్రభుత్వము కల్పించింది. ఈనాడు బడ్జెటులో చూసినట్లయితే దాదాపు 60 లక్షల రూపాయలు ఆంధ్రలో ప్రభుత్వం యీ హరిజనులకు ఖర్చుపెడుతూంటే అందులో 40 లక్షలకు పైగా విద్యకే ప్రభుత్వం ఖర్చుపెడుతున్నది. హాస్టల్ సౌకర్యాలు, విద్యార్థి విద్యార్థినిలకు వసతిగృహాలు ఏర్పాటుచేసినారు. అందులో ఉండి చాలామంది బాలబాలికలు చదువుకొంటున్నారు. ఈనాడు ఆంధ్ర ప్రాంతంలో 408 విద్యార్థి విద్యార్థినిల వసతిగృహములు ఉన్నవి. అందులో చదువుకొనేవారి సంఖ్య 10,480 ఉన్నది. అందులో ఒక్కొక్కరికి సంవత్సరానికి 150 రూ. చొప్పున ప్రభుత్వము సహాయము చేస్తున్నది. ఈ సహాయము వల్ల యీరోజు చాలామంది పట్టభద్రులై, ఉన్నతవిద్యగడించి ఉన్నత ఉద్యోగాలలో, ఉన్నతస్థానాలాక్రమించుకొని దేశంకోసం పాటుబడుతున్నారు.

అంతేకాకుండా అనేకపాఠశాలలలో పెద్దపెద్ద కళాశాలలలో చదువుకునే విద్యార్థులకు విద్యార్థివేతనాలు యిస్తున్నారు. దాదాపు 9 లక్షల రూపాయలు విద్యార్థి వేతనాలక్రింద ఖర్చవుతుంది. అంతేకాకుండా యీ కులాలవారికి ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఇంతకుపూర్వం 1955-56 వ సంవత్సరంలో 458 పాఠశాలలు, 1956-57 వ సంవత్సరంలో 480 పాఠశాలలు వున్నాయి. ఈ సంవత్సరం అవి 515 కాబోతున్నాయి. ఇందులో చాలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలలో చదువుకుండే విద్యార్థులకు విద్యార్థినులకు కూడా మధ్యాహ్నం భోజనం ఏర్పాటుచేస్తున్నారు. దానికోసం దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. విద్యావిషయంలోనే కాకుండా యింకా అనేక విషయాలలో వారికి సహాయం చేయవలసిన పరిస్థితి

వస్తున్నది. వీరు నివసించేటటువంటి ప్రాంతాలకు వెళ్ళి చూచినట్లయితే, వాటిని హరిజన చేరిలంటారు. హరిజన పేటలంటారు. మద్రాసు ప్రభుత్వంవారు యీ చేరి అనేటటువంటి పదాన్ని ఉపయోగించకూడదని ఒక ఉత్తర్వుజారీ చేశారట. హరిజనపేట అనో, హరిజనబస్తీ అనో వాడాలని అన్నారట. మనంకూడా అటువంటిది ఏర్పాటు చేసుకుంటే మంచిదని ఆలోచిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : హరిజన నగరం అంటే బాగుంటుంది.

శ్రీ డి. సంజీవయ్య : మంచిదే. హరిజన నగరం అన్నా బాగుంటుంది. పట్టణం అని కూడా అనవచ్చు. ఏదయినా అనవచ్చు. చేరీ అనే పదం కళంకంగా వుంది అనుకుంటున్నారు కాబట్టి దానిని మార్చాలి. వారు నివసించే ప్రాంతాలకు వెళ్ళి చూచినట్లయితే అవి అనారోగ్యానికి ఆటపట్లయి వుంటాయి. అంతే కాకుండా ఒక ఇంటిమీద యింకో ఇల్లు, ఉంటుంది. ఇల్లని చెప్పడానికి అవకాశం లేదు. పూరిగుడిశలలో నివసిస్తున్నారు. వారునివసించే ప్రదేశాలు నిజంగా మానవులకు వాసయోగ్యం కానటువంటి ప్రదేశాలుగా వున్నాయి. ఒకనాడు మన ప్రధానమంత్రి పండిత జవహర్లాలు నెహ్రూ. బెంగుళూరులోనో మదరాసులోనో ఒకచోట ఆ పట్టణాన్ని చూచినతరువాత, చాలా అందమైన పట్టణం "The City Beautiful" అని చెప్పినతరువాత, "అయ్యా, ఈ సిమెంటురోడ్డు, తారురోడ్లు ఎలక్ట్రిక్ దీపాలు, యివన్నీ బాగానే వున్నాయి. మురికిపేటలని చెప్పబడే ప్రాంతానికి కూడా నన్నుతీసుకొనివెళ్ళండి. ఆ slums ను చూడాలి" అన్నారు. వారినక్కడికి తీసుకొని వెళ్ళినారు. చూస్తే, పాపం, వారికి నిజంగా హృదయ విదారకమైన దృశ్యాలు కన్పించినాయి. ఆయనవెంటనే అన్నారు, "వీటినన్నిటినీ దగ్ధంచేయాలి" అని. అంటే దానిఅర్థం అక్కడ ప్రజానీకానికి హానికలిగించాలని కాదు. ఇటువంటిమురికి ప్రాంతాలు, యిటువంటి అనారోగ్య ప్రాంతాలు ఉండకూడదనీ, వారికి కూడా ఆరోగ్యకరమైన, వాసయోగ్యమైనటువంటి ప్రదేశాలలో భవనాలనుకట్టించి, పెద్దపెద్ద మూడంతస్తుల మేడలు లేకపోయినా చిన్నగది, నివసించడానికి ఆరోగ్యకరంగా ఉండే వసతి ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతోనే ఆయన అన్నారు. ఆయన అన్నమాటప్రకారం కేంద్రప్రభుత్వంలోకూడా యీ slum clearance, మురికిపేటల అభివృద్ధిచేయడం అనేదాన్నిగురించి కొన్నికోట్లరూపాయలు రాష్ట్రప్రభుత్వాలకు యిస్తున్నారు, స్థానిక సంస్థలకు యిస్తున్నారు, పురపాలక సంఘాలకు యిస్తున్నారు. కాని మొన్ననేతెలిసినది, దీనిని 3 లక్షల జనాభా కలిగినటువంటి, అపైన జనాభా కలిగినటువంటి పట్టణాలకే వర్తింపచేస్తున్నారని. అది తగ్గించి కనీసం లక్ష లేక 50 వేల జనాభాగల ప్రతి పట్టణానికీకూడా వర్తింపచేస్తే బాగుంటుందని అనుకుంటున్నాము. ఆవిధంగా మొన్న మనపార్లమెంటు సభ్యుల సమావేశంలో స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు చెప్పినారు. అప్రకారం ప్రయత్నంచేసి తెప్పించుకున్నట్లయితే

కనీసం కొన్నికొన్ని పట్టణాలలోనయినా యీ మురికిపేటలు లేకుండా చేసుకోడానికి అవకాశంవుంటుంది. ఇక పల్లెప్రాంతానికివెళ్ళి చూచినట్లయితే ఈ ఇండ్లసమస్య చాలా విపరీతంగా వున్నది. చాలా కష్టంగానే వుంది. ఎక్కడ చూచినా "మాకు యిండ్లస్థలాలు కావాలి, మేమునివసించే ప్రదేశాలు చూడండి, మీరు యిళ్ళు కట్టించకపోయినా మాకు కనీసం స్థలాలైనాయిస్తే అక్కడ గుడిసెలైనా వేసుకుంటాం. ఒకగుడిసెమీద ఒకగుడిసెవుండి క్రిక్కిరిసి వుండకుండా గాలి, వెలుతురు, ఆరోగ్యానికి అనుకూలంగావుండే పద్ధతులలో మేము ఏర్పాటు చేసుకుంటాం" అని అడుగుతున్నారు. మొన్న లెక్కతీసి చూచినాము. చూస్తే, ఆంధ్ర ప్రదేశ్‌లో 45 లక్షలమంది హరిజనులున్నారు. ఒక్కొక్క కుటుంబానికి 5 మంది అనుకుంటే 9 లక్షల కుటుంబాలవుతాయి. ఒక్కొక్క కుటుంబానికి కనీసం 5 సెంట్లస్థలం అయినా యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది నీటిపారుదల వసతిగల ప్రదేశంగాని, మెరక పొలముగాని 5 సెంట్లయినా లేకపోయినట్లయితే ఆరోగ్యకరంగా నివసించడానికి అవకాశంలేదనే అభిప్రాయంతో ప్రభుత్వం ఆవిధంగా నిర్ణయించింది. వారందరికీ ఈప్రకారం ఒక్కొక్క కుటుంబానికి 5 సెంట్లచొప్పున యిండ్లస్థలం యివ్వవలసివచ్చినట్లయితే దాదాపు 8, 9 లేక 10 కోట్లు అవుతుందేమో! మరి మనం ఖర్చుపెడుతూండేదిచూస్తే సంవత్సరానికి 5 లక్షలు లేక 6 లక్షల రూపాయలకంటె ఎక్కువలేదు. ఈ ప్రకారం మనంపోతే శ్రీ సుందరయ్యగారు ఒకసారి చెప్పినట్లు 500 సంవత్సరాలవుతుందో, 300 సంవత్సరాలవుతుందో! వంద సంవత్సరాలకు పైగా ఖచ్చితంగా అవుతుంది. అవతల 200 సంవత్సరాలో 300 సంవత్సరాలో అయితే చెప్పలేం. అయినా 100 సంవత్సరాలలోగా దీనిని తీర్చలేమని మనకు తెలిసిపోతుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాం, కేంద్రప్రభుత్వంవారే కొంత సహాయంచేస్తే బాగుంటుందని. అసలు కేంద్రప్రభుత్వాన్ని అడగడానికి కారణం యేమిటంటే, హరిజనులకు త్రాగే నీటి బావులను త్రవ్వించే విషయంలో కేంద్రప్రభుత్వమే అంత ఖర్చును సంపూర్ణంగా భరిస్తూ centrally sponsored schemes అనేటటువంటివి పెట్టి బావులను త్రవ్విస్తున్నారు. ప్రతిసంవత్సరం 75బావులను త్రవ్విస్తున్నారు. అదే ప్రకారం యిండ్ల స్థలాలను గురించి ఒక centrally sponsored scheme ఏర్పాటుచేసి, సంపూర్ణంగా వారే ఖర్చు భరించేటట్టు చేస్తే బాగుంటుందని అడుగదలచుకున్నాను. సంవత్సరానికి 20 లక్షలయినా వారు యిస్తే 5 సంవత్సరాలలో ఒక కోటి రూపాయలు ఖర్చయితే సంపూర్ణంగా యీ సమస్యను పరిష్కరించలేకపోయినా కొంతవరకైనా సంతృప్తికరంగా చేసుకోగలుగుతామనే ఆశతో అడుగుతున్నాం. అంతేకాదు, మహాత్మాగాంధీ శిష్యుడు మహోత్కృష్టమైన దేశ సామరస్యాన్ని సాధించాలనే ఉద్దేశ్యంతో ధనాఢ్యులు ఎక్కు

వగా వుండి, అదే ప్రాంతంలో నిరుపేదలు ఉండినట్లయితే అసంతృప్తికి కారణమవుతుంది, అలజడికి అవకాశం యిస్తుందేమో అనే ఉద్దేశ్యంతో ఎన్నెన్నో మంచి భావాలతో వినోబాభావేగారు భూదానోద్యమాన్ని ప్రారంభించారు. ఈ భూదానోద్యమంలో చాలమంది పొలాలు యిస్తున్నారు. వందలాది వేలాది ఎకరాల భూమిని విరాళాలుగా యిచ్చే పెద్దలకు నేను యీ సభద్వారా మనవి చేస్తున్నాను. గ్రామానికి సమీపంగా వుండేటటువంటి స్థలం హరిజనులు ఇండ్లు కట్టుకోడానికి ఉపయోగించే స్థలం ఒకఎకరం యిస్తే వందల ఎకరాలు యిచ్చిన దానికన్నా బాగుంటుంది. అదే నిజమైన భూదానం- అని ఎన్నోతూర్లు సమావేశాలలో, సభలలో కూడా చెప్పాను. ఇప్పుడు కూడా మనవిచేస్తున్నాను, ఆవిధంగా ఒకసారి నేను ప్రయత్నంచేశాను. పశ్చిమ గోదావరి జిల్లాలో నేను పర్యటించిన సందర్భంలో యలమంచిలి అనే గ్రామంలో యిదే విషయాన్ని నేను చెప్పినప్పుడు అక్కడున్నటువంటి రైతులు పాపం, సత్సంకల్పంతో సద్భావంతో హరిజనులకు సహాయంచేయాలనే ఉద్దేశ్యంతోనే అక్కడికక్కడ తలో 10 సెంట్లు భూమిని దానంచేశారు. ఈవిధంగా ప్రతి గ్రామంలోని రైతులు, పెద్దలు, ఉదారస్వభావులు ముందుకు వచ్చి సహాయం చేసినట్లయితే యీ సమస్యను పరిష్కరించగలమేమో గాని, కేవలం ప్రభుత్వం యొక్క డబ్బుతోనే వారికి యిండ్ల స్థలాలు కల్పించాలంటే యీ సమస్య త్వరగా పరిష్కారం కాదని నేను మనవిచేస్తున్నాను. అంతేకాదు, బావుల విషయంలో కూడా అనేకలక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నాం. కేవలం త్రాగడానికైనా మంచినీరు యివ్వకపోయినట్లయితే యిదేమి ప్రభుత్వమనే విమర్శ వస్తున్నది. గ్రామాలకు వెళ్ళి చూస్తే ఒకే బావి వుంటుంది. ఆ బావిలో సవర్ణ హిందువులు అంతా దిగి నీళ్లు చేదుకోడానికి అవకాశంవుంటుంది. కాని మాలమాదిగలు అందులో ప్రవేశించి నీరు చేదడానికి అవకాశంలేదు. ఎన్ని ప్రయత్నాలుచేసినా అక్కడ మంత్రులు, ఉద్యోగస్థులు వున్నటువంటి సందర్భంలో గ్రామస్థులు హరిజనులా బావిలోనుండి నీరు తీసుకోడానికి ఒప్పుకుంటారు. కాని ఆమంత్రులు ఉద్యోగులు వెళ్ళివచ్చిన తరువాత మరుచటిరోజు వారిని రానివ్వడంలేదు. అందువల్ల హరిజనులకు ప్రత్యేకంగా బావులు త్రవ్వించవలసిన అగత్యం ఏర్పడుతుంది. సంవత్సరానికి దాదాపు 2, 3 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నాం, అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వంవారు సంవత్సరానికి 75 బావుల చొప్పున యీ 11 జిల్లాలలో త్రవ్విస్తున్నారు. అంతేకాకుండా యింకా అనేకవిధాలుగా యీ హరిజనులకు......

శ్రీ గోపిడి గంగారెడ్డి : 11 జిల్లాలయితే మిగతా 9 జిల్లాలలో లేదా ?

శ్రీ డి. సంజీవయ్య : ఇప్పుడు ఆంధ్రను గురించే మాట్లాడుతున్నాను. తెలంగాణా విషయానికి వస్తాను. అంతేకాకుండా యింకా అనేక విధాలుగా

యీ హరిజనులకు సహాయం జరుగుతున్నది. ఉద్యోగాల విషయంలో దాదాపు 100 ఉద్యోగాలు ఖాళీ వచ్చినట్లయితే 16 scheduled castes, scheduled tribes కి కేటాయిస్తున్నారు. వెనుకబడిన కులాలవారికి నూటికి 25 వంతున కేటాయిస్తున్నారు.

ఈవిధంగా హరిజనులకు చదువుకునే సౌకర్యాలు కల్పించడమేకాకుండ చదువుకున్నవారికి ఉద్యోగ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు. ఇండ్ల స్థలాల సౌకర్యాలు, బావుల సౌకర్యం, మురుగు దొడ్ల సౌకర్యం, ఇటువంటి చిన్న పనులన్ని జరుగుతున్నాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వంవారు కొన్ని శిక్షణ శిబిరాలు, training camps లేక centres ఏర్పాటుచేస్తున్నారు. వడ్రంగం మొదలైన చేతివృత్తులలో శిక్షణ ఇస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో అమలు జరుగుచున్నది. Stenography అంటే Short-hand లో కొంతమందికి శిక్షణ ఇస్తున్నారు. ఇది చాలా లాభదాయకమైనదని నేను భావిస్తున్నాను. S.S.L.C. ప్యాసై, ఇంటర్మీడియట్ fail అయి కాని B. A. చదువలేక కాని ఉన్నవారికి ఎక్కడ ఉద్యోగం లభించే అవకాశం లేకపోతే, ఈ stenography లో మంచి అవకాశాలున్నాయని నేను భావిస్తున్నాను. స్టెనోగ్రాఫరులు లేరని ప్రతి ఆఫీసు నుంచి వినబడుతున్నది. Employment exchange వారి రికార్డు చూచినా ఇదే తెలుస్తున్నది. మాదగ్గరకు short-hand typists ఎవరూ వచ్చి రిజిష్టరు చేసుకోడం లేదు, ప్రతి ఆఫీసునుంచి అడుగుతున్నారని వారు చెబుతున్నారు. ఇటువంటి ఉపయోగకరమైన శిక్షణను కేంద్రప్రభుత్వంవారు ఇప్పించడం సంతోషదాయకమైన విషయం. దీనిని ఇంకా విస్తృతంచేసి అనేక కేంద్రాలలో ఇటువంటి శిక్షణ శిబిరాలను ఏర్పాటుచేస్తే చాలామందికి లాభదాయకంగా ఉంటుంది. ఈ లాభాన్ని పొంది ఉద్యోగాలుపొంది వారు బాగావృద్ధికి వస్తారనే ఆశ నాకు ఉన్నది. తెలంగాణాకు సంబంధించినంతవరకు నూతనమైన పద్ధతి ఉన్నది. Scheduled Castes Scholarships Board అని ఒకటిఉన్నది. దానికి తొలుదొల్త ఒకకోటి రూపాయలు ఇచ్చారు. అందులోనుంచి ప్రతి సంవత్సరం హరిజనుల విద్యకోసమై ఖర్చుచేస్తూ మిగిలినదానిని ఆ ఫండులో చేరవేస్తూ వచ్చారు. ఇందులో ఇపుడు దాదాపు 20 లక్షల రూపాయలున్నదని అనుకుంటున్నాను. ఖచ్చితమైన లెక్కలు Accountant General ఆఫీసునుంచి తెప్పిస్తున్నాము. వారిని అడిగాము. ఇంకా రాలేదు. వారు సరిఅయిన పరీక్ష, పరిశీలనచేసి ఎంత డబ్బుఉన్నదో రూపాయి, అణాల పైసలతో చెబుతారు. ఈ సంవత్సరం దాదాపు 12 లక్షల రూపాయలు హరిజనుల విద్యకోసము పాఠశాలల కోసమనండి, విద్యార్థి వేతనాలకోసమని అనండి, ఇతర విద్యాసౌకర్యాలకోసం అనండి ఖర్చు చేస్తున్నాము. ఇండ్లస్థలాలు బావులు కార్యక్రమం ఇక్కడకూడాఉన్నది. దాదాపు 8 లక్షల రూపాయలు దానికోసము ఖర్చుచేస్తున్నాము. కేవలం ఇండ్లస్థలాల

కోసమే బడ్జెటులో 2 లక్షలరూపాయలు పైచిలుకుఉన్నది. దానిని ఖర్చుచేసి ఇండ్ల స్థలాలను ఇప్పించడమేకాకుండా తెలంగాణాలో మరొక విశేషమున్నది. ఇండ్ల స్థలాలను ఇవ్వడమేకాకుండా ఇండ్లు కట్టుకోడానికి కూడా కొంత సహాయం చేస్తున్నారు. Zinc sheets, asbestos ఏదో roofing material ఇచ్చి కొంత సహాయము చేస్తున్నారు. ఈసహాయాన్నిపొంది ఈపట్టణంలోనే అనేకమంది ఇండ్లను కట్టుకున్నారు. ఇంకా పల్లెప్రాంతాలలో కూడా కొంతమంది కట్టుకున్నారు. నేనుచూశాను. ఇంతచేస్తున్నప్పటికి తెలంగాణాప్రాంతంలో ఎంతమంది హరిజనులున్నారో అంతమందికి ఇవ్వలేకపోతున్నాము. అంతమందికిలేదు సరికదా 10%కు కూడా ఇవ్వలేకపోతున్నాము. కారణం, మనంఖర్చుచేసే డబ్బు స్వల్పం అవడమే. ఇంకా విశేషంగా ఖర్చుచేయవలసిన అగత్యం ఉన్నది. అయితే రాష్ట్రప్రభుత్వ ఆర్థిక పరిస్థితులుకూడా మనకు తెలియనివికావు. అందుచేతనే వీరికి తగిన సహాయం జరగడంలేదని మనవిచేస్తున్నాను. ఇక విముక్తజాతులకొరకు ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటుచేశారు. Land colonisation schemes, ఇండ్లుకట్టుకునే స్కీములుద్వారా ఎన్నోవిధాల సహాయం చేస్తున్నాము. దాదాపు 5, 6 లక్షల రూపాయలు ఖర్చుఅవుతున్నది. వెనుకబడిన జాతులవారికి కూడా స్కాలర్ షిప్స్ రూపంలో హాస్టల్ గ్రాంటుల రూపంలో, విద్యావిషయకంగా విశేష సహాయం చేస్తున్నాము. మధ్యాహ్నం భోజనం విషయంలో వెనుకబడిన తరగతులవారికి కొంత సహాయం జరుగుతున్నది. ఇక కొండజాతులవారిని గురించి ఒకటి రెండు విషయాలు మనవిచేయ దలచుకున్నాను. శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కర్నూల్ జిల్లాల్లో నల్లమల కొండలు, మహబూబ్‌నగర్, కరీమ్‌నగర్, అదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో కోయవారున్నారు; చెంచువారున్నారు. వారినే అనేక పేరులతో పిలుస్తున్నాము. వారి సంక్షేమం చాలా ముఖ్యం. వారు నాగరిక ప్రాంతాలకు దూరంగా ఉంటున్నారు. కట్టుకోడానికి సరిఅయిన గుడ్డలులేని పరిస్థితులలో కొన్ని ప్రాంతాలలో ఉన్నారు. వారి తిండి, వారి ఆచారాలు, వారి నాగరికత చూస్తే నిజంగా స్వతంత్ర భారతదేశంలో కూడా ఇటువంటి ప్రజలున్నారా అనిపిస్తుంది. ఏ ప్రభుత్వానికైనా వారి అభివృద్ధికి విద్యావిషయకంగాను ఇతర విధాలుగాను, ప్రణాళికలు తయారుచేసి, వారి సమస్యలను పరిష్కరించాలనే యోచన కలుగుతుంది. కొండజాతులవారికి అనేక విధాలుగా కేంద్ర ప్రభుత్వం సహాయంచేస్తున్నది. హరిజనుల కోసము సహాయంచేసేది స్వల్పమే. అయినా కొండజాతులవారికోసము విశేషముగా కేంద్రప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది. మన సంవిధానములో ఆర్టికలు 275 (1) క్రింద సహాయం చేస్తున్నారు. ఆ సహాయాన్ని పొంది మేము కార్యక్రమాన్ని సాగిస్తున్నాము. ఈ కొండ ప్రాంతాల గురించి మనం ఆలోచించేటప్పుడు మనం ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవలసినది రహదారి సౌకర్యాలు. రహదారి సౌకర్యాలు

సక్రమంగా లేని కారణంచేతనే కొండప్రాంతాలలో నివసించే ప్రజలు నాగరిక ప్రాంతాలకు రాలేకపోవడం, ఈ ప్రాంతాలలోనివారు అక్కడకు వెళ్లలేకపోవడం, ఇటువంటి సన్నిహిత సంబంధ బాంధవ్యాలు లేనికారణంచేతనే వారు ఇటువంటి పరిస్థితిలో ఉన్నారు అని ప్రభుత్వం భావిస్తున్నది. ఆ కారణం చేతనే రహదారి సౌకర్యాలకోసము లక్షలాది రూపాయలు ధనం ఖర్చుచేస్తున్నది. నూతన రోడ్లను నిర్మాణంచేస్తున్నది. తరువాత ప్రధానమైనది ఆరోగ్యము. ఈ మధ్య నేను శ్రీకాకుళం జిల్లాలో కొండజాతులవారిని చూచినపుడు వారి రోగాలు చాలావరకు అంతరించిపోయాయి. రెండు సంవత్సరాల క్రితం నేను శ్రీకాకుళం జిల్లాకు వెళ్ళి చూసినపుడు కురుపాం ప్రాంతంలో ఉన్న కోయవారికి 'యాస్' జబ్బు ఉండేది. వారి ఒడలు అంతా పుండు మాదిరి ఉండేది. అరికాలు మీదకూడా పుండ్లు ఉండేవి. వారు నడవడానికి కూడా అశక్తులుగా ఉండేవారు. ప్రభుత్వంవారు తలపెట్టిన యాంటీ-యాస్ ఉద్యమంవల్ల నైతేనేమి, ఇచ్చిన మందులు, ఇంజెక్షనుల వల్ల నైతేనేమి ఆ వ్యాధి పూర్తిగా అంతరించినది. వారందరు సంపూర్ణంగా ఆరోగ్యకరంగా ఉండే పరిస్థితులు ఏర్పడినవి. గత మే మాసములో నేను మరల ఆ ప్రాంతానికి వెళ్లాను. వెళ్ళిచూస్తే రెండు మూడు సంవత్సరముల క్రితం నేను చూచిన దృశ్యానికి, మొన్నసారి చూచిన దృశ్యానికి ఎంత మహత్తరమైన ఆశ్చర్యకరమైన తేడాఉన్నదో చెప్పలేను. వారు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలిగారని నాకు అర్థమైనది. అక్కడ మలేరియా వ్యాధి కూడా హెచ్చుగా ఉంటుంది. యాంటీ-మలేరియా చర్యల వల్ల అక్కడ దోమలు లేకుండా ఉండే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వారి ఆరోగ్యం అభివృద్ధిచెందడం ముఖ్యం. వారికి ఆరోగ్యమే లేకపోతే, బ్రతకడానికి అవకాశం లేకపోతే, ఈ రహదారులు, పాఠశాలలు, ఇతరత్రా ఏర్పాటుచేసే సౌకర్యాలు ఎవరికొరకు ? వారి ఆరోగ్యాన్ని కాపాడాలి. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అటువంటి ఆరోగ్యమునుసమకూర్చి మనంఇతరత్రా కలిగించేసౌకర్యాలను వారు అనుభవించే పరిస్థితులలో పెట్టడం ప్రభుత్వ కనీస ధర్మం. కాబట్టే వారి ఆరోగ్య విషయంలో అమితంగా ఇతోధికంగా శ్రద్ధవహిస్తోంది ప్రభుత్వం. వారికికూడా గృహవసతులను ఏర్పాటుచేయడం, త్రాగేనీటికై బావులను త్రవ్వడం-ఇటువంటి కార్యక్రమం కూడా జరుగుచున్నది. విద్యావిషయంలో హరిజనుల కంటె కూడా కొండజాతులవారు వెనుకబడిఉన్నారు. ఇందులో అతిశయోక్తి ఏమీ లేదు. వారికి ప్రత్యేకం 562 పాఠశాలలు ఏర్పాటుచేశాము. ఆంధ్రప్రాంతం లోని విషయం నేను చెబుతున్నాను. అన్ని పాఠశాలలను నిర్వహించడం సాధ్యంకాదని ఒక ప్రత్యేక జిల్లా విద్యాశాఖాధికారిని వేశాము. కర్నూలు జిల్లాలో నల్లమల కొండలలో ఉండే చెంచువారికి దాదాపు 20 పాఠశాలలు ఉన్నాయి. ఇవి వారి విద్యాభివృద్ధికోసం ప్రభుత్వంచేసే ప్రయత్నాలలో కొన్ని. అంతేకాకుండా వారి ఆర్థిక పరిస్థితులను కూడా బాగుచేసే ప్రణాళికలు అమలు

జరుగుతున్నాయి. ముఖ్యమైనది సేద్యం, వీరు అనేక విధాలైన పంటలు పండిస్తారు. అల్లం, ఉల్లిపాయలు, పిప్పళ్ళు పండిస్తారు. పిప్పళ్ళుఅనేవి వైద్యానికి పనికివచ్చే మూలికగా పరిగణిస్తారు. కమలాపండ్లు, అరటిపండ్లు అడవులలో ఉండే ఇతర సంపదను తీసుకువచ్చి అమ్ముతుంటారు. అందులో అడ్డఆకులు ఒకటి. సేద్యంచేసే విషయంలో వారికి సహాయంచేయాలని అనేక పథకాలు, ప్రణాళికలు వేశాము. ఈ సంవత్సరం pilot agricultural farms మూడు స్థలాల్లో ఏర్పాటుచేస్తున్నాము. పశ్చిమ గోదావరి జిల్లాలోని బుట్టాయిగూడెం లోను, విశాఖపట్నంజిల్లాలోని పొజ్జంగిలోను, శ్రీకాకుళంజిల్లాలోని సీతంపేట లోను ఈ pilot agricultural farms ఏర్పాటుచేస్తున్నాము. ఇంకా ఇతరత్రా వ్యవసాయానికి సంబంధించిన ప్రణాళికలను నిర్వహించడంలోను కొండజాతు లకు సహాయం ఇవ్వడానికి వీలుగా ఒక Special District Agricultural Officer ను అక్కడ ఏర్పాటుచేశాము.

ఈ ఏజన్సీఏరియాలు ఎక్కడెక్కడ వున్నాయి? ఏప్రాంతాలను ఈ ఏజన్సీ ప్రాంతాలుగా పరిగణిస్తే బాగుంటుందనే విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది. నల్లమలకొండలలో నివసించేది చెంచువారు, కొండజాతులవారు అయినా, ఆప్రాంతం చాలా వెనుకబడినదైనా యింకా ఆప్రాంతమును ఏజన్సీ ప్రాంతముగా ప్రభుత్వము పరిగణించలేదు. దానిని వెంటనే ఏజన్సీప్రాంతముగా డిక్లేరు చేయవలసిన అగత్యం వుందని నేను అనుకొంటున్నాను. ఒకనాడు ప్రశ్నోత్తరసమయంలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు, తదితర మిత్రులు "నెల్లూరుజిల్లాలోని శ్రీహరికోట ప్రాంతమును ఏజన్సీ ప్రాంతముగా పరిగ ణించరా?" అని అడిగారు. నేను ఆప్రాంతం చూడలేదు. స్వయంగా వెళ్ళి చూస్తాను. లేకపోతే క్రిందిఉద్యోగస్తులచే పరిశీలనచేయించి దానినికూడా చేర్పించటానికి ప్రయత్నిస్తాను. కాని రెండుషరతులున్నాయి. ఏదైనా ఒక ప్రాంతాన్ని ఏజన్సీప్రాంతంగా పరిగణించాలంటే ఆరెండుషరతులకు లోబడి వుండాలి. ఒకటి, కొండజాతులవారు అక్కడ నివసించాలి. రెండవది, undeveloped area గా వుండాలి. ఈ రెండుషరతులు fulfil చేసినట్లయితే, తప్పకుండా దానిని చేర్పించటానికి అభ్యంతరంవుండదు. ఇప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారిచ్చిన కోతతీర్మానములో శ్రీహరికోటను చేర్పించాలని చెప్పారు, దానిని చేర్చటానికి ఏమీ అభ్యంతరంలేదు. మేము కలెక్టర్లందరిని 'అయ్యా మీమీ జిల్లాలలో ఏప్రాంతాలను ఏజన్సీప్రాంతాలుగా పరిగణించాలో వ్రాసిపంపండి' అని అడిగాము దానికి ఆ జిల్లా కలెక్టరుగారు వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన శ్రీహరికోటను మాత్రం వ్రాయలేదు. అయినా అభ్యంతరంలేదు. ఇప్పటికీ పరిశీలించటానికి తయారుగానేవున్నాము, ఆ రెండు conditions fulfil కావాలని నేను వారికి మనవిచేస్తున్నాను. యింకా అనేక

ప్రాంతాలు ఈవిధంగావుండవచ్చు. తెలంగాణా ఏరియాలోకూడా, అదిలాబాద్ జిల్లాలో చాలా ప్రాంతాలు ఉన్నాయి, కరీంనగర్ జిల్లాలో మంతెన మొదలైన ప్రాంతాలు వున్నాయి. ఖంభంజిల్లాలో, వరంగల్లు జిల్లాలో మహబూబ్‌నగర్ జిల్లాలోకూడా ఈ ప్రాంతాలున్నాయి. యింకా ఏదైనాప్రాంత చేర్చేఅగత్యం వుంటే తప్పకుండా చేర్పించటానికి ప్రయత్నంచేస్తాం.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి) : మీరుచెప్పిన ఆ రెండు షరతులు అన్నిప్రాంతాలకు, అన్ని అడవులకు వర్తిస్తాయని నా అభిప్రాయం.

శ్రీ డి. సంజీవయ్య : వర్తిస్తే తప్పకుండా చేస్తానని నేను హామీ ఇస్తున్నాను. వర్తించకపోతే చెప్పలేను కాని ఆ conditions వర్తిస్తే చేర్పించటానికి సర్వవిధాల ప్రయత్నంచేస్తానని మాత్రమే చెబుతున్నాను.

ఈ సందర్భంలో ఒక చిన్న విషయం చెప్పవలసివుంది. ఆంధ్ర ప్రాంతంలో ఎరుకులవారిని, ఏనాదివారిని, సుగాలివారిని ఈ మూడు జాతులవారిని కొండ జాతులుగా పరిగణించాము. దానికి భారతప్రభుత్వం అంగీకరించింది. కాని తెలంగాణాలో ఎరుకులవారిని, ఏనాదివారిని, సుగాలివారిని కొండజాతుల వారుగా పరిగణించటములేదు. అందువల్ల భారత ప్రభుత్వానికి వ్రాశాము. ఆంధ్ర—తెలంగాణాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా అవతరించిన తరువాత ఇటువంటి తారతమ్యములు వుండటం సరియైనదికాదు కనుక, వీరు కొండజాతుల ఆచారాలనే ఒప్పుకొంటున్నారు కనుక, వీరిమధ్య భేదాలు వుండటం న్యాయం కాదని వివరించాము. దానికి వారు 'ఏఏ జాతులను చేర్చమంటారో ఒకేసారి చెప్పండి. అంతేకాని ఒకసారి ఈ రెండుజాతులను, మరియొకసారి ఈ మూడు జాతులను చేర్చండి అని కాక ఏఏ కులాలవారిని చేర్చాలో final గా ఒకేసారి మాకు తెల్పండి ' అని వ్రాశారు. హరిజనుల విషయంలోను, విముక్తజాతుల విషయంలోను వారు వ్రాశారు. డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్, డైరెక్టరు ఆఫ్ ట్రైబ్ వెల్‌ఫేర్ ఈ విషయం ఆలోచిస్తున్నారు. దానికి సంబంధించిన ఉద్యోగస్తులు ఈ విషయం ఆలోచించి భారతప్రభుత్వానికి పంపించారు. వారు కూడా ఈ విషయం ఆలోచిస్తున్నారు. ఈ ఎరుకలను, ఏనాదులను, సుగాలిలను ఆంధ్రప్రాంతములో కొండజాతి జాబితాలో చేర్చనప్పుడే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక రూపొందించబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ కొండ జాతులకోసం కొంత ధనం కేటాయించిన సందర్భంలో ఎరుకలను, ఏనాదులను, సుగాలిలను మనం లెక్కలలోనికి తీసుకోలేదు. విముక్తజాతులు యీ జాబితాలోనే వున్నారు. విముక్తజాతులవారికి ఈ పథకంలో కొంత ధనం కేటాయించాము. కాని అది స్వల్పం. కాబట్టి ఇప్పుడు ఏవిధంగా సహాయం చేయాలని భారతప్రభుత్వానికి వ్రాస్తున్నాం. కొండజాతులకు యిస్తున్న మొత్తాన్ని

పెంచినట్లయితే ఈ జాతులవారికి కూడా తగువిధంగా సహాయం చేయటానికి అవకాశం ఉంటుంది అని నేను మనవిచేశాను. కాలొనైజేషన్ స్కీములు అదిలాబాద్, పోచవరం, గన్నవరం (తూర్పుగోదావరి జిల్లా) జీలుగుమల్లి (పశ్చిమగోదావరి జిల్లా) లలో ఏర్పాటుచేయాలని అనుకొన్నాము. అరకు వాలిలో కాలొనైజేషన్ స్కీము వుంది. యింకా టాజంగి, మంపకుంచిపాలెం, గుజ్జన, మామిడివరంవలస, గుడ్డపల్లిలలో ఈ land కాలొనైజేషన్ స్కీములు పెట్టి ఈ కొండజాతులకు ఇతోధికంగా సహాయం చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఈ రెండు పద్దులక్రింద యింకో విషయం చెప్పవలసివుంది. రెండు మూడు నిమిషాలలో చెప్పి నా ఉపన్యాసాన్ని ముగిస్తాను.

స్త్రీజనసంక్షేమం ఈ డిమాండుక్రింద వస్తుంది. స్త్రీజన సంక్షేమంలో ప్రధానమైన అంశం to promote family welfare అంటే కుటుంబాలుసుఖంగా సంతోషదాయకంగా వుండేటట్లుగా ఈ డిపార్టుమెంట్ వారు ఈ శాఖ వారు పని చేస్తున్నారని మనకు అర్థమవుతుంది. ఆంధ్రప్రాంతములో 55 women welfare branches వున్నాయి. అందులో 5 విముక్త జాతులవారికి, 6 కొండజాతులవారికి వున్నాయి. ఇంకా కరువుప్రాంతాలలో 8 సెంటర్లు ఏర్పాటుచేశారు. అంతే కాకుండా అసిస్టెంటు వుమన్ వెల్ ఫేర్ ఆఫీసర్స్ ప్రతిజిల్లాకు ఒకరు చొప్పున 11 మందివున్నారు. కానిఅవిభక్త హైదరాబాద్ రాష్ట్రంలో ఈమహిళాసంక్షేమశాఖ వుండేదికాదు. అందువల్ల ఆ ప్రాంతాలలోజిల్లాస్థాయి ఉద్యోగస్తులు ఎవరూలేరు. ఇప్పుడు ఈజిల్లాల్లో కొంతమందిని నియమించాలనిఈడిపార్టుమెంటువారు పనిచేస్తున్నారు. ఈ Women Welfare Department కాకుండా Andhra State Social Welfare Advisory Board అనివుంది. ఇది Central Social Welfare Board ఆధిపత్యంక్రింద పనిచేస్తున్న సంస్థ. ఆయ్యేఖర్చులో కేంద్రబోర్డువారు 50% రాష్ట్రప్రభుత్వంవారు 50% భరిస్తున్నారు. ఈ సలహా సంఘమువారు ఏర్పాటుచేసిన ప్రాజెక్టులో ఖర్చుమాత్రం అట్లాకాదు. మన రాష్ట్రప్రభుత్వమువారు 28% మాత్రమే భరిస్తున్నారు. 3 స్టేట్ హోమ్స్ 10 డిస్ట్రిక్టు షెల్టర్స్ వారు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మూడు స్టేటు హోమ్స్ రాజమండ్రి, గుంటూరు, హైదరాబాదులలోను, డిస్ట్రిక్టు షెల్టర్స్ విశాఖపట్టణం, నూజివీడు, (విజయవాడ) నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కర్నూలు, కరీంనగర్, వరంగల్లు, నిజామాబాద్, మహబూబ్ నగర్ లోను ఉన్నవి. ఇవి మంజూరు అయిన తరువాత మళ్ళా యింకా రెండు స్టేటు హోమ్స్ పది డిస్ట్రిక్టు షెల్టర్సు మంజూరుఅయినాయి. కర్నూలు, వరంగల్లులో స్టేటు హోమ్సు, డిస్ట్రిక్టు షెల్టర్స్ బొబ్బిలి, పిఠాపురం, ఏలూరు, తెనాలి, కడప, సికింద్రాబాద్ (హైదరాబాద్), కంభం, నల్గొండ, అదిలాబాద్, మెదక్, ఇక్కడకూడా ఏర్పాటు చేస్తున్నారు. వారి కార్యక్రమం బాగానే జరుగుతోంది.

ఆ తరువాత Factories లోని లేబరువిషయముకూడ యీ డిమాండు క్రిందనే వస్తున్నది గనుక ఆవిషయములో ఒకటిరెండు సంగతులు మనవిచేస్తాను. ఆ విషయములన్నియు గౌ॥ సభ్యులు సూచనలు చేయటానికి అవకాశము కలుగజేస్తాను. Labour Department లో కార్మికశాఖయొక్క ముఖ్యోద్దేశ్యము ఏమిటంటే ఫ్యాక్టరీ యజమానులకు అందులో పనిచేసే, కార్మికులకు సామరస్యాన్ని కలుగచేయడము, వారిలో ఏవైన తగాదాలువస్తే, వాటి పరిష్కారానికి రాజీప్రయత్నముచేయడము, రాజీకుదిరితే, యిద్దరిమధ్యన ఒక ఒడంబడికపత్రముప్రాసి యజమానులతరఫున ఒకరు, కార్మికులతరఫున ఒకరు దానిమీద సంతకములుచేసి, అప్రకారము అమలుజరిపే ప్రయత్నము చేయడము ఉంటుంది. ఇంకను యీ డిపార్టుమెంటువారికి చట్టముప్రకారము అమలుజరిపే కర్తవ్యము కూడ ఒకటిఉన్నది. అందులో ముఖ్యమైనది అంటే, Working Journalists, Conditions of Service and Miscellaneous Provisions Act of 1955 అని ఉన్నది. ఈ యాక్టులోని 17 వ సెక్షనుప్రకారము రాష్ట్రప్రభుత్వము ఒక ఉద్యోగిని నియమించి, ఆయన ఒక certifying authority గా ఉండటానికి అవకాశము ఉన్నది. ఆవిధముగ లేబరుకమిషనరును ప్రభుత్వము గత ఫిబ్రవరి మాసములో నియమించడము జరిగింది. అదేవిధముగ Wage Board ను కూడ నియమించటానికి అవకాశముఉన్నది. కాని ఈబోర్డును యింతవరకు నియమించ లేదు. అవసరమైనప్పుడు దానిని కూడ నియమించడము జరుగుతుంది. అటుతరువాత Industrial Employment Standing Orders Act, 1946 అని ఒకటిఉన్నది. ఈ యాక్టుప్రకారము ఆయజమానులు ఏఏపనులు చేయటానికి నియమింపబడుతారో అవిఅన్నీ కూడ ఏర్పాటుచేయవలసిన అగత్యము ఉన్నది. తరువాత Indian Trade Unions Act అనేది ఒకటియున్నది. ఇదిచాలా ముఖ్యమైనయాక్టు. దీనివల్ల కార్మికులు సంఘాలుగా ఏర్పాటుకావటానికి, ఆ సంఘాలను రిజిష్టరు చేసుకోటానికి అవకాశముకలిగింది. ఏకార్మికులుఅయినా సరే, ఏఏఫ్యాక్టరీలలోగాని, ఏఏకర్మాగారములలోగాని పనిచేసేవారు అయినా సరే, వారందరు ఒకటిగాచేరి, "మేము సంఘముగ ఉంటున్నాము, మాసంఘము Trade Union గా register చేయమని" అడిగితే దానిని తప్పకుండ రిజిష్టరు చేయడము ఉన్నది. అటువంటిసంఘాలు ఏర్పాటుచేయడము, దానికిబలము చేకూర్చటానికి అవకాశము కలిగింది. వారు భిన్నాభిన్నముగా ఉండేచోట "ఎవరికివారే యమునాతీరే" అనే పంథాను అవలంబించిఉంటే, వారు యీనాడు పొందుతున్న సౌకర్యాలను పొందకుండఉండేవారు. ఇక ముందు ఏవైనా సౌకర్యాలు సాధించుకోవాలనేటటువంటి policy ఉంటే, వాటినికూడ సాధించుకోటానికి అవకాశములు లేకుండా పోయేది. ఇటువంటి సంఘాలు ఏర్పాటు చేసుకునేటటువంటి అవకాశము యీ చట్టము వల్ల కలిగినందుకు కార్మికవర్గము సంతోషపడుతున్నది. ఇదిగాక Industrial

Disputes Act అని 1947 వ సం. లో చేసిన యాక్టు ఒకటి ఉన్నది. దాని ప్రకారము యజమానులకు కార్మికులకు మధ్య ఏమైన తగాదాలు వస్తే, మొట్ట మొదట Labour Department ఉద్యోగస్థులు, కార్మికశాఖకు చెందిన ఉద్యోగస్థులు, యిద్దరువెళ్ళి, వారిమధ్య ముందు రాజీప్రయత్నాలు చేస్తారు. దీనినే Conciliation అని అంటారు. రాజీప్రయత్నాలు చేసిన తరువాత ఆరాజీకి ఇరు పక్షములవారు ఒప్పుకుంటే, అంటే యజమానులు, కార్మికులు, వీరు అడిగినవి వారు, వారు చెప్పినవి వీరు యిద్దరు ఒప్పుకుంటే, అప్పుడు వారి యిద్దరిమధ్య ఒక ఒడంబడిక పత్రము వ్రాసి, ఇరువైపులవారి ప్రతినిధుల సంతకములతో దానిని సమర్పించడము జరుగుతుంది. ఒకవేళ ఆ ఒడంబడికలోని షరతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, అందులో యజమానులుగాని, యితరులుగాని, ముఖ్యంగా యజమానులు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, వారిమీద prosecution పెట్టటానికి కూడ యిందులో అవకాశములు ఉన్నవి. రాజీప్రయత్నాలు విఫలమైతే Labour ఉద్యోగి, లేబరు డిపార్టుమెంటులో కార్మికశాఖలో పనిచేసే ఉద్యోగి ప్రభుత్వానికి వ్రాసి, వారుచెప్పిన విషయాలలో కొన్ని న్యాయమైనవి, లేకపోతే అన్నీ న్యాయమైనవి అయితే వాటినన్నింటినీ కూడ Industrial Tribunal కో లేబరు కోర్టుకో పంపవలసిందిగా వారు సిఫార్సుచేస్తే, అప్పుడు దాని ప్రకారము లేబరు కోర్టుకో, లేకపోతే Industrial Tribunal కో పంపిస్తే, దానిమీదట వారు award యిస్తారు. ఆ award ను అమలు పరచవలసిన అగత్యము ఉన్నది. ఎవరైన యజమానులుకాని, అందులో ముఖ్యంగా యజమానులే అది అమలు జరపవలసిన అగత్యము ఉన్నది గనుక, అది వారు అమలుపరచకపోతే, వారిని prosecute చేయటానికి కూడ అవకాశముంటుందని మనవిచేస్తున్నాను. ఇంకను Factories Act అనేది ఒకటి ఉన్నది. ఆ యాక్టు ప్రకారము Workers కు, కార్మికులకు కావలసిన సౌకర్యాలు, గదులు, rest sheds, చంటిబిడ్డలు ఉండే వారు వారిని చూచుకోటానికి creches ఏర్పాటు చేయడము, తరువాత వారికి ఫలహారముల నిమిత్తం canteen వగైరాలు ఏర్పాటు చేసుకోటానికి అవకాశములున్నవి. అంతేకాకుండా ఏ ఫ్యాక్టరీలోనైనా సరే లేబరు పనిచేస్తూ ఉంటే, ఆ ఫ్యాక్టరీవారు ఒక Labour Welfare Officer ను నియమించవలసిన అగత్యము యీ చట్టమువల్ల ఏర్పడుతున్నది. తరువాత Madras Shops and Establishments Act అనేది ఇంకొకటి ఉన్నది. ఇక్కడ తెలంగాణాలో కూడ ఒక యాక్టు ఉన్నది. ఈ రెండు యాక్టులు కూడ సమన్వయపరచవలసి యున్నది. కాని ఆంధ్ర ప్రాంతములో 57 గురు Assistant Labour Inspectors, ప్రతి జిల్లాలోను లేబరు పనిచేసే చోట, ఇక్కడ గత రెండు మాసాలవరకు కూడ దాదాపు పదిమందో, పన్నెండుమందో సికింద్రాబాదు, హైదరాబాదు పట్టణములలో మాత్రము పనిచేస్తున్నారు. ఇప్పుడు యింకను పదిమందిని నియమించటానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. దాదాపు మొత్తము 25 మంది తెలం

గాణాలో కూడ వస్తారు. క్రమేణా యీ చట్టమును జిల్లాలలో ఉన్న ముఖ్యమైన పట్టణములకు వర్తింపజేసి అక్కడకూడ యీ Assistant Labour Inspectorsను నియమించి, యీ చట్టము ప్రకారము కార్మికులకు అన్ని విధములుగ సౌకర్యాలు కలిగేటట్లు చూడవలసి ఉంటుంది. Shops and Establishments Act క్రిందకు Restaurants, Canteens యివి అన్నీకూడ వస్తాయి. వీరికి 8 గంటల కంటే ఎక్కువసేపు పని యివ్వకూడదు. తరువాత ప్రతివారమున కొక దినము wages తో సహా, అంటే వీరికి యిచ్చే జీతముమీద ప్రతివాడికి సెలవు యివ్వాలి అనేది ముఖ్యమైన విషయము. తరువాత Madras Maternity Benefits Act అనేది యింకొకయాక్టు ఉన్నది. దీనివల్ల గర్భిణీస్త్రీలకు ప్రసవించేముందు మూడు వారములు, ప్రసవించిన తరువాత నాలుగు వారములు, దినము ఒకటింటికి ఎనిమిది అణాలు అని కూలి నిర్ణయించి వారికి సెలవు యివ్వవలసిన అగత్యము ఉన్నది. తెలంగాణాలో కూడ ఇలాంటి యాక్టే ఒకటి ఉన్నది. అయితే మద్రాసు యాక్టు ప్రకారముకాకుండా, యిక్కడ ప్రసవించేముందు ఆరు వారములని, ప్రసవించిన తరువాత ఆరు వారములని, దినమునకు పన్నెండుఅణాలు (I. G.) యివ్వాలనే నియమముతో సెలవు యిచ్చేటట్లుగా నిబంధన ఉన్నది. ఇప్పుడు మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది గనుక యీ రెండు యాక్టులు integrate చేయవలసిన అవసరము ఉన్నది. ఇక అన్నింటికంటే ప్రధానమైన యాక్టుMinimum Wages Act అనేది ఒకటి ఉన్నది. ఈ యాక్టులో ఒక షెడ్యూలు ఉన్నది. ఆ షెడ్యూలులో 13, 14 రకముల employments వారు వ్రాసియున్నారు. ప్రతిఒక employment విషయములోకూడ minimum wages ఆంధ్ర ప్రాంతములో ప్రభుత్వమువారు ఏర్పాటుచేశారు. ఇక్కడ తెలంగాణాలో మాత్రము ఏడింటికి మాత్రమే ఏర్పాటుచేశారు. వీటిలో ముఖ్యమైనది Agricultural Labour. ఇక వ్యవసాయకూలీలకు కూడ కనీసవేతనాలు నియమించవలెనని ఆ చట్టములో ఉన్నది. కేంద్రప్రభుత్వమువారు1954వ సం॥ము ఆఖరు అయ్యేటప్పటికి కనీసవేతనములు నిర్ణయించాలనేది రాష్ట్రప్రభుత్వాలను కోరినప్పటికినీ ఇంతవరకు అనుకున్నప్రకారము satisfactory గా అది అమలు పరచలేదేమి అనేది వ్యవసాయకూలీలలో ఉన్నది. ముందు ఆంధ్రప్రాంతము తీసుకుంటే ఉన్న 11 జిల్లాలలోకల్లా 14 గ్రామాలలోనే మనము యీ కనీసవేతనము అనేది ప్రవేశపెట్టాము. ఇక తెలంగాణ ప్రాంతములో చూస్తే, దీనిని నిజామాబాదు జిల్లాలో మాత్రమే ప్రవేశపెట్టారు. ఇది ఇతరజిల్లాలలో అన్నిచోట్లలో కూడ ప్రవేశపెట్టవలసిన అవసరమున్నది. ఈవిషయము వ్యవసాయకూలీలు చెబుతున్నారు. కార్మికనాయకులందరు పదేపదే చెబుతున్నారు. Minimum wages అంటే వ్యవసాయకూలీలకు కనీసవేతనాలు ప్రవేశపెట్టబడిన ప్రాంతాలలో అటువంటి ఉద్యోగులను నియమించి,దానికి అమలుపరచవలెనని నేటటువంటిదే పెద్దసమస్యగాఉన్నది.ఆంధ్రప్రాంతములో క్రిందిఉద్యోగులను నియమించినకారణమువల్ల

రెవిన్యూ యిన్స్పెక్టరుకంటే పైహోదాకలిగిన రెవిన్యూఅధికార్లనే ఈచట్టము క్రింద Inspectors గా పరిగణింపబడుతారు అనే ప్రయత్నము జరిగింది. ఆతరువాత మూడు సం॥ల క్రితము ప్రవేశపెట్టపడిన యీకనీస వేతనములచట్టము ఏవిధముగ పనిచేస్తున్నది, ముఖ్యంగా వ్యవసాయకూలీలకు సంబంధించినంతవరకు చూడాలని అనుకుని Revenue Board వారిని అడిగాము కాని, వారివద్దనుంచి యింతవరకు సమాధానమురాలేదు. వెనువెంటనే Revenue Board నుంచి సమాధానముతెప్పించి మిగతాప్రాంతాలలోకూడ దీనిని ప్రవేశపెట్టటానికి ప్రయత్నముచేయాలి. అనేకప్రాంతాలలో అమలులోఉన్నది. ఉదాహరణకు కర్నూలుజిల్లాలో పత్తికొండతాలూకా ఉన్నది. అక్కడ వ్యవసాయకూలీలకు కనీసవేతనాలు నిర్ణయించినంతమాత్రాన వారికిలభించినటువంటి లాభమేమీ లేదు. దానివల్ల వారుపొందినలాభము ఏమిటో నాకుతెలుసును. కాని బాగా డెల్టాప్రాంతాలుగాఉండి, మంచిపంటలుపండుతూ, రైతులుబాగా శోభాయ మానంగాఉండి, సస్యశ్యామలంగా పంటలుపండించుకుంటూ లాభాలుపొందే టటువంటి ప్రాంతాలలోనైనా యీ కనీసవేతనాలు వ్యవసాయకూలీలకు నిర్ణయించకపోతే, ప్రభుత్వము తనవిద్యుక్తధర్మమును విస్మరించిననట్లు అవుతుం దేమోననేభావము కలిగినవాడినినేను. అందువల్ల తప్పకుండా యీ కనీస వేతనాలు నిర్ణయించాలనే ఉద్దేశ్యము నాకుమాత్రము ఉన్నది. అంతేకాకుండా యీ శాసనసభలోనే అనేకఉపన్యాసాలు వింటున్నాము. రైతులతరఫున చెప్పిన ఉపన్యాసాలుకూడ వింటున్నాము. రైతులు తాముపండించే పంటలకు కనీసధరలు కావాలని అంటున్నారు. అందుకు నాకేమి అభ్యంతరంలేదు. ఇప్పుడు ఉండేటటువంటి ధరలకంటే రెట్టింపుధరలు తెచ్చుకోగలిగినను, నాకేమి అభ్యంతరములేదు. కాని కార్మికులుగాఉండి పెద్దపెద్దపట్టణములలో ఏ D.B.R. Mills లోనో, లేకపోతే ఏ Praga Tools Factory లోనో పనిచేస్తూ రోజుకు రెండురూపాయలు, ఒకరూపాయి, పన్నెండుఅణాలో సంపాదించుకునేవాడు ప్రతిదినము బజారుకువెళ్ళి తనకు తిండిగింజలు కొనుక్కొని ఏరోజుకు ఆరోజు చాలీచాలకుండా జీవించేవాడిసంగతి ఏమిటి? అతను ఏవిధముగ జీవించగలడు? అనేవిచారము, అనేసమాచారము మాత్రము ఒకసారి పరిశీలనచేయాలనే విషయమునే యీకార్మికులు అందరుచెబుతున్నారు. అందువల్ల వారికి తక్కువ ధరలకు ధాన్యము లభింపజేయవలసిన అగత్యముకూడ ప్రభుత్వముమీద ఉన్నది. ఈ ప్రభుత్వముమీదనేకాదు, కేంద్రప్రభుత్వముమీద కూడ ఉన్నది. ఈ నాడు కేంద్రప్రభుత్వములో ఆర్థికమంత్రిగా ఉన్న శ్రీ టి. టి. కృష్ణమాచారిగారో, లేకపోతే ఆహారశాఖామాత్యులుగా ఉన్న అజిత్ ప్రసాద్ జైన్‌గారో 25 కోట్ల రూపాయలు కేటాయిస్తే, యీ ధరలు తగ్గించటానికి మేము నాలుగుకోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయిస్తున్నాము. కార్మికులకు చౌకగా ధాన్య మును చేకూర్చటానికి ప్రయత్నము చేస్తున్నాము. కాబట్టి మీరు ఆ ధనమును

వినియోగించండి. మీ రైతుల ధరలు నిలబెట్టుకోండి. మరి కార్మికులకు సరఫరా చేసే విషయములో మాత్రము వారికి తక్కువ ధరలకు సౌకర్యముగ, అనుకూలముగఉండే పద్ధతిని ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నారు గనుక ఆ విధముగ వారికి ధరలు తగ్గించాలి అనేది మొదటి విషయము. తరువాత రెండవ విషయము ఏమిటంటే, వారికి కనీసవేతనాలుకూడ ఏర్పాటుచేయాలి. ఇంతగా పంటలు పండించుకుని ఎకరమునకు ఏనలభై బస్తాలో, యాభై బస్తాలో పండించుకుంటూ, బస్తా ఒకటింటికి 16రూపాయలు, 20రూపాయలు లాభాలుపొందుతూఉండే రైతులుమాత్రము ఎందుకు యీ వ్యవసాయకూలీలకు కనీసవేతనాలు యిచ్చేదానికి విముఖులుగా ఉండాలి? వారు సుముఖులుగా ఉండాలని నేను వారికి వినయపూర్వకముగ విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మాత్రము సర్వవిధాలుగ ప్రయత్నముచేసి యీ డెల్టాప్రాంతాలలోనైనా గాని వ్యవసాయకూలీలకు కనీసవేతనాలను నిర్ణయించే విషయములో సత్వరముగా చర్యలు తీసుకోబడతాయని మనవిచేస్తున్నాను.

ఇంకను ఒకటి రెండు విషయములున్నవి. అవికూడ చెప్పి ముగిస్తాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అయితే ప్రభుత్వము యింతవరకు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటో తెలుపుతారా?

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. ఆ విషయాలన్నీ తరువాత కోత తీర్మానాలమీద చర్చ వచ్చినప్పుడు మీరు అడగవచ్చు. వారు జవాబుచెప్పవచ్చు.

శ్రీ డి. సంజీవయ్య: కార్మికులకు సంబంధించి **Employees State Insuranee Act** అని ఒకటి ఉన్నది. దీని ప్రకారం వారికి వైద్య సౌకర్యాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో చిట్టివలస, నెల్లిమర్ల, విశాఖపట్టణం, ఏలూరు, విజయవాడ, మంగళగిరి, గుంటూరులలోను, హైదరాబాద్, సికింద్రాబాద్, సనత్‌నగర్ తెలంగాణా ప్రాంతంలోను ఉన్నాయి, దానివల్ల దాదాపు 33 వేలమంది కార్మికులకు వైద్య సహాయం జరుగుతున్నది, ఈవైద్య సహాయాన్ని పొందడానికి కార్మికులు కొంతడబ్బు ఇవ్వవలసిన అగత్యం ఉన్నది. ఒక దినానికి కార్మికునికి ఒక రూపాయి లోపు కూలిఉంటే ఏమీ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒక రూపాయి పైగా 1½ రూపాయి లోపుగా సంపాదించేటటువంటి అతను వారానికి 2 అణాలు ఇవ్వాల్సిఉంటుంది. 1½ పైన 2 రూపాయలలోపు రోజు కూలి సంపాదించేటటువంటి కార్మికుడు వారానికి 4 అణాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విధంగా రేట్లు ఉన్నాయి, **Management** వారు కార్మికులకు మొత్తం జీతం ఎంత ఇస్తున్నారో, ఆ జీతంలో 1½% **Employees State Insurance Corporation** కోసం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రణాళికలు అమలులో లేనటువంటి ప్రాంతంలో ఉండేటటువంటి యజమానులు కూడా దాదాపు

¾% Corporation కు ఇవ్వవలసి ఉంటుంది. వారి కుటుంబాలకు కూడా వైద్య సౌకర్యాలు చేకూర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిగతా ప్రాంతాలలో కూడా దీనిని ప్రవేశపెట్టి కార్మిక వర్గానికి వైద్య సహాయం సులువుగా లభించేటటువంటి పథకాలను ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఇంతేకాకుండా Workmen's Compensation Act, Employees Provident Fund Act వంటి చట్టాలను కూడా అమలు పరుస్తున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో 11 జిల్లాలలో ప్రతిజిల్లాలోను Employment Exchanges ఉన్నాయి. బెజవాడలోను, అనంతపురంలోను, విశాఖపట్టణంలోను ఉండేటటువంటివాటిని కొంచము పెద్దగా పరిగణించి, వాటిని Sub-regional Employment Exchanges అని అంటున్నాము. తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదులోను, వరంగల్లులోను తప్ప ఇంకెక్కడా లేవు. మిగతా ప్రాంతాలలో పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదిలాబాదు, నిజామాబాద్, నల్గొండ ప్రాంతాలలో ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వానికి వ్రాసినాము. Employment exchanges క్రింద ఖర్చు అయ్యేటటువంటి మొత్తంలో 100 కి 60 వంతులు భారత ప్రభుత్వం భరిస్తుంది. 100 కి 40 వంతులు మాత్రమే రాష్ట్రప్రభుత్వం భరించవలసినటువంటి అగత్యం ఉన్నది. కాబట్టి కేంద్రప్రభుత్వానికి వ్రాసినాము. వారి దగ్గరనుంచి ఉత్తరువులు రాగానే ఈ ప్రాంతంలో Employment exchanges ఏర్పాటు చేస్తాము. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో తెలంగాణా ప్రాంతంలోని అన్ని జిల్లా కేంద్రాలలో Employment Exchange offices పెట్టడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. ఇంతకంటె విశేషంగా చెప్పాల్సినటువంటి అగత్యం లేదు, అనేక విషయాలు సభ్యులు చెప్పాల్సి ఉంటుంది. ఈ విధానసభా సభ్యులకు నేను ఒక్క విషయం మనవిచేస్తున్నాను. సభ్యులు విమర్శలు చేయకూడదని చెప్పేటటువంటి వాడిని కాను. ఇక్కడగాని, లేక ఇంకోచోటగాని విమర్శలు చేసేటప్పుడు ఒక తప్పు ఉన్నట్లయితే, "ఇది తప్పుగా చేస్తున్నారు; ఇది సరైనటువంటి విధానం కాదు. దీనిని ఈ విధంగా మార్పు చేసినట్లయితే లేక ఈ విధంగా సవరించినట్లయితే ప్రజానీకానికి క్షేమదాయకంగా ఉంటుంది" అని నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తే బాగుంటుందని నేను వారికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయాలన్నిటిమీద సమగ్రమైనటువంటి చర్చ జరిగిన తరువాత సమాధానం ఇస్తామని మనవిచేస్తూ ఇంతటితో నా ఉపన్యాసం ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గౌరవనీయులైనటువంటి సాంఘిక సంక్షేమ కార్మికశాఖల మంత్రిగారు 24 వ Demand ను Schedule tribes and Castes వారి యోగక్షేమాలు మొదలైనటువంటి వాటినిగురించి 25 వ

demand ఇతర చిల్లర department ల గురించి, రెండు demands సభవారి ఎదుట ప్రతిపాదించారు. ఇక వాటివిషయమై కోతతీర్మానాలు ప్రతిపాదించవచ్చు.

Sri P. Sundarayya : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide house-sites and house facilities to the scheduled Castes and Tribes.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to fix the minimum wages to the agricultural labour.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide facilities for free education to the agricultural labour, scheduled castes and tribes and backward classes.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide free medical aid to the agricultural labour, scheduled castes and tribes and backward classes.)

Mr. Speaker : Motions moved.

Sri Md. Tahsil (Bhadrachalam - General): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide boarding facilities to the students belonging to scheduled tribes by establishing a hostel at the village of Chatt.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to open a Higher Elementary School at Chandrapalli Village, Venkatapuram Taluq.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes and Castes by Rs. 100

(To discuss the failure of the Government to encourage the growth of livestock by opening a veterinary hospital at Kunavaram.)

Mr. Speaker: Motions moved.

Sri G. Suryanarayana (Gajapathinagaram - Reserved): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the non-availability of boarding facilities to the Harijan boys and girls in the Harijan Boarding Institutions in urban areas.)

Mr. Speaker: Motion moved.

Sri Md. Tahsil: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the unsatisfactory condition of the Board High School, Kunavaram, Bhadrachalam Taluq in respect of laboratory equipment, accommodation etc., as the Government have not taken over management of the same.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to establish mat-making industry in Vararamachandrapuram village to encourage the scheduled tribes to prepare the baskets, mats etc.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the action of the Government in continuing the grazing tax (pullari) from the scheduled tribes in Venkatapuram Taluq, East Godavari District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of the Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to encourage the (Thunga) mat-makers around Charla Village and to develop the industry.)

Mr. Speaker: Motions moved.

Sri S. Vemayya (Buchireddipalem - Reserved): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide a well for drinking water and housing facilities for the Harijans of Kadithipalem, Nellore Taluq.)

Mr. Speaker: Motion moved.

Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To impress upon the Government to include Sriharikota in the Agency tract along with the Nallamalies.)

Mr. Speaker: Motion moved.

Sri K. L. Narasimha Rao (Yellandu-General): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to give permanent remission of the grazing tax (pullari) for Koyas, to concede the right of the tribes to enjoy the forest produce and to encourage the development of agriculture by grant of loans and lands on a large scale.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay in providing cremation grounds to the Harijans of Isakapalli, Kovvur taluk, Nellore district.)

Mr. Speaker: Motion moved.

Sri K. L. Narsimha Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to exempt people of the backward areas from payment of compulsory contribution for implementing the development works.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay in granting house-sites to the Harijans of Marripadu Village, Kovvur Taluq, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(To criticise the failure of the Government to provide housing facilities for the Harijans of Papireddipalem, Nellore Taluq.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(To criticise the delay in granting house-sites to the Harijans of Peda Vuthedu Village in Kovvur Taluq, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(To discuss the failure of the Government to sanction a well for drinking water to the Harijans of Annareddipalem Mazra of Makthapuram, Nellore District.)

Mr. Speaker: Motions moved.

Sri G. Ganga Reddi (Mudhole): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide house-sites and educational facilities to the Harijans.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide housing facilities to the Harijans of Duvvur Village, Kovvur Taluq, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide housing facilities to the Harijans of Sidhipuram, Kovvur Taluq, Nellore Dist.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide housing facilities to the Harijans of Buchireddipalem, Kovvur Taluq, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide house-sites to the Harijans of Indukurpet, Nellore Taluq.)

Mr. Speaker: Motions moved.

Sri B. Rama Reddy (Mydukur): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to grant lands and housing facilities to Harijans and other backward classes in a proper manner.)

Mr. Speaker: Motion moved.

Sri B. Dharma Bhiksham (Nakrekal): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide house sites to the Harijans, yerukas, vaddis and other backward classes in Nalgonda District in general and Sakirakallu constituency in particular.)

Mr. Speaker: Motion moved.

Sri D. Narsiah (Yellandu-Reserved): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the delay to sanction house-sites to Harijans and the failure to provide the plots even where sanction is given.)

Mr. Speaker: Motion moved.

Sri G. Nageswara Rao (Razolè-Reserved): Sir; I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the practice of the Government to handover the scholar-ship amounts to the Harijan students in the last 2 terms instead of paying the same in the three terms.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To impress upon the Government the need to repair the drinking water well for Harijans at Kaluvai Village, Atmakur Taluq, Nellore Dist.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay since 1948 to sanction house-sites and a well for drinking water for the Harijans of Veeramgunta, Kovvur Taluq, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to comply with the request of the landless at Ramapuram mazra of Yallayapalem, Kovvur Taluq, Nellore District, to grant them the coppice at a price.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to grant house-sites to the Harijans of Maneguntapadu, Kovvur Taluq, Nellore District)

Mr. Speaker: Motions moved.

Sri G. Ganga Reddi (Mudhole): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc.. by Rs. 100

(To discuss the failure of the Government to eradicate untouchability in the interests of Harijans and the tribes.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay since years in granting the coppice to the Harijans of Viddanalur Village, Kovvur Taluq, Nellore District.)

Mr. Speaker: Motion moved.

Sri G. Nageswara Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Trides, Castes etc., by Rs. 100

(To criticise the practice of collecting full fee in the 3rd year from the Harijan students who fail in a higher form for two years instead of collecting half-fee.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the action of the Government in granting survey number 740 in Purani Village in Kovvur Taluq, Nellore District, to the political sufferers, though the same has been previously allowed for house-sites to the Harijans.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(The action of the Government in not sanctioning the pathway to Ramaswamy Gunta to the Harijans of Yutukur, Kovvur Taluq, Nellore District, in spite of their readiness to pay the price under the Land Acquisition Act.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

To discuss the failure of the Government to provide a drinking water well to the Harijans of Venkanapuram, Kovvur Taluq, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to sanction house-sites to the Yasadis etc., of Javvadi Lakshmipuram mazra of Iskapalli Kovvur Taluq, Nellore District despite their readiness to pay the price to present occupants.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the delay in granting lands to Harijans of Kusuma Harijana Palem, Nellore Taluq despite their readiness to pay the price of the same.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the failure of the Government to put an end to a state of affairs when beggers are eating what is left in discarded leaves.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the failure of the Government to provide midday meals in social welfare schools through contractors instead of making cash payments to parents.)

Mr. Speaker: Motions moved.

Sri Md. Tahsil: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to pay any attention to Dummugudem High School despite repeated memoranda.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to take over the dispensary at Agency District Board, Kunavaram, Bhadrachalam Taluq.)

Mr. Speaker: Motions moved.

Sri S. V. K. Prasad (Chennur): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss Government failure to provide house-sites for Harijans etc.)

Mr. Speaker: Motion moved.

Sri D. Narsaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide drinking water wells and other facilities to Harijans.)

Mr. Speaker: Motion moved.

Sri Md. Tahsil: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide house-sites to Harijans in Kunavaram Village.)

Mr. Speaker: Motion moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To know at what stage the implementation of Malayappan Report stands, and what are the items accepted and what are the recommendations implemented and what are the items that are rejected.)

Mr. Speaker: Motion moved.

Sri Md. Tahsil : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to implement the recommendations of the Malayappan Committee for the development of the people of the Agency area.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide a Higher Elementary Schcol at Chatt Village, Bhadrachalam Taluq.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to open a scheduled tribes hostel at Kondamodalu Village, Rampachodavaram Taluq.)

Mr. Speaker : Motions moved.

Sri S. Vemayya : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide a well for the Harijans of Siddareddi palem, Nellore District.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay in taking action on the applications of Harijans of Leguntapadu, Kovvur Taluq, Nellore District, for a grant and loan of Rs. 200 and Rs. 250 respectively for constructing their houses.)

Mr. Speaker : Motions moved.

Sri Md. Tahsil: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to open a maternity centre at Vararamachandrapuram of Bhadrachalam Taluq.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide a lady doctor at Kunavaram Village.)

Mr. Speaker : Motions moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to provide house-sites and way to cremation grounds for the Harijans of Nayudupalem Kovvur Taluq, Nellore District.)

Mr. Speaker: Motion moved.

Sri Md. Tahsil: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to construct bridges on the brooks on the highways of Venkatapuram and Bhadrachalam Taluq to ensure the traffic of buses throughout the year.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay in providing housing facilities to the Harijans of Kovvur Village, Nellore District.)

Mr. Speaker: Motion moved:

Sri Bhima reddy Narsimha Reddy (Suryapeta - General) : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government in respect of Misc. Depts. and S. C. in particular.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the delay in providing house-sites and land for pathways to the Harijans of "Dubbalameda malavada" a mazra of Duvvur in Kovvur Taluq, Nellore District.)

Mr. Speaker: Motion moved.

Sri M. Satyanarayana Raju (Cheepurupalli - General) : Sir, I beg to move:

Te reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Schedulad Tribes, Castes etc., by Rs. 100

(To discuss Government failure to provide house-sites to Scheduled caste people.)

Mr. Speaker: Motion moved.

Sri Md. Tahsil: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to give impetus to the education of students from the scheduled tribes by opening a scheduled tribes hostel at Chandupalli village.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to establish a Harijan hostel at Bhadrachalam.)

Mr. Speaker: Motions moved.

Sri G. Nageswara Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the action of the Government in over-ruling the decision of the State Harijan Welfare Committee that the parents should be paid at the rate of two annas towards the midday meals of the students at Harijan elementary schools and their re-introducing a system beneficial to the contractors.)

Mr. Speaker: Motion moved.

Sri Uppala Malsur (Suryapeta-Reserved): Sir, I beg to move:

To reduce the allotmen of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To draw the attention of the Government to the complaint that the scholarship amounts to the Harijan students in Suryapeta Taluq are not being paid regularly.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the complacent attitude of lhe Government in providing wells for drinking water for backward classes in Suryapeta Taluq.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(To discuss the delay in sanctioning house-sites to the Harijans in Suryapeta taluq and failure to distribute the sites sanctioned.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to eradicate untouchability practised against the backward castes.)

Mr. Speaker: Motions moved.

Sri Md. Tahsil: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to establish a middle school at Goridevipeta, Bhadrachalam Taluq.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to implement the percentage fixed for the Harijan and scheduled tribes for appointments and promotions.)

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to select for Government posts Harijans, tribes, and backward classes separately without bracketing them with others for the purpose.)

Mr. Speaker: Motion moved.

Sri K. L. Narsimha Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of the Government to pay compensation to the mutilated persons and the dependents of the dead in the accidents that took place in Bayyavaram mining area, Illendu Taluk.)

Mr. Speaker: Motion moved.

Srimati A. Kamala Devi (Aler): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,19,81,600 for
Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the delay and gross irregularity in granting house-sites to Harijans and other poor people.)

Mr. Speaker: Motion moved.

DEMAND No. XXV — Other Miscellaneous Departments.

Sri P. Sundarayya: Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 93,24,700 for
other Miscellaneous Departments by Rs. 100

(To discuss the failure of the Government to fix and implement fair wages to industrial labour.)

To reduce the allotment of Rs. 93,24,700 for
other Miscellaneous Departments by Rs. 100

(To discuss the failure of the Government, to protect the rights of the labour against the management and their failure to implement atleast the awards of the labour tribunals.)

Mr. Speaker: Motions moved.

Sri V. Gopalakrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 93,24,700 for
other Miscellaneous Departments by Rs. 100

(To discuss the policy of the Government relating to the various departments.)

Mr. Speaker: Motion moved.

Sri G. Suryanarayana: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 93,24,700 for
other Miscellaneous Departments by Rs. 100

(To draw the attention of the Government to the need for fixing minimum wages to the agricultural labour which has so far been neglected by the Government.)

To reduce the allotment of Rs. 93,24,700 for
other Miscellaneous Departments by Rs. 100

(To discuss the failure of the Government to issue cards to candidates who got the names registered by the Employment Exchange, Visakhapatnam.)

To reduce the allotment of Rs. 93,24,7C0 for
other Miscellaneous Departments by Rs. 100

(To discuss the supply of long term loan to the Harijans and other poor people in rural areas for the purpose of handicrafts.)

Mr. Speaker: Motions moved.

Sri M. Satyanarayana Raju: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 93,24,700 for
other Miscellaneous Departments by Rs. 100

(To discuss Government's failure to enlarge the scheme of fixing minimum wages to agricultural and industrial labour.)

Mr. Speaker : Motion moved :

మిస్టర్ స్పీకర్ : శ్రీమతి కుసుం గజపతిరాజుగారు ఇదివరకు కోత పెట్టినారు. కాని గడువులోపలనే సభకు వచ్చారు. కాబట్టి ఆ కోత వ్యవహారం అవసరంలేదు. ఇప్పటినుంచి వారు రావచ్చు. సభా కార్యక్రమాలలో పాల్గొన వచ్చు. ఈ డిమాండులో బాగా మాట్లాడితే మరీ సంతోషం.

శ్రీ బి. వి. శివయ్య (మార్టూరు) : అధ్యక్షా, మంజూరు అయిన కోత ఏమవుతుంది ?

మిస్టర్ స్పీకర్ : తక్కిన కోత మురిగిపోతుంది.

శ్రీ యస్. వేమయ్య : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దుపై నేను యిచ్చిన కోతతీర్మానాలను బలపరుస్తూ కొన్ని విషయాలను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద లెక్కలు నాకుసరిగా తెలియనప్పటికీ మొత్తం 186 Labour unionsఉన్నాయి. Agricultural Labour unions చాలా తక్కువగా ఉన్నాయి. మొత్తం 6 మాత్రమే ఉన్నాయి. అవికూడా సక్రమంగా పనిచేయుటలేదని ప్రభుత్వం వారిచ్చిన రిపోర్టువల్లనే తెలుస్తున్నది. ఆంధ్రదేశంలో 93 Trade unions ఉన్నప్పటికీ కార్మికులందరూ ఆ సంఘాలలోనే గాకుండా బయటనే ఉండడం జరుగుతున్నది. ఆ సంఘాలను కూడా ప్రభుత్వం సక్రమమైన విధంగా చూచుట లేదు. అనేకచోట్ల తగాదాలతో కూడిన సంఘాలున్నాయి. వాటిని ఏకీకరణ చేయడానికి కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలేదు. అందువల్ల ప్రతి పారిశ్రామిక రంగంలో కూడా సంఘాలు ఉండడానికి ప్రభుత్వం ప్రయత్నించాలనీ, తగాదాలు లేకుండా ఒకదానికొకటి పోటీ సంఘాలుగా లేకుండా చేసేటట్లు ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ లోని 93 Trade unionsలో 1,67,000 కార్మికులవరకు large scale industriesలో పనిచేస్తున్నారు. 1,107,000 మందివరకూ small scale industries లో పని చేస్తున్నారు. ఆ కార్మికులందరకూ సౌకర్యాలు కలుగజేసేందుకు అనేక చట్టాలున్నాయి. కాని యివన్నీ active గా జరుగుతున్నట్టు కనబడుట లేదు. ఇందులో ఎన్నోలోపాలున్నట్లు బహిరంగంగా తెలుస్తోంది. ఇప్పుడు ఉన్నటువంటి legislation కు సరైనటువంటి amendments తీసుకువచ్చి effective గా జరగడానికి ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఒకసారి ఏదైనా award pass చేసినట్లయితే, అది దానిని అమలుజరిపేలోగా ఇంకొకఇక్కట్టువస్తే మరలదానిపైన award pass చేయడానికి

చాలా కాలయాపన అవుతున్నది. గాని త్వరగా పరిష్కరించేందుకు వీలుపడడం లేదు. కాని మొదట conciliation మొదలుకొని, award అయ్యేవరకూ వచ్చినతగాదాలు తీరడానికి ఆలస్యం జరుగుతోంది. తక్కువ వ్యవధిలోనే పంపించినట్లయితే award త్వరగా pass కావడానికి దోహదంఅవుతుంది. కాబట్టి ఇట్టిఆలస్యాన్ని తొందరగా అరికట్టితే మంచిదని మనవిచేస్తున్నాను. Award pass అయినతరువాతకూడా తక్షణమే సరైనచర్యలు తీసుకుంటున్నట్లు కనబడదు. Award అమలు జరగకపోయినట్లయితే prosecute చేస్తామనీనా, prosecution జరుపుటకు దీర్ఘకాలం తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి అటువంటి ఆలస్యంలేకుండా చేయడానికి తగినట్లుగా చట్టాన్ని సవరించి పనిచేయాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు State Insurance Act, Workmen Compensation Act, Industrial Eeployment Act వంటి Acts చాలాఉన్నాయి. కాని ఈచట్టాలు వారందరికీ సరిగా, లాభదాయకంగా అమలుజరుగుటలేదని మనవిచేస్తున్నాను.

కార్మికులకు ఇండ్లస్థలాలవిషయమై కేంద్రప్రభుత్వం యిచ్చిన grants తీసికొనికూడా, వారికి సరైన ఇండ్లసౌకర్యాలు కలుగజేయడంలేదు. ఇది కేవలం మేనేజిమెంటుకే వదలడంవలన, ప్రభుత్వంవారు జోక్యంతీసుకోక పోవడంవలన ఇట్లాజరుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం ఎక్కువగా జోక్యంకలుగజేసుకొని వారందరికీ ఇండ్లవసతులు ఏర్పాటుచేయాలి.

అనేక Trade Unions లో అనేకచోట్ల సమ్మెలు జరుగుతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వంవారిచ్చిన లెక్కలప్రకారం నవంబరు నెలనుంచి జనవరి నెలవరకూ బట్టుపడిన కార్మికులసంఖ్య 1,16,244. 14 సమ్మెలు జరిగినాయి. ఈ సమ్మెలలో 29,600 మంది పాల్గొన్నారు. మేనేజిమెంటువారు కార్మికుల యెడల చూపుతున్న విధానాలు, అక్రమ పరిస్థితులు, అక్రమ చర్యలే ఈసమ్మెలు జరగడానికి కారణం. మేనేజిమెంటువారు, ఇట్టి అక్రమాలు చేస్తుంటే వారిపై అజమాయిషీ చేయడానికి, కనీసం వారి పుస్తకాలను తనిఖీచేయడానికి ఒక్క అధికారికూడా ఉన్నట్లులేదు. పుస్తకాలు తనిఖీచేసి పట్టుకోడానికికూడా ప్రభుత్వానికి అధికారంలేదని నేను భావిస్తున్నాను. వీటన్నింటినీ సవరించి effective గా పని జరగడానికి ప్రయత్నించాలని నేను మనవిచేస్తున్నాను. రెండవ ప్రణాళికాకాలంలో కార్మికులనుగురించి కేటాయించబడినమొత్తం 26 వేలు. 26 వేలు కేటాయిస్తే అందులో ఖర్చుపెట్టినది 'nil' అని ప్రభుత్వంవారిచ్చిన పుస్తకాలవలననే తెలుస్తున్నది.

దీనినిబట్టి నత్తగుల్ల నడకవలె ప్రభుత్వం ఎంతమెల్లగా నడుస్తున్నదో అర్థం అవుతుంది. కార్మికుల (ఇండ్ల) నివేశనములక్రింద కేటాయించిన మొత్తం

20,92,000. రు॥లు. ఇందులో కూడా ఖర్చుపెట్టినది 'nil' గానే చూపించారు. దీనినిబట్టి కార్మికులయెడల ప్రభుత్వం సరైన ఉదారపద్ధతి చూపించడంలేదని తెలుస్తున్నది. మోటారు కార్మికుల విషయం మొన్ననే ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చారు. మా నెల్లూరుజిల్లాలో మోటారు రవాణా కల్గినటువంటి వారంతా 10లక్షల రూపాయలవరకూ routes అమ్ముకుంటున్నారు. అందువల్ల మోటారు కార్మికులందరూకూడ నిరుద్యోగసమస్యకు పాలుపడుతున్నారు. దీనిని అరికట్టే విషయం ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయమై సరైనచర్యలు తీసుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వంవారు నియమించిన కమిటీనుండి కొన్ని సూచనలు ఇవ్వమన్నారు. దానికి triparty committee కొన్ని శిఫార్సులు కూడా పంపించారు. ఆ రిపోర్టు ప్రభుత్వానికి అందినది. కొన్ని శిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినది. అట్లా ఆమోదించినవాటిని కూడా మేనేజిమెంటు వారు అమలుజరపకుండా బుట్టదాఖలు చేస్తుంటే ప్రభుత్వంచూస్తూ మిన్న కుండడం భావ్యంకాదు. అవి అమలుజరుగుతున్నాయా లేదా ? అనే విషయం కూడ ప్రభుత్వంవారు చూడాలి. కార్మికులల్లో అనేకమంది చాలా బాధలు పడుతున్నారు. వారికి ఉద్దేశించిన వైద్యసహాయం ఇళ్ళ సౌకర్యాలు సరిగా అందుటలేదు. మంత్రిగారు ఒక crisis ఉన్నదని చెప్పారు. కాఫీ హోటల్సును ఏర్పరచడం, బిడ్డలను పెంచేదాదులను ఏర్పాటు చేయడంవంటి సౌకర్యాలన్నా కొన్ని ప్రాంతాలలో మాత్రమే జరుగుతున్నాయి. కాని అన్నిచోట్ల అమలు జరుగుట లేదు. ఈ సౌకర్యాలు అన్ని ప్రాంతాలకు విస్తరింప చేయడానికి ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా యితర రాష్ట్రాలలో మైకా కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్పులుగాను, ఆరోగ్యమునకు సంబంధించిన విషయములలోను కొన్ని మొత్తాలు ఇస్తున్నారు. ఈనాడు నెల్లూరు జిల్లాలోని మైకా కార్మికులు అనేక బాధలు పడుతున్నారు. వాళ్ళకు T.B. సిలిసిస్ వంటి వ్యాధులు వస్తున్నవి. అందుకుగాను T. B. Hospital లో కొన్ని beds reserve చేయవలసియున్నది. అక్కడ కొంత fund కూడా సంపాదించి ఆ fund ను deposit చేసినప్పటికీ వాళ్ళు నిర్లక్ష్యం చేయబడుతున్నారు. వాళ్ళకు beds కూడా యివ్వబడడంలేదు. కనుక ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్య తీసుకొని వీళ్ళకు జబ్బులు వచ్చినపుడు తగిన సహాయం చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. అంతేగాకుండా మంత్రిగారు "గర్భిణీ స్త్రీలకైతే కొంత స్థలం యిస్తున్నారనా, దానికి వేతనంకూడా ఉంటుందని," చెప్పారు. కాని అక్కడ జరుగుతున్న నిజస్థితి చూచినట్లయితే సంగతి అంతా తెలియగలదు. Management వారు "నీవు గర్భిణీ స్త్రీవని చెప్పుకున్నట్లయితే పనిలోకి రానీయకుండా నిలిపేస్తాం," అని చెబుతున్నారు. అందువలన గర్భిణీస్త్రీలు ఆ విధంగా చెబితే పనిలోకి రానివ్వరనే భయంతో

ఒకవేళ గర్భిణీగా ఉన్నా లేనట్లుగానే నడుచుకుంటున్నారు. అంటే గర్భం ధరించడం తప్పు అన్నమాట ? ఇదంతా నేను మైకా కార్మికుల విషయంలో చూచాను. ఇదివరకు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. Management వారి, యిటువంటి అక్రమచర్యలు సహించదగినవి కావు. కనుక ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు జరుగుతున్న ఈ అన్యాయానికిగాను, management వారిపైన వెంటనే తగు చర్యలు తీసుకోవలసియున్నది.

[Sri P. V. Narasimha Rao in the Chair]

వ్యవసాయ కూలీలకుకూడా Minimum Wages Act అమలు జరపాలని మంత్రిగారు గట్టిగా చెప్పారు. Minimum Wages Act ను అమలుజరపాలనేది కుమారప్ప కమిటీ మొదలుకొని ఈనాటివరకు జరుగుతూనే ఉన్నది. కాని ఈరోజున మనం పల్లెలకు పోయి చూచినట్లయితే కూలీలచేత వెట్టిచాకిరీ చేయించుకొని, ఎప్పుడైనా ఒకరోజు పనికిపోకుండా ఉన్నట్లయితే, యిచ్చేది 2 శేర్లేఅయినా పట్టుకునేది దానికి 6, 7 ఇంతలవరకు ఉంటున్నది. ఈ కూలీలంతా ఈ విధమైన బాధలకు గురియవుతున్నారు. ఈ Minimum Wages Act ను ఎక్కడో మారుమూలలో ప్రవేశపెట్టడం, కళ్ళనీళ్ళు తుడవడం తప్ప వేరేమీ కాదు. ఇది నిరర్థకంగానే కనబడుతున్నది. దానిని డెల్టా గ్రామాలలోను తాలూకాలలోను విస్తరింపజేసి, అన్నిచోట్ల ప్రవేశపెట్టాలని నేను కోరుతున్నాను. ఈ Act త్వరగా అమలు జరిగేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఇప్పుడు వ్యవసాయ కూలీలు సంవత్సరంలోయే మూడు నెలలోతప్ప తక్కిన దినాలలో పనిలేకుండా యున్నారు. వారంతా under employment. వారందరికీ అన్ని సమయాల్లో తగిన పని లభించేట్లుగా ప్రభుత్వం చేయవలసియున్నది. ఈ agricultural labour విషయంలో ప్రభుత్వం ఒక క్రమమైన విధానం అవలంబించడంలేదని నేను భావిస్తున్నాను. మొదటి ప్రణాళికలోను, రెండవ ప్రణాళికలోను కేంద్రప్రభుత్వం వీరికొరకై కొన్ని సూచనలు యిచ్చింది. ఆ సూచనలు సరిగా అమలుజరిగేందుకు సరియైన salaries వేసి ఈ agricultural workers కు ఒక విధమైన మార్గం చూపగలందులకు నేను కోరుతున్నాను. అందుచేత ప్రభుత్వం agricultural workers కు పనులు ఉండేటట్లు చేయాలి. అంతేకాకుండా గ్రామాలలో నేడు ఉన్న పిచ్చకుంచాలు లేకుండా చేసేందుకు ఈ Minimum Wages Act ను అన్ని ప్రాంతాలలో ప్రవేశపెట్టేందుకు తక్షణమే పూనుకోవలసిందని ప్రార్థిస్తున్నాను. Agricultural workers లో భూమిలేనివారు 24 లక్షల మంది ఉన్నారు. తరువాత భూమిని శిస్తుకుతీసుకుని చేసేవారు 6 లక్షల మంది ఉన్నారు. Agricultural labourers గా ఉన్నవాళ్ళు 58 లక్షల మంది. మొత్తం 88 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా అవస్థపడుతున్నారు. కాని వ్యవసాయ కూలీల

మెజారిటీ యింత ఉన్నప్పటికీ ప్రభుత్వం వారివిషయమై ఎలాంటి శ్రద్ధ తీసుకోకపోవడం చాలా శోచనీయమైన సంగతి. మంత్రిగారు వ్యవసాయ పదార్థాల ధరలను ఒక సరియైన క్రమంలో పెట్టాలని సరిగానే వాదించారు. కాని వ్యవసాయానికి మూల విరాట్టు అయినటువంటి కూలీల విషయం ముందు నిర్ణయంకాకుండా...

శ్రీ డి. సంజీవయ్య : అన్నదాతలు...

శ్రీ యస్. వేమయ్య : అవును. మూలవిరాట్టు, అన్నదాతకూడా. అతని తరువాతనే ఏదైనా; కోటివిద్యలూ కుండతో సమానమన్నట్లు. కనుక యిటువంటి ప్రధానమైనధానిని నిర్లక్ష్యం చేయకుండా ఆ కనీస వేతన చట్టాన్ని అమలుపరుస్తూ ఈ under enployment లో ఉన్నవారందరికి వెంటనే పనులు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఇక హరిజనుల విషయంలో, మంత్రిగారు హరిజన demand మీద కొన్ని విషయాలు చెప్పారు. బహుశా 515 labour schools, tribal people కు 500 ల స్కూళ్ళు మొత్తం 1000 ఉన్నాయని నేను భావిస్తున్నాను. కాని మంత్రిగారు చెబుతూ 275-1 రాజ్యాంగచట్టంరీత్యా ఒకటవ ఉపభాగం ప్రకారం యివన్నీ జరుగుతున్నవని చెప్పారు. కాని మన రాష్ట్రప్రభుత్వం దీనికి ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టడంలేదు. రాజ్యాంగచట్టంలో ఇందుకయ్యే ఈ మొత్తాన్నంతా కేంద్రప్రభుత్వం భరించాలని ఖచ్చితంగా చెప్పబడింది. కాని కేంద్రప్రభుత్వంనుంచి యింకా ఎక్కువ డబ్బు తీసుకువచ్చి దీని అభివృద్ధికొరకు పనిచేయవలసియున్నదని నేను మరొకసారి నొక్కిచెబుతున్నాను. మన రాష్ట్రప్రభుత్వం ఊరికే నామమాత్రంగా ఉండి, మిగతా యావత్తు బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉంచి, ఎక్కువ డబ్బు తీసుకురావడానికి ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. అంతేగాకుండా యిక్కడ జట్టి, ముఠాదారీ సిస్టం ఈరోజువరకు భాహాటంగా జరుగుతూనే ఉన్నది. ఈ పద్ధతులు రాజ్యాంగచట్టం రీత్యా abolish చేయబడినప్పటికి, ఈరోజు వరకు యింకా జరుగుతూనే ఉన్నవి. ఇవి తొలగించి కూలీలకు నేరుగా లాభంవచ్చేట్లు ప్రయత్నంచేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

మంత్రిగారు శ్రీహరికోట విషయం కూడా చెప్పారు. శ్రీహరికోటకు నేను, అంతకుపూర్వం ఉన్న Harijan Welfare Director గారు వెళ్ళి పర్యటన చేశాము. అక్కడవున్న ఎరుకలు. యానాదులు, కొండజాతులవాళ్లు మనుషులు కనబడితే కొండలు ఎక్కి, చెట్లలో దూరో పారిపోతున్నారు గాని, బయటకు రావడంలేదు. వారు గడ్డలు, కాయలు, దుంపలు తిని ఉంటున్నారు. అటువంటి జాతి అక్కడ నివసిస్తున్నది. శ్రీహరికోటలో ఉన్న ప్రజలు చాలా పేదగా

ఏజన్సీ ప్రాంత ప్రజల మాదిరిగా ఉన్నారు గనుక ఈ శ్రీహరికోటను కూడా agency ప్రాంతంతో కలిపి, అక్కడ ఉన్న నల్లమలై చెంచులకు శ్రీహరికోట యానాదులకు, ఎరుకలకు కేంద్రప్రభుత్వంనుంచి యింకా ఎక్కువ సహాయం తెప్పించి, ఆ ప్రాంతాలవారికి సహాయంచేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

ఇక మన ప్రభుత్వములోని వ్యవసాయ డిపార్టుమెంటులో పనిచేస్తుండే వాళ్లకు 6 అణాలు, 8 అణాలు, కొన్నిసమయములలో మాత్రం ఒకరూపాయి వరకు యిస్తున్నారు. ప్రభుత్వంవారి plantations లో పనిచేసేవాళ్ళకు 6 అణాలు యిస్తూ, యితర managements లో పనిచేసేవారికి యింకా యెక్కువ యివ్వండని మన ప్రభుత్వం అడగడం ఎంత సబబుగా ఉంటుంది ? కనుక ముందు ప్రభుత్వం కూలీలకుయిచ్చే కనీసకూలిని సక్రమంగా నిర్ణయించి, తరువాత యజమానుల క్రింద ఈ plantation వగైరాలలో పనిచేసేవారికి సరియైన కూలి నిర్ణయం చేయవలసియుంటుందని మనవిజేస్తున్నాను.

ఈ శ్రీహరికోటలోని ప్రభుత్వ యాజమాన్యం క్రింద plantations లో పనిజేసే ఎరుకలు, యానాదులు వగైరా వారిని చాలా నిర్దాక్షిణ్యంగా అస్పృశ్యులుగా చూస్తున్నారు. అంతేగాకుండా వాళ్లలో పెళ్ళి సంబంధాలు కుదుర్చుకోవలసివచ్చినప్పుడు ఎవరైతే ప్రభుత్వ యాజమాన్యం క్రింద కూలీలుగా పని చేస్తున్నారో, వారికిఇతరులు సంబంధాలు యివ్వడంలేదు. వాళ్లు చాలా కష్టమైన పనులు చేస్తున్నారు. వారితో సంబంధం ఉండకూడదనే నిర్ణయంకూడా వారిలో ఉన్నది. దాన్నిబట్టి వాళ్లు ఎంత హీనస్థితిలో ఉన్నారో గ్రహించవలసియున్నది. నేను శ్రీహరికోటలో యిదంతా చూశాను. కనుక ప్రభుత్వంవారు ఈ area ను కూడా agency ప్రాంతంతో కలిపి, దానికొరకు కేంద్రప్రభుత్వంనుంచి కొంత సహాయం పొందవలసియుంటుందని నేను భావిస్తున్నాను.

అస్పృశ్యతా నివారణకు చాలా చట్టాలు చేశారు. టెంపుల్ ఎంట్రీ ఆక్టు, సివిల్ డిజ్ ఎబిలిటీస్ యాక్టు మొదలయినవి పాస్ చేశారు.

శ్రీ డి. సంజీవయ్య : కేంద్రప్రభుత్వంవారు 1955 లో అంటచ్‌బిలిటీ అఫెన్సెస్ యాక్టును చేశారు.

శ్రీ యస్. వేమయ్య : చట్టములన్నిటినీ చేశారు. కాని అవి కాగితాల మీదనే ఉన్నాయి. కనీసం ఏ ఉద్యోగి అయినా వాటిని అమలు పరుస్తున్నారని చెప్పడం కష్టం, యీ మధ్యన మద్రాను ప్రభుత్వంవారు కూడా యీ ఆక్టును సరిగా అమలు పరచుటను ప్రోత్సహించుటకుగాను సోషల్ సర్వీసు చేసేవారికి బహుమానాలు యిస్తామని అన్నారు. మొదటి బహుమానము, రెండవ బహుమానమూ అని ఏర్పాటు చేసి జిల్లాలవారీగా ఇస్తామన్నారు. యీ విధంగా యీ చట్టాలను ఎఫెక్టివ్‌గా అమలు జరపాలనే ప్రయత్నం జరుగుతున్నది. కాని

మన ప్రభుత్వం ఎలాంటి సూచనలతో ముందుకు వచ్చినదో కనబడడంలేదు. యీ చట్టాలు ఎఫెక్టివ్‌గా అమలు జరగటానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : బహుమానాలకు ఆశపడి చేసేవాళ్లు అంత బాగా పనిచేయరు. హృదయముండాలి.

శ్రీ యస్. వేమయ్య : బహుమానాలతో చేసేవారుంటారు. అక్కడక్కడ హృదయంతో చేసేవారూ ఉంటారు. కాని బహుమానాలిచ్చినట్లయితే కొంత మంది చేసేవాళ్ళు కూడా వస్తారు కాబట్టి, అది ఒక విధమైన మార్గము కాబట్టి నేను ఆ విషయం తెలియచేశాను. అంతేకాని దానివల్లనేజరుగుచున్నదని అనుకోవడంలేదు. ఆ పద్ధతిలోకూడా ప్రయత్నం చేయాలని చెబుతున్నాను. ప్రొహిబిషన్ పెట్టారు. ప్రొహిబిషన్ అమలు జరుగటానికి పెద్ద సిబ్బందిని పెట్టారు. నెలకు ఇన్ని కేసులు తప్పకుండా పట్టాలని చెప్పారు. కాని, ప్రొహిబిషన్ సరిగా అమలు జరుగుచున్నదని చెప్పగలరా ? అదే విధముగా అస్పృశ్యత లేదని యీ ప్రభుత్వం చెప్పగలదా ? ఉన్నది, ముమ్మాటికీ ఉన్నదని చెప్పాలి. అస్పృశ్యతా నివారణ కార్యక్రమం అమలు జరుగుటకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అది సక్రమంగా అమలు జరగటానికి ప్రత్యేకమైన సిబ్బందిని వేయాలని మనవి చేస్తున్నాను. ముఖ్యముగా పోలీసు డిపార్టుమెంటుకు దీనిని ఎంట్రస్టు చేసి, బావులలో నీరు తెచ్చుకునే విషయంలో కానీ, టెంపుల్ ఎంట్రీ విషయంలో కాని కొంత కట్టుదిట్టంగా పనిజరిగించాలి. అవసరమైతే దీనికి ఒక పీరియాడికల్‌ను ఫిక్సప్ చేసి ప్రభుత్వం చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

పోయిన సంవత్సరం హైయ్యర్‌గ్రేడు ట్రయినింగు తీసివేశారు. ముఖ్యముగా హరిజనులు హైయ్యరు గ్రేడు ట్రయినింగు వరకూ చదువుకొని ఉపాధ్యాయులుగా రావడానికి చాలా కష్టముగా యుంటుంది. హరిజనులు, ఇతర వెనుకబడిన జాతులవారూ హైయ్యరుగ్రేడు వరకూ చదువుకొని ఉపాధ్యాయులుగా రావడానికి అవకాశము పోయింది. ప్రభుత్వంవారు దీనిని పునరాలోచించి హైయ్యరుగ్రేడు ట్రయినింగును మరల ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను. 8వ ఫారము వరకూ చదువుకొని ఉద్యోగాలు చేసుకోవడానికి దోహదం చేస్తారనీ, దానిని గురించి చర్య తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను.

ల్యాండు ఎక్విజిషన్ చట్టం చాలా ఇబ్బందిగాఉన్నందున దానిని ఎమెండు చేయమని మంత్రిగారితో చెబుతూనేయున్నాను. కాని ఆ ఎమెండుమెంటు ఇప్పటివరకూ రాలేదు. దానిని వెంటనే ఎమెండు చేయడానికి పూనుకోవాలి. ఎమెండుమెంటు చేసేలోపల ల్యాండు ఎక్విజిషన్ చట్టములోని 5-ఎ. సెక్షను క్రింద ఎమర్జెన్సీ ప్రోవిజన్సును ఉపయోగించి ప్రతి కేసునూ ఎప్రూవ్ చేయాలని

ప్రభుత్వంవారు క్రింది ఉద్యోగస్థులకు ఆర్డర్లు పంపాలని చెబుతున్నాను. కేరళ ప్రభుత్వంవారు ఒక హరిజనులకే కాకుండా వెనుకబడిన అన్ని జాతులవారికీ కూడా నెలకు వంద రూపాయలలోపు వరుంబడి వచ్చే వారందరికీ కూడా క్రిమినల్ కేసెస్‌లో కాని, సివిల్ కేసెస్‌లో కానీ లీగల్ ఎసిస్టెంటు ఇచ్చే ఏర్పాటు చేసినది. దీనికి ప్రత్యేకముగా ఒక జెడ్జిని నియమించినట్లు కూడా తెలుస్తున్నది. యీ విధంగా క్రిమినల్ కేసెస్‌లో కాని, సివిల్ కేసెస్‌లో కానీ ప్రభుత్వం సహాయంచేయాలని మనవిచేస్తున్నాను.

ఆర్. డబ్ల్యు. స్కీములక్రింద బావులు త్రవ్విస్తున్నామని మంత్రిగారు చెప్పారు. కాని లోగడ యీ బావులను ప్లానింగుశాఖ క్రిందనే త్రవ్వించుకోవాలనీ యీ బావులను మేము తీసుకోవడంలేదనీ చెప్పారు. యీ బావులకు అయ్యేఖర్చులో నాల్గవవంతు భాగము హరిజనులు భరించాలని అన్నారు. అయితే ఆనాల్గవవంతుభాగాన్ని శ్రమరూపకంగా భరించడానికి వారుసిద్ధముగా ఉన్నారు. కాని దరిమిలా 50 శాతము భరిస్తేనేకాని, మీకు బావులురావని ఖచ్చితముగా నిర్ణయించారు. అయితే 50 శాతము ఖర్చుభరించి బావులను త్రవ్వించడానికి హరిజనులకుగాని, మిగతావారికిగాని తాహతులేదు. 8 వ వంతుగాని నాల్గవవంతుగాని, శ్రమరూపేణా యిచ్చినట్లయితే వాళ్ళకు బావులు ఏర్పాటుచేయాలని నేను మనవిచేస్తున్నాను. ఈ విధంగా చేయకపోతే మంచి నీళ్ళు దొరకక వారు బాధపడుతారు.

ఒకవిషయం మాత్రం నేను ఖచ్చితముగా చెప్పవలసియున్నది. ఈ ప్రభుత్వం ఎక్కువగా ధనవంతులకు, భూస్వాములకూ సపోర్టుగా ఉంటుందేగాని అగ్రికల్చరల్ లేబరుకుగాని, పేదలకుగాని సహాయము చేయని నిదర్శనములున్నాయి.

శ్రీ డి. సంజీవయ్య : లేదూ అని చెబుతున్నాను.

శ్రీ యస్. వేమయ్య : ఖచ్చితముగాయున్నది. ఆత్మకూరు తాలూకాలో పేరారెడ్డిఅనే ఆయన 40 ఎకరాలు ఆక్రమించుకుని కూర్చున్నాడు. ప్రభుత్వం ఆయనను తొలగించి ఆభూములను హరిజనులకు ఇవ్వమని ఉత్తర్వులిచ్చారు. ఆ పడగండ్ల గ్రామంలో ఆ హరిజనులకు ఇప్పటికీ ఇవ్వకుండా కొన్ని సంవత్సరములనుంచీ జరుగుతున్నది. పురిమి అనే గ్రామంలో హరిజనులకు ఇండ్ల స్థలాలకు భూమి ఇవ్వవలసివుంటే దానిని రాజకీయబాధితులకు ఇచ్చాము. 500 మంది హరిజనులకు కావలసిన స్థలమును రాజకీయ బాధితులకిచ్చారు. అట్లానే కుమ్మర్లు మట్టితీసుకునే స్థలాలను కూడా...... కాబట్టి యీ విధముగా ధనవంతులను బాగుచేయడం జరుగుతున్నదని చెప్పడానికి అనేక నిదర్శనాలున్నాయి. ఇది జరుగకుండా ప్రయత్నంచేయాలని చెబుతూ ఆఖరున ఒక

విషయంచెప్పి శెలవుతీసుకుంటాను. ఉద్యోగాలవిషయంలో హరిజనులసంఖ్య ఎలాఉంది. 1925 లో సర్వీస్ కమిషన్ పెట్టినప్పుడు హరిజనులకు రిజర్వేషన్ ఇవ్వబడినది. యీ రిజర్వేషనును ప్రభుత్వంచాలా చులకనగా చూస్తున్నదని మనవి చేస్తున్నాను. రిజర్వేషన్ రూలుప్రకారము 16 శాతము ఉద్యోగులు హరిజనులకు రావాలి. ఐతే యీ రిజర్వేషన్ బీహారులో 25 శాతము, ఒరిస్సాలో 18 శాతము, యు. పి. లో 18 శాతము, పంజాబులో 19 శాతము, మధ్య భారత్‌లో 50 శాతము, సౌరాష్ట్రంలో 100 శాతముకూడా ఇచ్చారు.

శ్రీ డి. సంజీవయ్య : అక్కడ వాళ్ళ జనాభా యెంతోకూడా చెబితే బాగుంటుంది.

శ్రీ యస్. వేమయ్య : బీహారులో హరిజనుల జనాభా 12.6 శాతము. అందుచేత యీ రిజర్వేషన్ అనేది వాళ్ళకోటా రీచ్ అయ్యేవరకూ ఉండాలని ఆదేశించాలి. దీనిని మన ప్రభుత్వము దృష్టిలోకి తీసుకోవాలి. మచ్చుకు చెప్పాలంటే హరిజనులు డి. ఇ. ఓ. లు గాలేరు, డి. యస్. పి. లు గాలేరు. సబార్డినేటు జడ్జిస్ గాలేరు. సెక్రటేరియట్‌లో గెజిటెడ్ ఉద్యోగస్థులు ఎవరూ లేరు. ఎవరో ఒకరుండవచ్చు. అదికూడా సందేహమే. సూపరిన్‌టెండెంటుగా కూడా ఒకరైనా ఉన్నారోలేదో. సూపరిన్‌టెండెంట్సు 131 మంది ఉంటే షెడ్యూలు కులాలవారు ఇద్దరున్నారు. పి. ఏ. లు తొమ్మిదిమంది ఉంటే హరిజనులు ఎవ్వరూలేరు. పి. సి. లు 11 మంది ఉంటే హరిజనులెవ్వరూలేరు. యు. డి. సి. లు 292 లో హరిజనుడొకడు. యల్. డి. సి. లు 152 లో హరిజనుడొకడు, టైపిస్టులు 161 మందిలో హరిజనుడొకడు. దీనినిబట్టి చూస్తే హరిజనులస్థితి ఎంత నిరాశాజనకంగా ఉన్నదో తెలుస్తుంది. యీ రిజర్వేషన్ అనేది నామకార్థంగా ఉండిపోయింది. ఇదంతా హరిజనులను బాగుచేయడానికేనా అని అడుగుతున్నాను. తక్షణం యీ లోపాలను సవరించాలి. కేంద్రప్రభుత్వం వారు ఏవిధముగా ప్రత్యేకంగా షెడ్యూల్డు కాస్ట్సువారికి ఉద్యోగాలను అడ్వర్‌టయిజు చేసి దానికి ప్రత్యేకంగా రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారో, అదేవిధంగా మన సర్వీస్ కమిషనువాళ్ళు చేసేటట్లు చూడాలి. జనరల్ పూల్‌వాళ్ళకు ప్రత్యేకంగా అడ్వర్‌టయిజు చేసి దానిలో మెరిట్‌ఉన్న హరిజనులుకూడా వచ్చేటట్లు చూడాలి. సర్వీస్ కమిషన్‌వారికి ఆ విధంగా రిక్రూట్ చేయడానికి ఆదేశాలివ్వవలెనని కోరుతున్నాను. ఆవిధంగా చేసినప్పుడే యీ రిజర్వేషన్ అనేది కొంతవరకూ అమలు జరుగుటకు వీలవుతుందని చెబుతూ ఇవన్ని నెరవేరుస్తారని ఆశిస్తూ ఇంతటితో శెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ ఎ. భగవంతరావు (కూచినపూడి) : అధ్యక్షా, సంక్షేమశాఖ కార్యకలాపాలను గురించి మంత్రిగారు ఇచ్చిన సంజాయిషీ విన్నాము. చాలా

రోజులుగా ఈవిధానములో మార్పులు రావాలని ఆశించాము. ఐతే వెడ్యూల్యు కులాలకు వెనుకబడిన జాతులవారికి షెడ్యూల్యు ట్రైబ్సుకు వారియొక్క పురోభివృద్ధికి సాయపడే సరిఅయినటువంటి సిద్ధాంతాలను, పద్ధతులనూ అమలు జరిపిననాడే వారికోసము వెచ్చించినడబ్బు సద్వినియోగ మవుతుంది. ఐతే యీనాడు అట్టివారికోసము వెచ్చిస్తున్న యీ మొత్తాలు సరిపోవు అనేది మా యొక్క ఉద్దేశ్యము. ఎందుచేతనంటే యీ ఖర్చుపెట్టే మొత్తమునకు ఒక పద్ధతీ, రీతీ అనేది లేకుండా ఎవరి ఇష్టమువచ్చినటువంటి వారికి వారు కొన్ని స్కాలర్‌షిప్పులు మాత్రమే ఇచ్చే ప్రయత్నంచేస్తే అది యీ వెనుక బడిన జాతులవారి పురోభివృద్ధికి యెక్కువ దోహదకారి అవుతుందని మనము గుర్తించడం సాధ్యంకాదు. వెనుకబడిన జాతులవారికి రక్షణ కలిగేవిధంగా రాజకీయ విధానమును రూపొందించినటువంటి అంబేత్కార్ గారికి యీ నాడు మేము తప్పనిసరిగా జోహారులు అర్పించవలసిన అవసరమున్నది. ఆనాడు ఆయన హరిజనులకు రిజర్వేషన్ అని, ప్రత్యేకమైన గ్యారంటీస్ అని రూపొం దించకపోతే యీ నాడు ఇటువంటి పద్ధతి అమలు జరిగిఉండేదా అనేభయము కూడా నాకున్నది. ఆ విధంగా గ్యారంటీస్ ఇచ్చినప్పటికీ కూడా వెనుకబడిన జాతులవారికి ఎంత ఉపయోగము జరుగుతున్నదో మనము గమనించవచ్చు. ఆ గ్యారంటీసును పురస్కరించుకొని వాటిని సక్రమంగా అమలు పరచాలని కోరుతున్నాను. 1960వ సంవత్సరం వచ్చేసరికి యీ గ్యారంటీస్ పోవచ్చును. ఐతే అప్పటికి యీ జాతులవారి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకుని వారి పురోభివృద్ధికి తగినంతగా కృషిచేయాలి. ప్రస్తుతమున్న లోపభూయిష్టమైన పద్ధతినిమార్చి సమగ్రమైనటువంటి విధానమును రూపొందించిననేగాని యీ యీ జాతుల సముద్ధరణకు అవకాశములేదు.

ఈ నాడు scholorships ఇచ్చే విషయంలోగాని, ఇళ్ళస్థలాలు ఇచ్చే విషయంలోగాని, దేనికైనాగాని, ప్రత్యేకమైనటువంటి పద్ధతిలో మేము ఈపని చేస్తున్నాము అని చెప్పుకోవలసిన అగత్యం లేదనేసంగతి మనకందరికి తెలిసిన విషయమే. దీనిని ఒక ప్రధానమైన plan గా రూపొందించవలసిందని నేను గవర్నమెంటువారికి విజ్ఞప్తిచేస్తున్నాను. దీనిని గురించి లోగడ ఆంధ్రప్రభుత్వం వారు ఒక కమిటీని వేశారు. ఆ కమిటీవారు కొన్నికొన్ని సూచనలు చేశారు. ఆ సూచనల పర్యవసానం ఏమైందో ఈ నాటికికూడా గవర్నమెంటువారు మాకు తెలియజేయకపోవడం చాలా విచారకరమని చెప్పక తప్పదు. అయితే ప్రభుత్వము చేయదలచుకొన్నటువంటి ఈ పద్ధతి ఈ జాతుల సముద్ధరణకు ఎంతవరకు పనికివస్తుంది అనేది మనము assess చేసుకొన్నట్లయితే, over and above the economic development of the plan, పరిపాలకుల ఊహలకును పద్ధతులకును, ఆచరణకును చాలా తారతమ్యం ఉన్నది. వారు చెప్పేవిధానాలు

మనకు అందుబాటులో రావడంలేదు అని నా అభిప్రాయము. దీనికి psychological గా మనలో పెద్దలందరు వీరిసముద్ధరణపట్ల ఏవిధమైనటువంటి సానుభూతిని కలిగించేటటువంటి పద్ధతులు అనుసరించడంలేదని మనం ఈనాడుచెప్పుకోవలసినఅగత్యంఉన్నది. ముఖ్యంగా cabinet విషయంలో మనం ఒకటిచూడవలసియున్నది. ప్రస్తుత పరిస్థితులలో మంత్రివర్గముయొక్క విస్తరణ విషయంలో, ముఖ్యంగా వెనుకబడిన జాతులకు సంబంధించినంతవరకు, మా ఆక్షేపణ, అసమ్మతి తెలియపరచక తప్పదు అనుకుంటాను. మంత్రివర్గములో వెనుకబడిన జాతులవారికి ప్రత్యేకమైన ప్రాతినిధ్యము ఇవ్వకపోవడం అనేదానినిబట్టి వెనుకబడిన జాతులయొక్క సంక్షేమాన్ని గురించి చేసే ఆలోచన సరియైన పంథాలో లేదని మా విశ్వాసము. అది మేము ఈ సభముఖాన తెలియజేయక తప్పదు. దానిని గురించి ప్రత్యేకమైన విచారణ చేయవలసిందిగా ప్రభుత్వమువారికి నేను విజ్ఞప్తి చేసుకొంటున్నాను. మంత్రివర్గముయొక్క విస్తరణ ఉండదు. అని చెప్పేదానికి సమాధానంగా ముఖ్యమంత్రిగారు, మద్రాసు మంత్రివర్గాన్ని దృష్టిలో ఉంచుకోవాలని చెప్పినపుడు, మద్రాసు మంత్రివర్గములోని సంఖ్యను దృష్టిలో ఉంచుకోవలెనా లేక మద్రాసు మంత్రివర్గములో ఉన్నటువంటి representation దృష్టిలో ఉంచుకోవలెనా అని వారిని ప్రశ్నిస్తున్నాను. మద్రాసు మంత్రివర్గములో ఉన్న representation ను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యముగాని, సంఖ్యను దృష్టిలోఉంచుకొని విస్తరణ చేయకూడదు అని చెప్పడంలో అర్థంలేదని నా విశ్వాసము. కనుక ఈ విషయంలో కూడా ప్రభుత్వంవారు తప్పనిసరిగా సత్వరమైన చర్య తీసుకొంటారని నేను విశ్వసిస్తున్నాను. ఆ జాతుల యొక్క ఆశయాలకు అనుగుణంగా వారికి తగినటువంటి representation ఇస్తేనేగాని, ఆ జాతులయొక్క సముద్ధరణ జరుగుతుందని అనుకోడానికి వీలులేదని మా ఉద్దేశము. Services లో గాని, professional colleges లో reservations విషయంలో గాని ఏవిధంగాను suitable candidates లేరనేమాట చెప్పి సరియైనటువంటి reservation ఇవ్వడం లేదని మాటిమాటికి చెప్పుకొన్నా అది అర్థరహితము కాజాలదు. ఈనాడు ఏ reservation rules అయితే పెట్టినారో దాన్ని గురించి సక్రమంగా పనిచేసేదానికి, ఆయా జాతులవారికి తగినటువంటి representation ప్రధానమైన స్థానాల్లో లేకపోతే, ఆ rules పెట్టినా, అవి అములులోకి రావు అనేది మనము బాహాటంగా చెప్పుకొనేటటువంటి విషయము. అందుకనే ఈనాడు హరిజన సభ్యులు కొంతమంది వారి అభివృద్ధికోసం కేటాయించిన సొమ్ము చాలదని దానికి వారి అసమ్మతిని తెలుపుతూ ఈనాడు ఈ discussion లో మేము పాల్గొనబోమని ఒక memorandum మంత్రిగారికి ఇచ్చినట్లు ఇప్పుడు తెలియవస్తున్నది. ఈనాడు ఈలాంటి పరిస్థితులు ఎందుకు వచ్చినాయని గ్రహించకుండా, ఇటువంటి ప్రత్యేక పరిస్థితి, వాతావరణంకలుగకుండా ఉండేందుకుప్రయత్నించకుండా, 25 percent

reservation చేశాము, అది చేశాము, ఇది చేశాము అని చెప్పుకోవడంలో ఎక్కువ ప్రాధాన్యత ఉండదని నా విశ్వాసము. ఏ సిద్ధాంతాన్ని అమలులో పెట్టడానికి ప్రభుత్వంవారు ఆశించారో, ఆ సిద్ధాంతానికి అనుగుణ్యమైన వాతావరణాన్ని కల్పించి, వారికి తగినటువంటి స్థానము ఇవ్వడానికి ప్రయత్నం చేయకపోయినట్లయితే ఏమీలాభంలేదని ముఖ్యంగా చెప్పుతున్నాను. అలాగే ఈనాడు జవహర్లాల్ నెహ్రూ యొక్క సిద్ధాంతాలను తీసుకొన్నా, ఆయన వెనుకబడిన దేశాలవారికి తగినటువంటి representation security council దగ్గర నుంచి కావాలనేటటువంటి సిద్ధాంతాన్ని మనము ఎంతగా అభినందిస్తున్నామో, వెనుకబడిన రాష్ట్రాలవారికి ఎక్కువ మొత్తాలను కేటాయించాలని Planning Commission లో ఎంత మనము కోరుతున్నామో, వెనుకబడిన ప్రాంతాలకు, అది రాయలసీమ గానివ్వండి, తెలంగాణా కానివ్వండి, ప్రాతినిథ్యం ఇవ్వాలని మనం ఎంత గాఢంగా కోరి వారి అభివృద్ధిని కాంక్షిస్తున్నామో, ఆలాగే వెనుకబడిన జాతుల అభివృద్ధిని కాంక్షించడానికి గాను ఆ ధర్మసూత్రాలను ఎందుకు నిర్వర్తించరు అని నేను ప్రశ్నిస్తున్నాను. కనుక ఇదేదో మాటలు చెప్పుకొన్నంతమాత్రాన పైపైసూత్రాలు దిగమింగినంతమాత్రాన ఉపయోగం లేదనే విషయాన్ని గవర్నమెంటు గుర్తించి, వెనుకబడిన దేశాలను, వెనుకబడిన రాష్ట్రాలను, వెనుకబడిన ప్రాంతాలను, వెనుకబడిన ప్రజానీకాన్ని ఒకే సమానమైన ప్రాతిపదిక మీద చూచి వారి సంరక్షణ కోసం ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వంవారికి విజ్ఞప్తిచేస్తూ, ఇప్పుడు రాజ్యాంగములో ఈ జాతులవారికి పది సంవత్సరాలవరకు రక్షణ కల్పించాలనేటువంటి సూత్రాన్ని వారికి ఇంకొక పది సంవత్సరాలవరకు కూడా రక్షణ ఇచ్చే విధంగా మార్చేందుకు ఈ శాసనసభలో తప్పనిసరిగా ఆందోళన చేసి, మన ప్రభుత్వము కేంద్రప్రభుత్వంవారిపై ఈ విషయములో వొత్తిడి తీసుకరావడానికి ప్రయత్నం చేయకపోయినట్లయితే కేంద్రప్రభుత్వం వారు నిర్ణయించినటువంటి Backword Classes Commission వారి report పై చర్య తీసుకోకపోవడానికి ఏ పరిస్థితులు కేంద్రప్రభుత్వంలో కల్పించగలిగారో ఆ దుస్థితే ఈనాడు ఈ జాతులవారికి కలుగక తప్పదు. కేంద్రప్రభుత్వంవారు నియమించిన ఆ Commission యొక్క report ఏమైపోయింది? దీన్నిగురించి ఎవరు చర్యతీసుకున్నారు? ఈ పరిస్థితి ఎందుకు కలిగింది? కనుక ఈ సమస్యను పూర్తిగా అన్నివిధాలా ఒకరికొకరు అర్థంచేసుకొని సత్వరమైన చర్య తీసుకోవలసియుంటుంది. అంతేగాని, ఏదో reservations చేశాము, దానితో తృప్తి పడండి అంటే న్యాయము జరుగదు. సాంఘికంగా కొన్నివందల సంవత్సరముల నుంచి అన్యాయం జరుగుతున్నటువంటి ఈ జాతికి సరియైనటువంటి రక్షణ కల్పించకపోతే ఉపయోగములేదని, ఇది లేనినాడు వారి పురోభివృద్ధికి అవ

కాశము కలుగదని విశ్వసిస్తూ ఈ అవకాశం కల్పించినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం : అధ్యక్షా, హృదయము, ఓపిక ఉన్న మంత్రివర్యుని చేతిలో ఈ labour portfolio ఉండడం శ్రామికులయొక్క అదృష్టమని నేను అనుకొంటున్నాను. అందుకని ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయడానికి నేను ఉద్యుక్తుడనైనాను. రెండు రోజులనుంచి ఉన్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని, గతంలో ఈ port folio తో నాకు సంబంధం ఉన్న కారణాన, ఒక విషయాన్ని నేను చెప్పక తప్పదు. ఈ వేళ ఏ సమస్యలను ఇక్కడ చర్చిస్తున్నామో అవి ఎక్కువ భాగము గత హైదరాబాదు ప్రభుత్వములోకూడా చర్చించబడ్డవే. వీటికి ఒక్కొక్కప్పుడు ఏదో ఒక విధంగా సమాధానాలు ఇవ్వడం, ఒక్కొక్కప్పుడు మేము అనుకొన్నవాటిని అమలుచేసే ప్రయత్నం చేయడం జరిగింది. కొన్ని భాగాలు మిగిలిపోయి ఉండవచ్చు. ఈ మిగిలిపోయిన భాగాలలో ఈ వేళ ఏదైనా ఒక సమస్య రాగానే ఇది మీ హయాంలోనే పూర్తికావలసి యుండెను, అది ఇప్పటిదాకా ఎందుకువచ్చింది అనేటటువంటి సమస్య ఎవరైనా రేకొట్టినట్లయితే, అది కొంచెము బాధ కరంగా ఉంటుంది. ఎందుకంటే, ఇటువంటి ప్రశ్నే వచ్చే గవర్నమెంటు ఈ గవర్నమెంటువారికి వేసే అవకాశాలుకూడా ఉంటాయి అనే విషయము మాత్రం వారు మరచిపోవద్దని మనవిచేస్తున్నాను.

సమస్యలయొక్క continuity ఉన్నచోట గవర్నమెంట్సుకు కూడ ఆ problems యొక్క continuity వుంటుంది. అది తప్పదు. కారణం అనుకున్నవి కూడ ఒకే గవర్నమెంటులోనివారు చేయలేని పరిస్థితిలు కూడా వుంటాయనే విషయాన్ని మరచిపోవద్దని మనవిచేసుకుంటున్నాను. ఈ భూమికతో కొన్ని concrete suggestions యీ లేబరు డిపార్టుమెంటు విషయంలో యిస్తున్నాను.

Electricity వగైరా విషయాలలో Wage Boards పెట్టబడ్డాయి. Wage Boards recommendations కొన్ని వచ్చాయి. అప్పుడు వున్న ప్రభుత్వం వారు, ఆ recommendations సరైన పద్ధతిలో,సక్రమంగా,లేవనిఅనుకొన్నారు. అంతేకాకుండా మంత్రివర్గం అస్థాయిలోవిషయాలు ఆలోచించి చర్చించినప్పుడు కూడ, టెక్నికల్ జ్ఞానము, మనకు, సహజంగా popular గా selectఅయి వచ్చిన వారిలో ఎక్కువ మందిలో లేదనే నిర్ణయానికి రావటం జరిగింది. అందుకని హనుమంతరావు కమిటీయని, ఇద్దరు సభ్యులతో ఒక Experts Committee పెట్టబడింది. ఆ Experts Committee యిచ్చిన recommendations, సూచనలు, చాల fantastic గా ఉంటే తప్పితే, లేకపోతే తప్పకుండా అమలుచేయాలనే ఉద్దేశం ఆ గవర్నమెంటుకు స్పష్టంగా వుండెను. చాలా కాలంనుంచి ఆ విషయం

దాటవేసినామని, యీ Experts Committee సూచనలు దాటవేయుట భావ్యం కాదని అప్పటి హైదరాబాదు ప్రభుత్వం అనుకున్నది. అందుకని ఆ Experts Committee Report ను (డబ్బు విషయాలకు సంబంధించికూడ వుంటుంది కాబట్టి) publish చేసినా చేయకపోయినా, దాని సారాంశమైనా publish చేయవలసిన అవసరంవున్నదని అనుకొంటాను. ఏ మాత్రం వీలున్నా, ఆ recommendations అమలు చేయాలి. అమలు చేయకపోతే ఏ కారణమువల్ల వీలులేదో, ఆ కారణాలు హౌసుముందుకు మంత్రిగారు తీసుకురావలసిన అవసరంయున్నదని మనవిచేస్తున్నాను. కేవలం ఫైనాన్సు ప్రాబ్లమేకాదు. దానిలో కొన్ని principles యిమిడియున్నవి. ఇది హనుమంతరావు కమిటీ విషయంలో నేను యివ్వదలచుకొన్న సూచన. ఈ awards,implement కావటం లేదనే ఆందోళన, అన్ని స్టేట్సులో చాలా కాలంనుంచి నడుస్తున్నది. ప్రతి ఆర్గనైజేషన్ బాధపడుతున్నది. Labour Department లో యిదివరకు మంత్రిత్వము చేసిన ప్రతివారు బాధ పడ్డారు. ఇప్పుడున్న వారిమీద ఎక్కువ బాధ్యత ఉన్నది కనుక వారుకూడ బాధపడక తప్పదు. Supreme Court కు, హైకోర్టుకు రిట్స్ద్వారా పోయే అలవాటు ఏదైతేఉన్నదో, అవకాశాలున్నవో, యిది కొంత యిబ్బంది కలిగిస్తోందని, యీ యిబ్బందులు తొలగించాలంటే ఈ awards యొక్క implementation జరిగేందుకు, ఆ అవకాశం లేకుండా చేయాలి, దానికి అవసరమయినట్లుగా Indian Constitution సవరించాలనే సూచన యున్నది. ఆ సూచన major organisations అయిన I.N.T.U.C అంగీకరించింది. Organisations తమ తరఫున చేతనైన ప్రయత్నములుచేస్తున్నాయి. State Government కూడ, యీ సూచన భారత ప్రభుత్వమునకు అందజేయాలని కోరుతున్నాను.

ఇండస్ట్రీస్ విషయంలో managementవారుతమBoard of Directorsలో లేబరుకు భాగము యివ్వటంలేదనే ఒక సమస్య ఉన్నది. ఇది ఒక dispute గా ఉంటున్నది. మానవుని లోపాలుబట్టి సహజంగా high standards వుంటే గాని management లో భాగంయివ్వకూడదని ఒక వాదన. Standard ఉన్నా లేకపోయినా, principle ఒప్పుకొన్నాముకాబట్టి, trial యిచ్చుకుంటూపోవాలని రెండవ వాదన. Co-operative movement లో Labour సమస్యఅయినా యీ ఘర్షణమీద ఆధారపడియున్నది. మేనేజిమెంట్ విషయంలో నిన్న ఒక ప్రశ్నకు ప్రధాన మంత్రిగారు సమాధానం యిస్తూ, లేబరుకు షేర్ యివ్వదలచుకొన లేదనిచెప్పారు. అది సంతృప్తికరంగా లేదు. Experiment కోసం హైదరాబాదు స్టేటులో ఒక చిన్న పరిశ్రమ, ఒక సెంటరు తీసుకొని, ప్రయత్నం చేసి చూడాలి. ఆ పద్ధతి ఏవిధంగా నడుస్తుందో చూడవచ్చు. మంచి ఫలితాలు యివ్వగలిగితే ఆదర్శప్రాయంగా వుంటుందని మనవి చేస్తున్నాను. ఇది, మనం సాధించదలచు

కొన్న పెద్ద విషయాలలో ఒకటి కాబట్టి మంత్రిగారు తప్పకుండ ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ పద్ధతి ఒక పరిశ్రమలో చూచిన తరువాత, మిగతా పరిశ్రమలలో ఏవిధంగా తీసుకువద్దామనేది, విడివిడిగా ప్రతినిధులను కలుసుకొని మాట్లాడి, వారి అభిప్రాయములను తెలుసుకొని, చేయవచ్చును.

కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు, లేబరు సమస్య వున్నది. ఆ పరిస్థితి చూస్తే కోఆపరేటివ్ డిపార్టుమెంటుకు, లేబరుకు సంఘర్షణలేర్పడి, కోఆపరేటివ్ సంస్థలు మూతపడే పరిస్థితులు వచ్చాయి. Co-operative movement దెబ్బ తింటున్నది. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని, గత హైదరాబాదు ప్రభుత్వం ఒక సర్క్యులర్ పంపించారు. Industrial Tribunal కు dispute పోయేముందు, ఆ dispute కోఆపరేటివ్ డిపార్టుమెంటుకు సంబంధించినదయితే, కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు యొక్క opinion తీసుకొని దానిని study చేసి refer చేయాలని ఆ సర్క్యులర్ ఉద్దేశం. ఆ సర్క్యులర్‌ను సరిగా అర్థముచేసుకొనని కారణంగానో, clarification యిచ్చిన తరువాత కూడ కొంత defective language ఉన్న కారణం వల్లనో, నాకు వివరాలు తెలియవుగాని, Co-operative movement లో లేబర్ పట్ల conciliatory machinery పని చేయకుండా పోయింది. కాబట్టి దానిలోని లోట్లు దిద్దుటకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

Minimum Wages Act ను, shops కు, agriculture కు అమలుచేసే విషయంలో, ఆ కోరిక రైటే, తప్పుకాదు. కాని staff consciousness సరిగా లేకపోతే, యిది అమలుజరిపితే మనము దెబ్బతింటాము. లేబరులీడర్సుకు ఆకోరిక యున్నట్లయితే, ప్రజలలో ఎక్కువగా consciousness ఉన్నచోట్ల Minimum Wages Act, ప్రభుత్వ యంత్రాంగంద్వారా అమలుచేయించాలని నేను కోరుతున్నాను.

Public sector లో, లేబరువిషయం, ఒక disputed సమస్య, వారికిచ్చే సౌకర్యములుగురించిగాని, సొసైటీలో వారిస్థానము గురించిగాని dispute లేదు. ఆచరణలోచూస్తే, మనం labour కు ఎక్కువ preference యివ్వటమా, లేకపోతే general side న మిగతా public విషయములో యివ్వటమా, అనే సమస్య వచ్చినప్పుడు ఘర్షణ ఏర్పడుతున్నది. Public sector లో డబ్బు General Revenues కు వస్తుంది,—డిస్టిలరీ, ఆర్. టి. డి. యిటువంటివున్నాయి. ఆడిపార్టుమెంట్సు ఖచ్చితంగా ఒకపద్ధతిననుసరించాలి. Labour Welfare కోసం క్రిందటితడవ యింతడబ్బు తీసివుంచాము, యీతడవ యింత తీద్దాము అని, వచ్చిన ఆదాయాన్నిబట్టి తీసి progressive గా పొందుపరిస్తే బాగుంటుం దని చెప్పుతున్నాను.

Tappers విషయంలోకూడ చాలా ఆందోళన యున్నది—Tappers ను Industrial Disputes Act క్రింద తీసుకురాగలమా, లేదా, అనేది మంత్రిగారు పరిశీలనచేయించాలి. ఆ Act క్రిందకు Tapping Industry ని తెస్తే, వారికి సరైన protection యివ్వగలుగుతాము, Labour Acts వర్తిస్తాయి. Tappers కు Workmen Compensation Act వర్తిస్తుందని యిదివరకు నేను చెప్పుట జరిగింది. Tapping Industry ని ఒక Industry గా తీసుకొని ఆ Act ను మొత్తంగావర్తింపచేయుటకు వీలున్నదా? అనేవిషయం examine చేయించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి: అధ్యక్షా, పూర్వం, మంత్రులు కొన్ని వాగ్దానాలు చేశారు. ఒక కమిషన్ వేసి జూట్, పొగాకు, చక్కెర, ఉప్పు, వగైరా పరిశ్రమలలోని కార్మికుల యిబ్బందులు పరిశీలన చేస్తామని చెప్పారు. Similar Industries లో uniform service conditions ఏర్పరచుట చాలా అవసరం. ఈ పని చేసినట్లయితే identical disputes, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పోవలసిన అవసరం వుండదు. ఇది బొంబాయి, బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో చేశారు. The standardisation of working conditions in identical industries is very necessary. దీనిని వెంటనే సాధించవలసిన అవసరం వున్నది. కాబట్టి ప్రభుత్వంవారు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ప్రభుత్వం వివిధ పరిశ్రమలకు notify చేసిన minimum wages చూస్తే ప్రస్తుతం వున్న మార్కెటు పరిస్థితులకు సంబంధం లేకుండా నిర్ణయించబడ్డాయని తేలుతుంది. ఆఖరుకు worst employer కూడా ప్రభుత్వం నిర్ణయించిన minimum wages కన్న ఎక్కువ యిస్తున్నాడు. Industrial Tribunal కు పోయినప్పుడు minimun wages ను quote చేయుటకు labour నాయకులు భయపడుతున్నారు. ఇటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి వెంటనే ఒక కమిటీని ఏర్పాటుచేసి ప్రస్తుతం ఉన్నటువంటి మార్కెట్ కండిషన్స్ ప్రకారముగా వేరే మినిమమ్ వేజెస్ అన్ని పరిశ్రమలకు నిర్ణయించేదానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. ప్రయివేటు రంగంలో పెట్టుబడిదారులు కార్మికులకు కష్టపడేవారికి మినిమమ్ వేజెస్ ఇవ్వాలని కోరుతున్న ప్రభుత్వం ప్రభుత్వస్థాయిలో యన్. జి. ఒ లుగా పనిచేస్తున్నవారికి ఎందుకు మినిమమ్ వేజెస్ నిర్ణయం చేయకూడదు? గవర్నమెంట్‌లో పని చేసేవారికి కూడ యూనిఫార్మిటీ ఆఫ్ స్కేల్సు ఉండాలి. ఇందులోకూడ కనీసవేతన నిర్ణయం కావాలి. ప్రభుత్వం ఇందుకు పూనుకోవాలి. ప్రత్యేకించి యన్. జి. ఒ. ల విషయంలో కూడ మినిమమ్ వేజెస్ నిర్ణయం చేయటానికి ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : ఈ కనీస వేతనాలు శాసనసభ్యులకు కూడా నిర్ణయించవలెనా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి : కనీసవేతనాలు మంత్రులగురించి మాత్రం తమరు ఆలోచించ నక్కరలేదు !

శ్రీ డి. సంజీవయ్య : అందరిని సమానంగా...

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఏదైనా, అది మీ చేతిలో ఉన్న విషయమే కదా!

కాంట్రాక్ట్ లేబర్ విషయము చూద్దాము. ప్రభుత్వం కాంట్రాక్ట్ లేబర్ ని పూర్తిగా నెగ్ లెక్ట్ చేస్తున్నారనేది స్పష్టంగా తెలిపోతోంది. నూటికి డెబ్బయి మంది కాంట్రాక్ట్ లేబరర్స్ గా ఉన్నారు. వీరివిషయంలో, principle of natural justice, regulation of living wages, labour security ఎక్కడా కూడ వర్తించకుండా పోతున్నాయి. Direct labour కు contract labour కు మధ్య ఉన్నటువంటి wage structure లో ఉన్న తేడా వెంటనే పోవాలని, కాంట్రాక్ట్ లేబర్ విషయంలో వారి తాలూకు వర్కింగ్ కండిషన్స్ సరిచేసేందుకు సత్వరంగా తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేబర్ డిపార్టుమెంటు కూడా చాలా ineffective అవుతున్నది. దీనికి కారణము ఉన్నది. నిజానికి గవర్నమెంటు డిపార్టుమెంట్సులో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు చూచినా పి. డబ్ల్యు. డిపార్టుమెంటు చూచినా, పేపర్ మిల్స్ చూచినా వీటన్నింటిలో కూడ ప్రభుత్వము నిర్ణయించిన లేబర్ లాస్ అమలు జరగకుండా ఉండిపోతే, ఏరకంగా లేబర్ డిపార్టుమెంట్ effective అవుతుంది ? Conciliatory proceedings, Government institutions అన్నీ ineffective అవుతున్న పరిస్థితులు చాలా ఉన్నాయి. వల్లించే సూత్రాలకు అనుసరించే విధానాలకు మధ్య ఉన్న అఘాతం ఎక్కువగా వున్నందున నిజంగా యివి ప్రజల కళ్ళుకప్పటానికే అన్నట్లు, కనిపిస్తున్నది. మాచ్ ఖండ్ లో ఉన్న వర్కర్సును తీసుకొన్నట్లయితే retrenchment relief కనపడదు. అక్కడున్నటువంటి వర్కర్సును సీనియారిటీ బేసిస్ మీద కాకుండా రిట్రెంచ్ చేస్తున్నారు. ప్రభుత్వ యాజమాన్యంక్రింద ఉన్న పారిశ్రామిక సంస్థలలో కార్మికులు దెబ్బతీసినట్లయితే ప్రయివేటు రంగంలో ఏరకంగా యీ లేబర్ ఆఫీసర్సుపోయి conciliation proceedings కావాలని చెప్పగలుగుతారు ? లేబర్ డిపార్టుమెంటు చూస్తే ఇంకో విషయం స్పష్టమవుతుంది. ఇది prospective posts for higher and lucrative jobs క్రింద కనుబడుతోంది. లేబర్ డిపార్టుమెంటులో పనిచేసే లేబర్ ఆఫీసర్సు సమయంరాగానే, కంపెనీతో కాంటాక్ట్ మెయిన్ టెయిన్ చేసుకొని కొన్నివేల రూపాయల జీతం ఉన్న పెద్ద

ఉద్యోగాలు పొందుతున్నారు. ఈ పరిస్థితి అనేక సందర్భాలలో స్పష్టంగా కనబడుతోంది. అందుచేత గవర్నమెంటు వెంటనే ఒక కమిటీ వేయాలి. లేబర్ డిపార్టుమెంటులో పనిచేస్తున్నటువంటి లేబర్ ఆఫీసర్సు ఎంతమంది పెద్దఉద్యోగాల కోసం ప్రయివేటు కంపెనీలకు పోయారు? ప్రస్తుతం ఉన్నటువంటి లేబర్ ఆఫీసర్సు తాలూకు బంధువులు చుట్టాలు ఎంతమంది ప్రయివేటు కంపినీలలో ఉద్యోగాలు చేస్తున్నారు? యాంటీ కరప్షన్ డిపార్ట్‌మెంట్ గవర్నమెంటు ఎంప్లాయీస్ తాలూకు property acquisition విచారణ చేసేదానికి ఏరకంగా ప్రయత్నం చేయవలసివున్నదో, ఆ రకంగా ప్రయత్నం చేయటంలేదు.

శ్రీ డి. సంజీవయ్య : గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇప్పటికప్పుడే సూచనలు చేసింది. ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగులు ఏవైనా ఫరమ్స్‌లో వాళ్ళ బంధువులకుగాని, కుమారులకుగాని ఉద్యోగాలు సంపాదించుకోవాలంటే, ప్రభుత్వముయొక్క అనుమతినిపొంది చేయాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అది, ఆ రకంగా చేయవలసి ఉంటుందన్న సూత్రం బాగానే ఉంది. కాని, ఇంకో విషయంకూడా ఉంది. ఈ లేబర్ ఆఫీసర్సు ప్రయివేటు కంపెనీలో, సమయంవచ్చిన వెంటనే ఒక పెద్ద ఉద్యోగానికి సిద్ధపడే పరిస్థితికూడ ఉన్నది. అందుచేత కంపినీలు లేబర్ ఆఫీసర్సును పిడికిటిలో పెట్టుకొని, వారికి హెచ్చు అవకాశాలు కల్పించినటువంటి పరిస్థితులు ఉండుటచేత, లేబర్ తాలూకు ఇంటరెస్టును ప్రొటెక్టు చేస్తాయనుకొంటున్నటువంటి ప్రభుత్వ సూత్రాలన్నీ నిష్ఫలం, నిరర్థకం అవుతున్నాయని నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : ఒక ఆఫీసరు వెళ్ళాడు. ఆయన రిజిగ్నేషన్ ఇచ్చి వెళ్ళాడు. We can't object to it. We can't prevent it.

శ్రీ బి. శ్రీరామమూర్తి : దీనివల్లనే స్పష్టంగా తెలుతోంది. వెళ్ళేటప్పుడు రాజీనామా చేస్తారు. ఆ రకంగా రాజీనామా చేసిన పరిస్థితిలో ఆ రాజీనామాను అంగీకరించకూడదని నేను చెబుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : హైకోర్టులో రిట్ వేస్తారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : సరే. హైకోర్టులో రిట్ వేస్తారు. తెలుసు. ప్రభుత్వం చేసిన చట్టాలను తప్పించుకొనే పద్ధతి పెద్దవాళ్లకు చాలా మందికి తెలుసు. ఇంకా దానికి సులువు మంత్రిగారుకూడా చెబితే, అందులో ఆశ్చర్యమేమీ లేదుకూడ. ఈ రకంగా ప్రయివేటు కంపెనీల పిడికిట్లో ఉండేందుకు లేబర్ ఆఫీసర్సు పూనుకొన్నట్లయితే, కార్మికులకు సరైన న్యాయం జరగదని నేను తిరిగి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. నిజానికి యీ concilia-

tion proceedings చాలావరకు డిలే అయిపోతున్నాయి. డిస్ప్యూట్స్ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటున్నవి. లేబర్ ఆఫీసర్సును కమీషనర్ రిపోర్టు పంపించమని కోరినపుడు లేబర్ ఆఫీసర్సునుంచి కమీషనర్‌కు ఆ రిపోర్టుపోదు. కమీషనర్ నుంచి సెక్రటరికి రిపోర్టుపోదు. ఎన్నో సంవత్సరాల తరబడి టైము తీసుకొంటోంది. లేబర్ రూల్సు చూస్తే, 14 రోజులు దాటకుండా, వెంటనే conciliation report పంపించవలసి ఉంటుంది. కాని ఆరకంగా జరగదు. ఆ రకంగా జరగని సందర్భాలలో ప్రభుత్వం లేబర్ ఆఫీసర్సు దగ్గరనుండి ఎక్స్‌ప్లనేషన్ ఎప్పుడైనా రాబట్టిందా అని అడుగుతున్నాను. ఆరకంగా రాబట్టాలి. Adjudication చూసుకొన్నట్లయితే మరీ ఆశ్చర్యమవుతుంది. Adjudication కోసం ఎంత గోలపెట్టినప్పటికీ, ప్రభుత్వం adjudication కు పంపించటం జరుగదు. దీని విషయంలోసంవత్సరాల తరబడి జాగుజరుగుతోంది. మంత్రులు మారుతున్నారు. మంత్రివర్గాలు మారుతున్నాయి. Adjudication కాగితాలు మాత్రం పోకుండా ఉన్నాయి. లేబర్‌కు ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్స్ మీద విశ్వాసంపోతోంది. ఆఖరుకు వాళ్ళ బర్త్‌రైట్‌గా భావించవలసిన స్ట్రయిక్‌మీద ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి adjudication లో అట్టే ఆలస్యంజరగటానికి వీలులేదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. Industrial tribunals constitute చేయటంలో కూడ పెద్ద పొరపాటుజరుగుతోంది. ఈ సమాజంలో అభ్యుదయ పోకడలను అర్థంచేసుకోలేనటువంటి, రిటైరయిపోయినటువంటి కరడుకట్టిన ఛాందసులను తీసుకువెళ్ళి ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్స్‌లో జడ్జెస్‌గా వేసే విషయం బాగుండలేదని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే, యీ రకంగా జరిగినంతకాలం needs of the industrial unrest పోదు. Natural justice కు social security కు ప్రధానస్థానం ఉండవలసిన వీటిలో trifling technical mechanical application of law కోసం ప్రయత్నంచేసినట్లయితే కార్మికుల తాలూకు interests protect చేయటం జరగదని మనవిచేస్తున్నాను. ట్రిబ్యునల్స్ తాలూకు సిట్టింగ్స్ కూడా itinerant tribunals కే ఉండాలి. దేశం మొత్తం మీద సంచారంచేసి, కార్మికుల పరిస్థితి తెలుసుకొని, కేసులు విచారణచేయవలసి ఉంటుంది. కాని ఆ రకంగా జరగటంలేదు. ఇది stationary tribunal అయి పోయింది, కేవలం హైదరాబాదులో మాత్రమే కూర్చొంటారు. కొన్ని వందల మైళ్ళ నుండి, శ్రీకాకుళంనుంచి, నెల్లూరునుంచి హైదరాబాద్ రావాలంటే, ఒక్కొక్క కార్మికునికి కొన్ని వేల రూపాయలు ఖర్చవుతుంది. ఆ రకంగా కార్మికులు భరిస్తారా ?, ఆ విధంగా ఖర్చుపెట్టుకోగలుగుతారా ? అని అడుగుతున్నాను. ఇది పెట్టుబడిదారులకు చాలా మేలుగాఉంటుంది. కాని కార్మికులు ముందుకు రాలేరు. కాబట్టి itinerant nature of the tribunals మెయిన్‌టైన్ చేయాలంటే ప్రభుత్వం మొత్తం ఆంధ్రదేశాన్ని రెండు మూడు జోన్సు క్రింద విభజించేసి, ఇంకో ఇద్దరు జడ్జీలనుఎపాయింట్ చేసి, itinerant natureకు మెయిన్

ఛెయిన్ చేయాలి. లేకపోతే యీ ట్రిబ్యునల్స్ నిష్ప్రయోజనం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కార్మికులు ట్రిబ్యునల్ పేరు చెబితేనే భయపడి పారిపోయేటటు వంటి పరిస్థితి కనపడుతోంది. కాబట్టి ప్రభుత్వం దీనిని గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు నా నమస్కారములు సమర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

شری ٹی۔ انجیا (آرمور) جناب صدر ـــ ابھی آنریبل منسٹر صاحب نے مزدوروں کے تعلق سے کافی باتین کہین۔ انھوں نے مزدوروں سے اپنی ھمدردی کا بھی اظہار کیا اور یہ بھی کہا کہ آنریبل ممبرس جب کسی بات پر نکتہ‌چینی کرتے ھین تو آس کے ساتھہ ساتھہ آس کے متعلق آنھین کوئی کنکریٹ پروپوزلس (Concrete proposals) پیش کرنا چاھئیے۔ اس مین شک نہین کہ آنریبل منسٹر کے دل مین مزدورن سے ھمدردی ھے اور اُس نقطہ نظر سے وہ کام بھی کررھے ھین۔ ھم اس چیز کو محسوس کررھے ھین لیکن لیبر ڈپارٹمنٹ کی پالسی کا جو ڈھانچہ ھے اور اُس سے جتنا فائدہ مزدوروں کو ملنا چاھئیے اُتنا فائدہ اُنھین نہین مل رھا ھے۔ یہ آپ اور ھم سب ھی جانتے ھین کہ آج مزدور نہایت مایوس ھین۔ وہ کہہ رھے ھین کہ بڑے بڑے وعدے تو کئیے جاتے ھین لیکن اُن پر عمل نہین کیا جاتا۔ مین ویج بورڈ (Wage Board) کے سلسلہ مین آپ کے سامنے ایک چیز رکھنا چاھتا ھون۔ گزشتہ چار سال سے ھم ویج بورڈ کے فیصلوں کا انتظار کررھے تھے اور جسطرح لوگ سینما مین بےچینی سے کسی کھیل کا انتظار کرتے ھین اُسی طرح ھم بھی اُن کے فیصلون کا انتظار کررھے تھے کہ ٹو میان کمیٹی (Two man committee) کا فیصلہ کیا ھوتا ھے۔ لیکن ان فیصلون مین ڈیلے (delay) کرنے کی پالسی کی وجہہ سے مزدوروں کا وشواس آٹھتا جا رھا ھے۔ ھر مزدور یہ پوچھہ رھا ھے کہ ویج بورڈ کے فیصلون کا کیا ھوا۔ پچھلے زمانے مین شری راجو نے وعدہ کیا تھا اور اُنھون نے کہا تھا کہ فبروری یا مارچ مین ویج بورڈ کے فیصلون کا اعلان کیا جانے والا ھے لیکن اب تو اپریل بھی گزرتا جا رھا ھے اور اب تک کوئی فیصلہ نہین ھوا۔ غالباً حکومت یہ محسوس کررھی ھے کہ ویج بورڈ کے فیصلون پر عمل کرنے کی وجہہ سے کافی پیسہ دینا پڑیگا۔ لیکن یہ بات آپ حکومت کے ڈپارٹمنٹس کی حد تک کہہ سکتے ھین مگر جو انڈسٹریز منافع کما رھی ھین اُن کے لئیے آپ کیون ویج بورڈ کے فیصلون کو روک رھے ھین۔ آج ان انڈسٹریز کے چلانے والے لاکھون روپیہ کا منافع کمارھے ھین۔ مثلاً شوگر فیکٹری کے مینیجمنٹ کو ھر سال (۵) لاکھہ روپیہ کمیشن ملتا ھے لیکن وھان کے مزدور جو حقیقت مین محنت کرتے ھین اُن کا بونس روک رکھا گیا ھے۔ حکومت کی اس بارے مین کوئی ڈفینٹ پالسی (definite policy) نہین ھے۔ وھان آخر کون فیکٹری چلاتے ھین؟ مزدور چلاتے ھین۔ لیکن محنت کرنے کے باوجود مزدوروں کو بونس نہین ملتا۔ جسطریقہ سے

وہان کا مینیجمنٹ اپنا کمیشن لیتا ھے اُسی طریقہ سے مزدوررن کو بونس نہین دیتا۔ اس پالسی کا نتیجہ یہ ہو رہا ھے کہ جو کیپٹلیٹس ھین اُن کی آمدنی مین دن بہ دن اضافہ ھوتا جا رہا ھے۔ آج ایک بنگلہ بناتے ھین کل دوسرا بناتے ھین، پرسون تیسرا بناتے ھین۔ موٹر کارین خریدی جا رہی ھین۔ ھر انڈسٹری مین اپنے اپنے رشتہداروں کو بھرا جا رہا ھے۔ منسٹر صاحب نے بتلایا کہ اسکے متعلق ایک قانون ھے لیکن اُس پر کہاں تک عمل ھو رہا ھے معلوم نہین ھے۔ آلوین مین آپ دیکھہ سکتے ھین۔ اسبسٹاس مین دیکھہ سکتے ھین۔ سرپور میں دیکھہ سکتے ھین کہ کسطرح رشتہداروں کو بھرا جا رہا ھے۔ معمولی چوکیدارون اور کلرکون کی جائداد پر باہر سے لوگون کو لایا جارہا ھے۔ اسلئے مین کہونگا کہ انڈسٹریز کے سلسلہ مین گورنمنٹ کی پالسی ڈفنیٹ ھونا چاھئیے۔ اس مین شک نہین کہ مزدور بعض مرتبہ ہڑتال کرتے ھین کیون کہ ہڑتال ھمارا حق ھے لیکن اس سے حکومت کو پریشان کرنا مطلب نہین ھے۔ ھم حکومت کو پریشان کرنا نہین چاھتے اس سے ھمارا مقصد یہ ھوتا ھے کہ ھمارے مطالبات پورے کرنے کی جانب آپ کو توجہہ دلائی جائے۔ ھم یہ اُمید کررہے تھے کہ ویج بورڈ کی رپورٹ شائع کیجائےگی اور مزدوروں کی امیدین پوری کی جائینگی لیکن اس کو پورا نہین کیا گیا۔

منیمم ویجس ایکٹ کو اگریکلچرل لیبررس سے متعلق کرنے کے سلسلہ مین منسٹرصاحب نے کافی کہا ھے۔ اور یہ بھی کہا کہ انڈسٹریز کے لحاظ سے آندھرا پردیش بیک ورڈ ھے۔ ایک طرف تو آپ کہتے ھین کہ انڈسٹریز کو ترقی دینا چاھئیے لیکن جب تک آپ فیوڈلسٹ سماج کو دور نہین کرینگے اور اگریکلچرل لیبررس سے متعلق مینیمم ویج ایکٹ لاگو نہین کرینگے انڈسٹریز کو ترقی نہین ھوگی۔ کیونکہ آج (۴۰) فیصد مزدور جو زراعت کا پیشہ کررہے ھین اُن مین قوت خرید باقی نہین رہی ھے۔ اسلئے جب تک آپ اُن کے لئے مینیمم ویج ایکٹ نہین لائینگے، اُن کی قوت خرید نہین بڑھائینگے، اُن کا اسٹینڈرڈ نہین بڑھائینگے انڈسٹریز کو ترقی نہین ھوگی۔ کیونکہ جب لوگون مین قوت خرید نہیں ھے تو انڈسٹریز کا سامان کون خریدینگے۔ یہ ھو سکتا ھے کہ برلا اور ٹاٹا جیسے لوگ فرنیچیر وغیرہ خریدین۔ لیکن عوام تو خرید نہین سکتے۔ اگر اسطرح آپ انڈسٹریز چلائینگے تو انڈسٹریز ترقی نہین کرینگے۔ آج گاؤن گاؤن میں دیکھتے ھین کہ غریب مزدورون سے بیٹی لیجاتی ھے۔ اگر معاوضہ بھی دیا جاتا ھے تو تھوڑا سا معاوضہ دیا جاتا ھے۔ وہ اتنی محنت کرتے ھین اسکے بعد انکی محنت کا معاوضہ ایک یا ڈیڑہ روپیہ ملتا ھے۔ اس ایک ڈیڑہ روپیہ مین کیا کرسکتے ھین۔ اسلئے مینیمم ویجس مقرر کرنا ضروری ھے۔ شاپس اینڈ اسٹیبلشمنٹ (Shops and Establishment) کے جتنے انسپکٹرس ھین وہ مالکون سے ملے رہتے ھین۔ مین کہونگا کہ لیبر ڈپارٹمنٹ ایک پوسٹل ڈپارٹمنٹ (Postal Department) ھے۔ ان امور کے بارے مین منسٹر

صاحب سے بار بار کہنا پڑتا ہے۔ اس ڈپارٹمنٹ کے بارے مین ہمین خبرین ملتی ہین کہ وہ مالکون سے ملا ہوا ہے۔

دوسری بات یہہ ہے کہ انڈسٹریل ٹرائبیونل کے جو اوارڈس (awards) ہین ان کا تصفیہ تین تین چار چار سال سے نہین ہو رہا ہے۔ مزدور محنت کرنے کے بعد بھی کیا عدالتون پر بھروسہ کرتے رہین؟ یہ کیسے ہو سکتا ہے۔ مالک ہر سال چار پانچ لاکھ روپیہ کمیشن لیتا ہے وہ آسانی سے عدالتون مین جا سکتا ہے۔ لیکن مزدور کسطرح عدالتون مین جاسکتے ہین۔ ان حالات مین مزدورون کو سپورٹ (support) کرنے کی کوشش کرنی چاہئے۔ اس سے مزدورون کا بھلا ہوگا۔ ون یونین فار ون انڈسٹری (one union for one industry) کی پالیسی ہمارے یہان نہین ہے۔ گورنمنٹ کوئی ڈیفینٹ پالیسی نہین رکھتی ہے۔ جس یونین مین مزدورون کی میجارٹی ہو اُس یونین کو ریپریزنٹیشن کا موقع ملنا چاہئے۔ برخلاف اسکے اُس یونین کو ریپریزنٹیشن کا موقع دیا جاتا ہے جسکے پیچھے زیادہ مزدور نہین ہوتے۔

تاج گلاس فیکٹری کے بارے مین منسٹر صاحب سے اپیل کرونگا کہ تاج گلاس فیکٹری کئی سال سے بند ہے۔ مالک پر اسکا کوئی اثر نہین ہے گورنمنٹ نے بڑے بڑے ایکٹس پاس کئے ہین لیکن مالک کہتا ہے کہ وہ ایکٹس سارے میری جیب میں ہیں۔ (The bell was rung)

اسپیکر صاحب نے مجھے جو تقریر کا موقع دیا ہے اسکے لئے شکریہ ادا کرتے ہوئے مین اپنی تقریر ختم کرتا ہوں۔

శ్రీమతి వై. సీతాకుమారి (బాన్సువాడ): అధ్యక్షా! సాంఘిక సంక్షేమానికి, కార్మికులకు సంబంధించిన యీ డిమాండులను నేను బలపరుస్తూ ఒకటి రెండు సూచనలనుమాత్రం మంత్రిగారిదృష్టికి తేవలెనని అనుకుంటున్నాను. నేను చెప్పబోయే మొట్టమొదటివిషయం Central Social Welfare Board గురించి. ఇది స్త్రీలకు చాలా ఉపయోగకరంగావుంది. ఈ శాఖక్రింద ఎందరో దీనులైన స్త్రీలు గ్రామసేవికలుగా తమజీవనోపాధి కల్పించుకుంటున్నారు. నిజంగా ఈ శాఖ దీనులైపోయినస్త్రీలకు చాలా సహాయంచేస్తున్నది, అయితే అందులో ఒకటి రెండు విషయాలుమాత్రం మంత్రిగారి దృష్టికితేవాలనుకుంటున్నాను. గ్రామసేవికలను తయారుచేసే శాఖలున్నాయి. అవి ప్రభుత్వపక్షాన నడుపబడు తున్నాయి. మధ్యమధ్య ఎవరినైనాపంపించి వారికి ఎటువంటి భోజనం యిస్తున్నారో ఎటువంటి శిక్షణయిస్తున్నారో దయచేసి గమనించవలసివుంటుంది. గ్రామసేవికలను పల్లెలకు పంపిస్తున్నారు. నేనువిన్నది చాలా చిన్నసంగతి ఈ గ్రామసేవికలు చిన్నజీతాలతో పనిచేస్తున్నారు. వారు బాగుగా పని

చేస్తున్నారో లేదో చూడడానికని పెద్దజీతాలమీద ఆర్గనైజర్లు తిరుగుతూ వుంటారు. వారిజీతాలను తగ్గించి పాపం 24 గంటలు మారుమూల గ్రామాలలో పనిచేస్తూండే గ్రామసేవికల జీతబత్తాలు ఎక్కువచేసి వాళ్ళక్షేమంకోసం ఎక్కువగా ఖర్చుపెట్టవలసినదిగా కోరుతున్నాను. ఇంకొక సరిక్రొత్త విషయం చెబుతున్నాను. అది ఆడకూలీలవిషయం. మనఇండియా Secular State అయినది. ఏవర్గానికీ ఏజాతికీ ఏమీభేదంలేదు. అనేక శాఖలలో స్త్రీలు పని చేస్తున్నారు. డాక్టర్లుగా, టీచర్లుగా స్త్రీలుపనిచేస్తున్నారు. ఇక్కడశాసనసభ్యులం యింతమంది స్త్రీలము వున్నాము. వీళ్ళకు ఏమీభేదం చూపడంలేదు. ఆడ కూలీలకు మొగకూలీలకంటె తక్కువకూలీ ఇస్తున్నారు.

శ్రీ డి, సంజీవయ్య : Equal pay for equal work అనేటటువంటి సిద్ధాంతాన్ని కొన్నికొన్నిచోట్ల అనుసరిస్తున్నారు. అన్నిచోట్ల దానిని వర్తింప చేయడానికి ప్రయత్నంచేస్తాం.

శ్రీమతి వై, సీతాకుమారి: మంత్రిగారు యీ సమాధానం చెబుతారని నేను భయపడుతూనే వున్నాను.

కూలీవారు పేద హరిజనుల సంక్షేమంకోసం ఉన్న మంత్రిగారు ఈ విష యమై ఆలోచించాలని కోరుతున్నాను. మగవారు బైటకుపోయి పనిచేసి వచ్చిన కూలీ డబ్బులతో సరాసరి కల్లు పాకలకు పోతుంటారు; స్త్రీలు ప్రొద్దుటనుంచి కష్టపడి సాయంత్రమైన తరువాత బియ్యం, ఉప్పు, మిరపకాయలు కొని అపుడు ఇంటికివచ్చి అపుడు కారమునూరి, అపుడు వండి, పిల్లలకు పెట్టి తామునితింటారు. ఇటువంటి స్త్రీ కూలీల విషయమై ఆలోచించి వారికి సమానమైన కూలీ ఇప్పించాలని అభ్యర్థిస్తున్నాను. ఈ డిమాండులో కేటాయించిన డబ్బు చాలదని ఎంతోమంది సోదర హరిజనులు బాధపడుతున్నారు. నిజమే అట్టడుగున ఉన్న జాతి, వారిది. ఎన్నో చేశారు; పెద్దభవనాలు కట్టారు. ఈ భవనాన్ని ఎంత మంది హరిజన కూలీలు నిర్మించారో ? వారికి ఇండ్లు లేవు ; గుడిసెలు లేవు, పంటలు పండిస్తారు కాని వారికి తినడానికి తిండిలేదు, వస్త్రాలు నేస్తారు; వారికి పరిశుభ్రమైన వస్త్రాలు లేవు. తలకు నూనెఉండదు; ఒంటికి వస్త్రం ఉండదు. వారికై ఎంత ఖర్చుచేసినా ఫరవాలేదు. మరొక డిమాండులోనుంచి తీసిఅయినా ఈ డిమాండుకు మరికొంత డబ్బు కేటాయించాలని నేను చెప్పిన మూడు విష యాలను మనస్సులో ఉంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. లక్ష్మనాయుడు (నాగూరు) : అధ్యక్షా, శ్రీకాకుళంజిల్లా పార్వతీ పురం తాలూకా గుమ్మలక్ష్మీపురం ఏజన్సీ ఏరియాలో 100 కి 90 మంది గిరి జనులు పోడు వ్యవసాయమువల్ల జీవించుచున్నారు. ఇప్పుడు జోతాపుకోట పాడు గ్రామములో ల్యాండు కోలనైజేషను చేయబడుచున్నది. కాబట్టి పోడు

వ్యవసాయములు చేయరాదనీ, ఫారెస్టు డిపార్టుమెంటువారు అడవులు పూర్తిగా రిజర్వులు చేయుచున్నారు. ప్రస్తుతం అందరకు ల్యాండు కోలనైజేషన్‌లో ఇండ్లు కట్టియివ్వడము గవర్నమెంటువారికి అవకాశం యుండదు. గాన యీ ప్రజలకు తగు అభివృద్ధి కలిపించేవరకు ప్రస్తుతం యీ ప్రజలు చేయుచున్న పోడు వ్యవసాయములు 1, 2 సంవత్సరముల వరకు ఉండవలెనని కోరు చున్నాను.

ఇప్పుడున్న సొసైటీలోనుండి డబ్బున్న రైతులకుమాత్రం అప్పులు యిచ్చు చున్నారు. యీ పోడు రైతులకు అప్పులు యిచ్చుటలేదు. యీ ప్రజలకు తక్కావి అప్పులు యివ్వవలసిందని కోరుతున్నాను.

యీ ఏజన్సీ ప్రాంతములలో యుండిన చిన్నచిన్న గెడ్డలు తక్కువ ఖర్చుతో డాములు కట్టించిమెట్ట భూములు సాగుఅయే విధముగా చేయించ వలెననీ కోరుతున్నాను.

గెడ్డల వివరం : 1. గుమ్మడి గెడ్డ 2. మండ గెడ్డ 3. చీమలగుడ గెడ్డ 4. దుడ్డుకల్లు గెడ్డ 5 చెముడుగూడ గెడ్డ 6. తాటిగెల గెడ్డ 7. ఏగులవాడ గెడ్డ 8. సవరడంగు గెడ్డ 9. వత్తాడ గెడ్డ.

ఈ ఏజన్సీ ప్రాంతములు రోడ్లు వేయించవలెనని కోరుచున్నాను.

1. గుణద 2. కోసంగిబద్రీ 3. దుడ్డుకల్లు గ్రామాదులలో మంచినీరు నూతులు కావలసియున్నది.

ఏజన్సీ ప్రాంతములలో యుండిన స్కూలు పిల్లలకు తిండి, గుడ్డ లేక యున్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్నం భోజనం యిమ్మని కోరుతున్నాను.

ఆమిటుగ్రామంలో స్కూలు పిల్లలకు భోజన హాష్టలు యిమ్మని మెమో రాండములు యిచ్చియున్నాను. ఇంతవరకు శాంక్షను చేయించలేదు త్వరలో శాంక్షను చేయించవలెనని కోరుతున్నాను.

నా నియోజకవర్గం జయ్యమ్మవలస గ్రామంలో హైస్కూలు యిమ్మని మెమోరాండములు కలక్టరువారికి యిచ్చియున్నాను. జిల్లాబోర్డు 1957 సంవత్సరంలో చూస్తామన్నారు. ఇంతవరకు శాంక్షను కాలేదు. కాబట్టి త్వరలో యిమ్మని కోరుతున్నాను.

మా ఏజన్సీ ప్రాంతములు సుమారు 40, 50 గ్రామాదులకు దరిగా యుండిన యిరిడి గ్రామంలో పోష్టాఫీసు యిమ్మనీ మెమోరాండములు యిచ్చి యున్నాను. ఇంతవరకు శాంక్షను కాలేదు త్వరలో యిమ్మని కోరుతున్నాను.

ఏజన్సీ ప్రాంతములలో వైద్య సదుపాయం చేయించవలెనని కోరుతున్నాను.

గుమ్మలక్ష్మీపురం గ్రామంలో హైస్కూలు యిస్తామనీ యింతవరకు శాంక్షను చేయించలేదు. కాబట్టి త్వరలో యిమ్మనీ కోరుతున్నాను.

కురుపాం గ్రామంలో డాక్టరుగారు లేరు కాబట్టి డాక్టరుగారు వచ్చే ఏర్పాటు చేయించి కురుపాం ఆసుపత్రి పాడైపోవుచున్నది కాబట్టి బాగు చేయించమనీ కోరుతున్నాను.

కురుపాం, లక్ష్మీపురం గ్రామాలలో ఎలక్ట్రిసిటీ ఇస్తామని యింతవరకు శాంక్షను చేయించలేదు కాబట్టి త్వరలో యిమ్మని కోరుతున్నాను.

కురుపాం మేరంగి వగైరా గ్రామాదులలో యుండిన చెరువులు గండ్లు పడి వ్యవసాయమునకు అవకాశంలేదు. కాబట్టి త్వరలో బాగుచేయించమని కోరుతున్నాను.

రైతులకు యితర షాహుకార్లు తక్కువ రుణములు యిచ్చి వడ్డీలు పెరిగించి, రుణములక్రింద భూములు పుచ్చుకొనియున్నారు. తాలూకా తహశీలుదారు వారిచే దర్యాప్తు చేయించి, రైతులకు భూములు యిప్పించవలెనని కోరుతున్నాను.

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) : అధ్యక్షా, సాంఘికసంక్షేమమునకు సంబంధించిన డిమాండును ప్రతిపాదిస్తూ మంత్రిగారు ఒకచక్కని ప్రసంగం చేశారు. ఆర్థికశాఖామాత్యులు కొన్నిపద్యాలను చదివినట్లే ఈ మంత్రిగారు కూడా కొన్నిపద్యాలుచదివి సభ్యులహృదయాలను ఆకర్షించగలిగారు. రంజింప చేశారు అనడంకంటె ఆకర్షింపగలిగారు అంటేబాగుంటుంది. వారి ప్రసంగ ధోరణి దీనాలాపంమాదిరి ఉన్నది. వారు ఆ శాఖను నిర్వహిస్తూ ఇటువంటి ఉపన్యాసం చేయవలసివచ్చినది. ఇది నావ్యక్తిగత అభిప్రాయం - ఒక సోషలిస్టు, కన్సర్వేటివుల బందీలో ఉన్నట్లు అనిపించింది ఆ ఉపన్యాసం వింటుంటే. ఆవిషయంవారికే వదిలివేద్దాము.

శ్రీ డి. సంజీవయ్య : అదేమంచిది.

శ్రీ బి. అప్పారావు : హరిజన జనాభాకు ప్రాతినిధ్యంవహించి వారికి బాధ్యతవహించే అనేకమంది సమర్థులైన సభ్యులు ఈ చర్చలో పాల్గొనడం లేదంటే గమనించతగ్గవిషయం.

శ్రీ డి. సంజీవయ్య : పాల్గొనడంలేదని ఎట్లా చెప్పగలరు? ఇంకా వ్యవధిఉన్నది, చాలామంది మాట్లాడుతారు.

శ్రీ బి. అప్పారావు: మాట్లాడేవారు మాట్లాడుతారు. మాట్లాడనివారి సంగతి నేను చెబుతున్నాను. నావ్యక్తిగతభావాలను నేను చెప్పుకోవచ్చును. ఈ విషయం గమనించతగ్గదేకాని సునాయాసంగా త్రోసివేయ తగ్గదికాదు. హరిజనులవిషయమై మాట్లాడడానికి వారిప్రతినిధులున్నారు. నేను మాట్లాడడం సబబుగాఉండదు. కార్మిక, గిరిజనుల విషయం కొంచెం చెబుతాను, కాంగ్రెసు పార్టీ, ప్రభుత్వాన్ని పాలిస్తోంది. కాంగ్రెసు దేశంలో సామ్యవాద వ్యవస్థ నెలకొల్పాలని వాగ్దానంచేసినది. ఈ డిమాండును చూచినతరువాత కాంగ్రెసు వాదులము అనుకున్నవారు హృదయపరిశోధన చేసుకోవాలి, ఆలోచించుకోవాలి. ఈ పద్ధతులపైన మనం సామ్యవాద వ్యవస్థను నెలకొల్పగలమా, అనేవిషయాన్ని ఆలోచించుకోవాలి. కార్మికులను, రైతులను, వెనుకబడిన ప్రజలను అభ్యుదయానికి తీసుకురావాలంటే ఒకరి దయా దాక్షిణ్యాలమీద ఆధారపడి తీసుకురాలేము.

ఇక్కడ వర్ణవిషయములు ఎత్తుకోవటం అంతమంచిదికాదు. కాని శ్రమజీవులనేవారు ఈ వర్గానికి సంబంధించినవారని అందరికి తెలిసిందే. వాళ్ళ శ్రమచేతనే మనదేశములో ప్లానింగ్‌ను ముందుకు తీసుకుపోవలసివుందనే విషయం దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తే మనం ఎక్కడవున్నామో తేటతెల్లం కాకమానదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈ శ్రామిక జనాన్ని ఎల్లా రూల్ చేస్తూ వచ్చారో అదేపాలసీని నేడుకూడా అనుసరిస్తున్నారని చెప్పటానికి విచారంగా వుంది. లేబర్ ఉద్యోగస్తులుగా వచ్చేవారు శ్రామికులకు ఎంతవరకు help చేయాలనే విషయాన్ని కర్నూలులో గత బడ్జెటులో చెప్పాను. వారికి ఎంత క్రమశిక్షణ ఇచ్చినప్పటికి వారిలో జీర్ణించుకొన్న రక్తం ఈ శ్రామికుల కష్టాలు చూడటానికే ఉపయోగిస్తున్నది. ఈ శ్రామికజన అభ్యున్నతికి చట్టంలోనున్న రక్షణలు ఇవ్వడంలేదు. 'కంచియే చేను మేసిన కలదె దిక్కు' అనేవిధంగా ఈ చట్టాలన్నీ పరిణమిస్తున్నాయి. ఇదేవిషయాన్ని 2,3 బడ్జెటు సమావేశాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. ఇప్పుడు శ్రీరామమూర్తిగారు స్పష్టంగా చెప్పారు. బ్యాక్‌వర్డ్ క్లాస్‌ల విషయం ఆలోచించినా, హరిజనుల విషయం ఆలోచించినా, కార్మికుల విషయం ఆలోచించినా, ఆ శాఖలకు సంబంధించిన ఆఫీసులలో ఉద్యోగస్తులుగా అట్టివర్గాలలోనివారిని ప్రవేశపెడితే, వాళ్ళకు హృదయం వుండి, సరైన రక్షణలివ్వగలుగుతారు.

ఇక ఏజన్సీ సమస్యలు వున్నాయి, కొండజాతి సమస్యలు వున్నాయి. మనం ముందుకు పోదలచుకొంటే మనకు వున్న తూర్పుకనుమలలోని సంపదలను వుపయోగించుకోవాలని చెబుతున్నాను. కాఫీతోటల గురించి గున్నయ్యగారు అడిగిన ప్రశ్నకు తిమ్మారెడ్డిగారు సమాధానం చెప్పాడు. జయపురం సంస్థానములో ప్రతిరైతు ఇంటిముందు రెండు మూడు కాఫీచెట్లు వేసుకొంటే

ఎంతగా పెరుగుతున్నాయో, తూర్పుకనుమలంతా తిరిగిన నావంటివ్వాడికి తెలుసు. అనేక మెమోరాండములు ఇచ్చాను. కేంద్రానికి, రాష్ట్రప్రభుత్వానికి, సంయుక్త మద్రాసు రాష్ట్రంలోనుండగా ఇచ్చాను. కాఫీ తోటలే కాకుండా, రబ్బరుతోటలు పెరుగుతాయి. టేకు, నల్లమందు పెరుగుతాయి. చిన్న చిన్న విమర్శలు దృష్టిలో పెట్టుకోకుండా, ఒక డ్రాస్టిక్ స్టెప్‌గా తూర్పుకనుమలలోని సహజసంపదనేకాక అచ్చటుండే జలాధారాలను కూడాఉపయోగించుకోగల్గితే అనేక పరిశ్రమలు, రబ్బరు, కాఫీతోటలు పెంచగల్గుతాము. ఏజన్సీప్రాంతాలను ఉపయోగించుకొంటే చాలా లాభంవస్తుంది. వచ్చిన ఆదాయాన్ని కొండజాతులకు ఖర్చుపెట్టి, కొండప్రజలను దీనావస్థలనుండి బైటకు తీసుకురావటానికి వీలు వుంటుందనే విషయాన్ని గుర్తించాలి. ఇది బంగారంవంటి భూమి. కావలసినంత జలాధారం వుంది. అనేకవేల అడుగుల ఎత్తున వున్నభూమి. జీవనదులు పుట్టి ప్రవహిస్తున్న ప్రాంతమది. దానిని పూర్తిగా వినియోగించుకొంటే కొండప్రజల అభ్యున్నతికి కావలసిన కరెంటును ఉపయోగించుకోవటమేకాక, విశాఖపట్టణంనుండి బొంబాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు జలమార్గం ఏర్పడుతుంది. తద్వారా కొండప్రజల అభ్యున్నతి జరుగుతుంది. ప్రభుత్వానికి లాభము వస్తుంది. ఇంకోవిషయం మనవిచేస్తాను. మలయప్పన్‌గారితో తిరిగి అనేక సూచనలు ఆయనకు అందజేశాము. మలయప్పన్ కమిటి రిపోర్టును అమలు పర్చగల్గితే కొండప్రజలకు అనేక లాభాలు కల్గుతాయి. ఈ పభుత్వం దానిని దృష్టిలో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. ఏజన్సి ప్రాంతాలలోని కొన్నిరోడ్లు **take up** చేసినప్పుడు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు మూడడుగుల గాడిరోడ్డు వేయాలని నిర్ణయించినా, అనేక తారీఖులు దాటిపోతున్నాయి. కాని పని జరగటంలేదు. ఇంజనీర్లు ప్లానింగ్ శాఖవారు శ్రద్ధ తీసికోవటంలేదు. గవర్నరు త్రివేదిగారు ఆ రోడ్డును **open** చేస్తారని చెప్పినా, నేటివరకు **open** చేయకుండా కొన్నికారణాలు చెబుతూ ఇంజనీర్లు అట్టిపెడుతున్నారు. ఇల్లాంటి ఆలస్యం జరగకుండా, కేటాయించిన డబ్బుకు తగినపని త్వరగా జరగాలని ప్రభుత్వ తాఖీదుల ననుసరించి పనులు జరిగేటట్లు శ్రద్ధ తీసుకోవాలని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ ఉప్పల మల్సూర్ : అధ్యక్షా ! మాదిగ, మాల మొదలగు వెనుకబడిన జాతుల అభివృద్ధికొరకు ఈ డిమాండును ప్రవేశపెడుతూ మంత్రిగారు దీర్ఘమైన ఉపన్యాసం చేశారు. వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు, చెప్పిన విషయాలు కొన్ని సబబుగా వున్నప్పటికి, కాగితాలమీద వ్రాసిన చట్టములను ఆచరణలో పెట్టటంమాత్రం జరగటంలేదు. ఈనాడు మనదేశంలో మాల, మాదిగ మొదలైన వెనుకబడినవారు ఎక్కువసంఖ్యలో వున్నారు. వారి అభివృద్ధికొరకు కేటాయించిన డబ్బు సద్వినియోగంచేసి వారికి కావలసిన

అవసరాలు తీర్చగల్గుతున్నారా ? లేదా అనిచూస్తే, వారిపేరున కేటాయించిన డబ్బు సక్రమమైన పద్ధతిలో వినియోగించటము లేదని, వారి అవసరాలు తీర్చ టానికి ఉపయోగించటంలేదని తెలుస్తోంది. దీనికి అనేక ఉదాహరణలు వున్నవి. కాని చెప్పటానికి సమయంమాత్రం లేదు. ముక్తసరిగా కొన్ని విషయాలు మాత్రం మనవిచేస్తాను.

ఇండ్ల జాగాలకొరకు, వారి ఆరోగ్యంకొరకు, మంచినీటి బావులకొరకు వారి విద్యాభివృద్ధికొరకు వారికి ప్రత్యేకంగా కొంతడబ్బు కేటాయించబడింది. ఇండ్లజాగాల విషయం చూచినపుడు వారికి ఏమాత్రం అందుబాటులో లేని సమస్యలు తయారైనవి. పల్లెగ్రామాలలో వున్న ప్రజలు, ప్రభుత్వ ఆఫీసర్ల చుట్టు కలెక్టరు ఆఫీసుచుట్టు ఎన్నిసార్లు తిరిగినా, ఎన్నిసార్లు మొత్తుకొన్నప్ప టికి ఆఫీసర్ల నిర్లక్ష్యభావంవల్ల, అధికారవర్గాల నిర్లక్ష్యవైఖరివల్ల వీరికి ఏమి ప్రయోజనం కల్గటంలేదు. ౫, ౬ సంవత్సరాల క్రితం సూర్యాపేట తాలూ కాలో నా అనుభవం చెబుతాను. హరిజనుల ఇండ్లస్థలంకొరకు, బావులకొరకు, ఆఫీసర్లచుట్టు తిరిగాము. కాని మాపని సక్రమంగా నిర్వహించుకోలేక పోయాము. ఈ సమస్యలు తీర్చాలని చెప్పుకొనేవాళ్ళమేకాని, పనులు చేసే అధికారం మాకులేదు. ఆ పనులు మేము చేయలేము కాబట్టి చేయమని ఇక్కడ చెప్పదలచుకొన్నాను.

సూర్యాపేట తాలూకాలో దాదాపు నూరుగ్రామాలనుండి ఇళ్ళవసతులు కావాలని దరఖాస్తులు పెట్టుకున్నారు, ఆ దరఖాస్తులు పంపించి యిప్పటికి ఆరు సం. లు అయినప్పటికినీ, యిప్పటివరకు అవి pending గానే ఉన్నవి అంటే, దీనికి కారణము ఏమిటి ? డబ్బు లేకపోవడము ఒకటే కారణమని మంత్రిగారి ఉపన్యాసములో చెబుతూ అన్నీ బాగానే ఉన్నవి, వారికి కూడ అనేక సౌక ర్యాలు కలుగ చేయవలసియున్నది. కాని అది వెంటనే చేయలేకపోతున్నాము. దానికి కారణము డబ్బులేని కారణమేనని అన్నారు. డబ్బు లేనటువంటి కార ణమేగనుక అయితే, డబ్బు లేకుండ ఏమేమి తప్పుచేశామో, ఎక్కడెక్కడ డబ్బు ఖర్చుచేయలేదో అదిఅంతా ముందు చర్చించుకోవలసిన సమస్యగా ఉన్నది. అలాంటి ముఖ్యమైన సమస్యను వదిలిపెట్టి, ఎవరైతే యిళ్ళ వసతులు కావా లని కోరుతున్నారో వారిమీదనే పన్నువేసి, ఆ వసూలు చేసిన సొమ్మును యింకొక దానికి వినియోగిస్తున్నారు. అందువల్ల యిందుకొరకు ఉపయోగించ డములేదని చెప్పడము తప్పుకాదు. ఈ విధముగ నూరు గ్రామాలవారు దర ఖాస్తులు ఎప్పుడో అయిదు సంవత్సరముల క్రితము పెట్టుకుంటే, అవి యిప్పటి వరకు pending గా వుంచడము శోచనీయము. అయితే నలభై గ్రామాలనుంచి వచ్చిన దరఖాస్తులు dispose of చేశారు. Dispose of చేసిన వారిపేర్లు అన్నీ ఉదహరిస్తూ ఒక మెమోరాండము మంత్రిగారికి అందజేశాము. నలభై

గ్రామాలవారికి భూములు యిచ్చామని చెప్పారేగాని, అవి వాస్తవముగ 25 గ్రామాలే, మిగతా గ్రామాలకు యివ్వనే లేదు. దానికి కారణము ఏమిటని మేము అడిగితే, ఆ భూమికలవారు ఏదో దావా తీసుకుని వచ్చారు. ఆ విషయము మేము పరిశీలించలేకుండ ఉన్నామని, డిపార్టుమెంటువారు మాకేమి సూచనలు పంపలేదని చెబుతున్నారు. ఇప్పటికికూడ ఆ కేసులు అన్నీ అట్లాగే ఉన్నవి. మిగత 57 గ్రామాల విషయములోనైనా, ఆ దరఖాస్తులు కలెక్టర్లకైనా పంపలేదు. అవి యిదివరకే పంపించి ఉన్నట్లయితే, అవి ఏనాడో dispose of అయిఉండేవి. ఉదహారణకు యిలాంటివి కొన్ని గ్రామాలపేర్లు చెబుతున్నాను. అవి ఎన్నో యిబ్బందులకు గురి అయినటువంటి గ్రామాలు. అందులోనివి ముఖ్యంగా చెప్పదగినవి భక్తులపురం, చిన్నవలె, పోలేనిగూడెం, ఆత్మకూరు, కరివిరాల, చీవల, యింకాయిలాంటివిఎన్నోఉన్నవి. ఈ గ్రామాలలోహరిజన కుటుంబాలు ఏవిధముగ కష్టబడుతున్నారని అంటే,ఒక్కొక్కచోట మేము వెళ్ళిచూడగా, అయిదు, ఆరు చతురపు గజములుగల స్థలములలో రెండేసి, మూడేసి కుటుంబములు చిన్నచిన్న యిళ్ళు వేసుకుని కాపురము ఉంటున్నారు. ఏకుటుంబానికైనా ఒకటిరెండు పశువులుంటాయి. పెంటపోగు పోసుకునేందుకు అయినా రెండుగజముల స్థలముఉండాలిగదా. అలాంటిపరిస్థితులలో అంతచిన్న స్థలములలో జీవితముగడపవలెనంటే, ఎంతకిక్కిరిసి ఉంటూ యిబ్బందులు పడుతూ జీవితముగడుపుతున్నారో గుర్తించాలి. అలాంటివారికి సాంఘికాభివృద్ధి, కలుగజేస్తున్నామనిగాని, వారికి విద్యచెప్పిస్తున్నామనిగాని, లేకపోతే వారిని అన్నివిధాల ముందుకుతెస్తున్నామని చెప్పుకోటానికిగాని యిప్పుడు యీ మంత్రివర్గానికి అర్హత ఎక్కడఉన్నది? ఇదిగాక వారికి గ్రామాలలో మంచినీటి బావులులేవు ఊరకనే అస్పృశ్యతా నివారణఅని ప్రభుత్వము చెప్పుకోవడము, డబ్బుఖర్చుచేస్తున్నామని ఉపన్యాసాలు చేయడముమట్టుకు కనబడుతున్నది. నిజానికి అక్కడ గ్రామాలకుపోయిచూస్తే ఎక్కడున్నవారు అక్కడే. హరిజనులకు గ్రామాలలో యితరకులాలు ఉపయోగించుకునే మంచి నీటి బావులలోనుంచి మంచినీరు తెచ్చుకోనివ్వడము లేదు. ప్రభుత్వము కేటాయిస్తున్న సొమ్ము ఊరకనే గ్రామాలలో ప్రచారము కొరకుమాత్రమే సరిపోతున్నది. ఇదిఅంతా నిరుపయోగమనే చెప్పవచ్చును. ఇంత ప్రచారము చేసినను అస్పృశ్యత అనేది పోలేదు. గ్రామాలలో బావులదగ్గర బోర్డులు మాత్రము కట్టించారు. ఏమనిఅంటే "బావిలోనినీరు జాతిభేదము లేకుండ అందరుతోడుకుని ఉపయోగించుకోవచ్చు. ఎవరైన దీనిని వ్యతిరేకిస్తే, శిక్ష వేస్తాము, ఆరునెలల శిక్ష, లేకపోతే నూరురూపాలనుంచి వెయ్యిరూపాయల వరకు జరిమానా వేస్తాము" అని బోర్డులు మాత్రము ఉన్నవి. అంతమాత్రము చేత గ్రామాలలోఉన్న పెత్తనందార్లుగాని, అధికారతత్వం వున్నవారుగాని యీ హరిజనులను ఆ బావులలోనినీరును తోడుకుపోనిచ్చేస్థిలో ఉన్నారా?

అదేమిలేదని మంత్రివర్గమే ఒప్పుకున్నారు. ఈమాత్రపుపని సాధించలేనప్పుడు లక్షలు, కోట్లు ఖర్చుచేయడములో ఏమిన్యాయము ఉన్నది ? అదిన్యాయము కాదు. ఈవిషయములో ప్రభుత్వము తీవ్రంగా ఆలోచించవలసియున్నది. ఇందుకు నేను ఒకసూచనచేస్తున్నాను. దానికి కొంత staff ను special గా కేటాయించాలి. అయితే ఎటువంటివారిని కేటాయించాలి !

శ్రీ డి. సంజీవయ్య : ఆవిధముగచేస్తే, అస్పృశ్యత నివారింపబడుతుందనేటటువంటి హామీయివ్వగలరా ?

శ్రీ ఉప్పల మల్సూర్ : అలాంటి హామీ యివ్వటానికి ఎవరిని కేటాయించాలి, ఏ జాతులవారిని కేటాయించాలి ? ఎవరిని కేటాయిస్తే ఆ బావులలోని నీరు తోడుకుపోగల పరిస్థితికి ప్రయత్నిస్తారు ? ఆ staff ఎక్కడినుంచి వస్తుందని అంటే, మా సోదరసభ్యులు ఎవరిని ఉంచితే మంచిదో చెప్పారు.

శ్రీ డి. సంజీవయ్య : చట్టముల వల్ల staff వల్ల అస్పృశ్యతా నివారణ జరగదు. హృదయ పరివర్తన రావాలి.

శ్రీ ఉప్పల మల్సూర్ : హృదయ పరివర్తనము రావాలంటే, అది ఎట్లా వస్తుందో మంత్రిగారికే తెలుసు. దానిని నేను వివరముగ చెప్పలేను. ఈపనులు జరగాలంటే నేను ఒక ఉదాహారణ చెబుతున్నాను. నల్లగొండ జిల్లాలో ఉన్న ఆరువందల గ్రామాలలోను జనసంఖ్య ఎక్కువగా ఉన్నది. వారికి ప్రభుత్వము ఏలాంటి అభివృద్ధికార్యక్రమాలు యింతవరకు జరపలేదు. అదేవిధముగ మంచి నీటి బావుల విషయము వచ్చినప్పుడు కొన్ని గ్రామాలు చెప్పవలసివస్తున్నది. తుంగదుర్తి, చీదల, అన్నవరం అనే గ్రామాలలో మంచినీటి బావులు లేనేలేవు. ఆ గ్రామ హరిజనులు మంచినీళ్లు పొలములలో ఉన్న బావిలో నుంచి తెచ్చుకోవాలి. అదిగూడ చేదుడుబావి కాదు, దిగుడుబావి. అందులోనే బట్టలు ఉతుకుతూ ఉంటారు. అలాంటి బావిలోని నీరు త్రాగడమంటే అది ఎంతటి అనారోగ్యమో. గుర్తించాలి.

శ్రీ డి. సంజీవయ్య : అందులో బట్టలు ఉతకవద్దని గౌరవ సభ్యులు సలహా యివ్వవచ్చు. అందులో బట్టలు ఉతికితే, ఆ నీరు త్రాగితే, అట అనారోగ్యము కలుగజేస్తుందని చెప్పవచ్చుగదా !

శ్రీ ఉప్పల మల్సూర్ : ఆ బావిలోనుంచి నీరు పొలాలకు ఉపయోగిస్తూన్నారు. అది హరిజనుల బావి కాదు. అది రైతులది. ప్రభుత్వము కూడ తీసుకునే స్థితిలో లేదు. రైతుల భూమిలో ఉన్న ఆ బావిని మరమ్మతు చేయటానికి గాని, మరొకవిధముగ అభివృద్ధిచేయటానికి గాని వీలులేదు. ఒక సిద్ధాంతి

ఒక పద్యము వ్రాశాడు. ఏమని అంటే "హరిజనులంటే, మాలమాదిగలంటే; ఆడినమాట తప్పినవారందరు మాలమాదిగలు" అని అన్నాడు. దానివల్ల ఆడిన మాట తప్పినవారు అందరు మాలమాదిగలు అయిపోయారు అన్నమాట.

శ్రీ టి. వి. రాఘవులు (కొవ్వూరు - రిజర్వుడు) : On a point of order Sir, గౌరవ సభ్యులు "ఆడినమాట తప్పినవారంతా మాలమాదిగలు" అని అంటున్నారు. హరిజనుల హృదయాలకు చాల బాధకలిగించే విషయము. ఇది పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధము గనుక, దీనిని వారిచేత withdraw చేయించవలసిందని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : ఎవరో చెప్పినమాట వారు చెబుతున్నారు, Therefore I donot think it is unparliamentary.

శ్రీ ఉప్పల మల్సూర్ : ఎవరో వ్రాసిన మాటలు నేను చెబుతున్నాను గాని, నేను మాత్రము అనడంలేదు.

Sri T. V. Raghavulu: In as much as what hon. Member has said would wound the feelings of a section of the people in the country, it is quite derogatory and contrary to the Parliamentary principles and Parliamentary traditions. I therefore request the Chair to rule it out.

Mr. Chairman: I am sorry, I cannot agree with the hon. Member.

శ్రీ ఉప్పల మల్సూర్ : మాటతప్పిన వారంతా మాలమాదిగలని కాదు. మాట తప్పకుండానే వారు వెనుకబడి పోయారు.

శ్రీ డి. సంజీవయ్య : కులమువల్ల మాలమాదిగలు అనికాదు. మాట ఎవరైతే తప్పుతారో, అటువంటి వారినే మాలమాదిగలుగా పరిగణిస్తారు అని అందులోని అర్థము కనుక కులముచేతకాదు.

శ్రీ ఉప్పల మల్సూర్ : దాని అర్థము అక్కడికే వస్తుంది. మాట తప్పిన వారంతా మాలమాదిగల క్రిందకే వస్తారని.

శ్రీ డి. సంజీవయ్య : ఎప్పటికీకాదు. ఆ విధముగా కానేకాదు. ఒక్కటే సంగతి చెబుతున్నాను. "కులమువల్లకాదు. మనుజుని గుణమువల్ల, ప్రవర్తన వల్ల, నిజాయితీ నీతివల్ల" అని గుర్తించాలి.

శ్రీ ఉప్పల మల్సూర్ : అంటే యిప్పుడు ఉన్న మాలమాదిగలంతా అటువంటివారనే దానికి అర్థము వస్తూఉన్నది. అట్లాకాదని మంత్రిగారు చెబుతున్నారు గనుక దీనికి నాకేమీ ఆక్షేపణలేదు.

స్పీకర్ గారు టైము అయిపోయిందని అంటున్నారు గనుక యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. సుదర్శనరావు (పాలవంచ) : అధ్యక్షా, మంత్రిగారు తమ demand ను ప్రతిపాదిస్తూ చాల చక్కని ఉపన్యాసం చేశారు. వారి demandsను నేను పూర్తిగా బలపరుస్తూ కొన్నివిషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. పాలవంచ నియోజకవర్గం చాల వెనుకబడ్డ ప్రాంతము. తెలంగాణాలో చాల వెనుకబడ్డ నియోజకవర్గాలలో అది ఒకటి. అక్కడ ఎక్కువగా కోయలు ఉంటారు. దానిని Agency ప్రాంతంలో కలపడానికి వీలుంటుందేమో మంత్రిగారిని పరిశీలించవలసిందని కోరుతున్నాను. ఇందాక మంత్రిగారు qualifications, disqualifications విషయం శెలవిచ్చారు. ఆ qualifications, disqualifications area ను బట్టి ఉన్నాయని అనుకొంటాను. కొండప్రాంతం వాళ్ళుగా ఉండడం, ఆ area backward గా ఉండడం, ఈ రెండు అర్హతలు కావాలన్నారు. ఈ రెండు qualifications ఆ ప్రాంతంలో ఉన్నాయి. కాబట్టి దానిని పరిశీలించమని కోరుతున్నాను.

త్రాగడానికి నీరు ఉండాలి. పంట పండించటానికి నీరు అనేసమస్య తరువాత వస్తుంది. ముందు బ్రతుకవలెను. బ్రతికిన తరువాత ఆహారంకావాలి అని చెప్పారు. నేను అదేవిషయం చెపుతున్నాను. నా నియోజకవర్గంలో ఎన్నో కోయప్రాంతాలలో 6, 8 మైళ్ళవరకు వెళ్ళి మంచినీళ్ళు తెచ్చుకొని త్రాగవలసినటువంటి పరిస్థితి ఉన్నది. ఇటువంటి పరిస్థితి ఉంటే మన ప్రజాస్వామ్యం, మన Socialistic pattern of society ఎక్కడ నిలుస్తుందో ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఆ విషయాన్ని గమనించ వలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను.

Labour Wages విషయంలో ఒక నిర్దుష్టమైన విధానం ప్రభుత్వానికి ఉండాలని నేను అనుకుంటున్నాను. మద్రాసులో పని చేసేటటువంటి Worker కు ఒక రకమైన జీతం, Bombay లో అదే పనిచేసేటటువంటి Worker కు కనీస జీతం ఇంకొరకంగా, నాగపుర్ లో మరో విధంగా, Hyderabad లో ఇంకో విధంగా ఉంటూ వస్తున్నది. నేను బట్టలమిల్లుల కార్మికులగురించి చెబుతున్నాను. మద్రాసులో బట్టలమిల్లులో కనీస జీతం 28 రూపాయలు ఉన్నది. Bombay లో 28 రూపాయలు ఉన్నది. హైదరాబాదు రు. 22-9-0 లో ఎంతో ఉంటుంది. ఈ విధంగా ఉంటే ప్రభుత్వానికి ఒక నిర్దుష్టమైన విధానం లేదా అనిపిస్తుంది. Wage boards వేశారు. Wage boards ఈ విషయాన్ని పరిశీలించాయనే అనుకొంటాను. ఆ విషయంలో త్వరలో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోక పోయివస్తై తే ఆందోళనకు కారణం అవుతుంది. కనీసవేతనాల విషయంలోనే ఇంతపెద్ద

మార్పులు ఉన్నట్లయితే, ఇంక తక్కిన Wages semi-skilled, skilled labourers విషయంలో ఇంకా వ్యత్యాసాలు వచ్చి చాల కష్టాలకు కారణం అవుతుంది. కాబట్టి ఈ విషయాలు పరిశీలించాలి. కనీస వేతనాల విషయంలో ప్రభుత్వం అంగీకరించిన కొన్ని definite principles ఉన్నాయి. వాటన్నింటికి వెంటనే wage committee యొక్క నిర్ణయాలు తీసుకొని, బట్టలమిల్లుల కార్మికులకు, paper మిల్లు కార్మికులకు Iron and Steel కార్మికులకు, Sugar factory లో ఉండే కార్మికులకు ఇంకా తదితర ఫాక్టరీలలో ఉండే కార్మికులందరికీ adjacent provinces అయిన మద్రాసు, బొంబాయి, నాగపూరులలో ఉండేటటువంటి కనీసజీతాలుఅయినా ఉండేటట్లు చూడవలసిన అవసరం ఉన్నది. లేకపోయినట్లయితే కార్మికులలో ఆందోళనకొరకై బీజాలునాటి, వాటికి కొంత ఎరువువేసిన వాళ్ళం అవుతామేమోనని నేను అనుమానపడుతున్నాను.

ఇక Dearness allowance ను గురించికూడా చెపుతాను. మనం దీనిని cost of living index allowance అనికూడా అంటూఉంటాము. Cost of living index విషయంలో తెలంగాణాగురించి ఒక్కవిషయం చెపుతాను. Bombay, Madras ఇంకా ఇతరప్రాంతాలలో 1939 వ సం॥రంను basic year గా తీసుకొని దానిని 100 గా భావించి, develop చేసి దాని neutralisation తీసుకొని Dearness allowance ఇస్తున్నారు. తెలంగాణాలో 1944 లేక 45 ను basic year గా తీసుకొని దానిని100గా భావించి దాని neutralisation పై లెఖ్ఖలు వేస్తున్నారు. దానిలోకూడా వాళ్ళకు ఇవ్వవలసినంత ఇవ్వకచాలతక్కువగా ఇస్తున్నారు. ఆవిధంగా workersకు dearness allowance చాల తక్కువగా ఉంటోంది. Employer కు ఇచ్చేటటువంటి శక్తి సామర్థ్యాలు ఉన్నవా లేవా అనే ఆలోచించాలి. Paying capacity లేనందువల్ల కార్మికులకు తీరనినష్టం కలుగుతున్నది. ఈ విషయాన్ని మనం పరిశీలించాలి. Industrial గా develop అయినటువంటి బొంబాయి తదితర ప్రాంతాలు ఎట్లా ఉన్నాయో గమనించి, cost of living index, allowance, basic wages మొదలైనవాటిని సక్రమమైన పద్ధతిలో పెట్టి ఒక scientific method లో ఉంచకపోయినట్లయితే గడియ గడియకు agi-tations రావడం, అనవసరమైన సమ్మెలకు, lock outs కు దారితీయడం, ఉద్రేకానికి కారణం అవడం, law and order effect కావడం మొదలైన వాటన్నింటికి కారణభూతం అవుతాయి. కాబట్టి scientific గా wage fixation, dearness allowance fixation జరిగితే, minimum basic wage విషయంలోను, dearness allowance విషయంలోను, neutralization percentage fix అయినట్లయితే చాల బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

పారిశ్రామిక వేత్తలు meterial కు, machines కు ఇస్తున్న ప్రాధాన్యత కార్మికులకు ఇస్తున్నట్లు కనబడడంలేదు. Material తక్కువైనప్పుడు చాల ఆందోళన జరుగుతుంది. Industrialist చాల బాధపడతాడు. ప్రభుత్వం దగ్గరకు పరుగెత్తుతాడు. నానా హంగామా జరిపి చివరకు material సమకూర్చుకొంటాడు. అది చాల అవసరం. అటువంటి శ్రద్ధకూడా కావాలి. Machines విషయంలో కూడా ఇటువంటి శ్రద్ధే అవసరం. కాని material కు machine కు ఎంత ప్రాధాన్యంఇస్తున్నారో అంత ప్రాధాన్యత ఆ పరిశ్రమలలో పనిచేసేటటువంటి కార్మికులకు కూడా ఇవ్వాల్సినటువంటి అవసరం ఉన్నది. కార్మికుల యొక్క హక్కులు సక్రమంగా రక్షింపబడేటట్లు వాళ్ళకు treatment సక్రమంగా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత మనపై ఉన్నది. Industry లో management కు labour కు relations సక్రమంగా ఉండడానికి అవి improve కావడానికి వాళ్లు Tripartite committee meetings లో కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు కూర్చుని మాట్లాడుకొంటూ ఉంటారు. ఆ విధంగా strained relations లేకుండా ఉండటం కోసం relations అభివృద్ధి కావడంకోసం Provincial leaders Tripartite Meeting ను ఒకటి పిలవడం ఉచితమేమో మంత్రిగారిని పరిశీలించవలసిందిగాకోరుతున్నాను.

దేశంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నదని Employment Exchanges లోని వివరాలు చూస్తే మనకు తెలుస్తుంది. నిరుద్యోగుల సంఖ్య చాల ఎక్కువగా ఉన్నది. నిరుద్యోగతను దూరం చేయడానికి మనం పూనుకోవలసి ఉన్నది. దానికోసం Cottage Industries ను develop చేయడమో లేక ఇప్పుడు ఏ industries నైతే develop చేస్తున్నామో ఆ industries యొక్క managements వారు rationalization పేరుతోటో, లేక ఇంక వేరే పేర్లతోటో కార్మికుల సంఖ్య తగ్గించకుండా ఉండేటట్లు, ఉద్యోగ అవకాశం పెరిగేటట్లు చూడవలసిన అవసరం ఉన్నది. దీని విషయమైకూడా మంత్రి వర్యులు చర్య తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

కొన్ని factories లో Management వారు స్థానిక కార్మికులను వదలిపెట్టి ఎక్కడనుంచో కొంతమందిని తీసుకువస్తున్నారు. Technical Persons ఒక Engineer నో, లేక బాగా సమర్థుడైనటువంటి expert నో ఎక్కడనుంచి అయినా తీసుకొచ్చి వారి సలహాలు పాటించి Industry యొక్క అభివృద్ధి కొరకు పూనుకోవడం చాలమంచిది. అది అవసరం కూడా. కాని సాధారణమైన manual labour కొరకు కూడా స్థానిక వ్యక్తులు పనికిరాకుండా పోయి ఇతర ప్రాంతాలనుంచి కార్మికులను తీసుకురావడం అనేది Trade Union బలహీన పడడానికి కారణం అవుతుంది. వారుకూడా భారతదేశంలోని పౌరులే. వారికి కూడా ఉద్యోగం ఇవ్వవలసిన బాధ్యత మనపైఉన్నది. కాని స్థానికంగా ఉన్నటు

వంటి ప్రజలు ఉద్యోగం లేక నానా అవస్థలు పడుతూఉన్నప్పుడు ఇతర ప్రాంతాలనుంచి తీసుకొచ్చినట్లయితే differences వచ్చి Trade Union Moment, weaken అయిపోయి particular section of labour పూర్తిగా Management చేతులలోకి వచ్చి అటుతరువాత Unions organise చేయడంలో నిరోధకంగా కూడా ఏర్పడవచ్చు. కాబట్టి ఈ విషయాలన్ని గమనించవలసి యున్నది.

Shops and Establishments Act ఏ ఏ ప్రాంతాలకు వర్తిస్తుందో ఏ ఏ Establishments కు వర్తిస్తున్నదో అక్కడ ఈ Minimum Wages Act ను అనువర్తింపచేయవలసిందని I. N. T. U. C. వాళ్లు తదితర Trade Union కార్మిక నాయకులు అంతా కూడా కోరుతున్నారు. ఈ విషయం కూడా చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిందని నేను మంత్రివర్యులను కోరుతున్నాను. ఇంతకు పూర్వం నేను మంత్రిగారిని కలుసుకొని ఈ విషయమై చర్చించిఉంటిని. వారు చాల సానుభూతిని ప్రదర్శించినారు. ఈ విషయాలను పరిశీలించి త్వరలోనే Shops and Establishment Act ఏ ఏ ప్రాంతాలకు వర్తిస్తున్నదో, ఏ Establishment కు వర్తిస్తున్నదో ఆ Establishments కు 'Minimum Wages Act ను అనువర్తింపచేయాలని నేను ప్రార్థిస్తున్నాను.

Shops and Establishmens Act అనువర్తింపచేసే ప్రాంతాలలో వేల మంది గుమాస్తాలు, తదితరులు ఏ మాత్రం security of service లేకుండా, reasonable scales లేకుండా, Minimum Wage లేకుండా కేవలం యజమానుల దయాదాక్షిణ్యాలమీదనే ఆధారపడి ఉంటున్నారు. కాబట్టి ఈ విషయాలన్నీ గమనించి, తగు శ్రద్ధ తీసుకోవలసిందని వారిని ప్రార్థిస్తూ, వారి demands ను బలపరుస్తూ, ఈ అవకాశం ఇచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, విరమిస్తున్నాను.

* శ్రీ కె. రాజమల్లు (సిరిపూరు - జనరల్) : అధ్యక్షా, ఇంతకుముందు మిత్రుడు రాజలింగంగారు మాట్లాడుతూ ముఖ్యమైన labour port folio హృదయంగల Minister గారి చేతిలోనికి వచ్చినందుకు సంతోషించినట్లుగా చెప్పారు. వారికి ఎంత హృదయం ఉన్నదో ముందుముందు రాబోయేటటు వంటి labour legislation ద్వారా తెలుస్తుంది. ఇప్పుడు ప్రవేశపెట్టిన demands ను నేను బలపరచుటలేదు. Labour విషయంలో ఇప్పుడున్న Government policy నికరమైన policy కాదు. అది loose policy, weak policy. ఉదహరణకు కొన్ని విషయాలు మీముందు పెడతాను.Labour Departmentకు ఖర్చుపెడుతున్న డబ్బు ఏవిధంగా వృథాఅయిపోతున్నదీ దీనివల్ల స్పష్టం అవుతుంది. 1953 లో wage boards ను Canstitute చేశారు. 1956 వ

సంవత్సరం వరకు వాటిమీద చర్యతీసుకోబడలేదు. వాళ్ళు reports submit చేసినప్పటికి వాటిమీద Government decision రాలేదు. అయినప్పటికి ఆ reports అవకతవకగా ఉన్నాయని ప్రభుత్వం మళ్ళీ Two Men Wage Committee అని efficient persons తో ఒక కమిటీని constitute చేశారు.

శ్రీ డి. సంజీవయ్య : Wage boards వచ్చిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని basic wage రు. 1-12-0 I. G., dearness allowance రు. 1-12-0 I. G. అని announce చేశారు. మిగతా establishments లోను, Public Sector లోను కూడా వారు ఆవిధంగా అవలంబించాలని కోరినారు.

శ్రీ కె. రాజమల్లు : ఈ 13 industries ను గురించి Judicial experts, labour experts అయిన దేశపాండే, హనుమంతరావులు గల కమిటీ (2 men committee) శిఫార్సు చేసింది. ఆ కమిటీ report ప్రభుత్వానికి అందినతరువాత ఒక decision తీసుకోడానికి రెండు, మూడు వారాలకంటే ఎక్కువ time తీసుకోదు అని అప్పటి ముఖ్యమంత్రిగారు, లేబరు మంత్రిగారుకూడా వాగ్దానం చేశారు. కాని ఇంతవరకూ decision తీసుకోలేదు. ఎందుకు decision తీసుకో లేదో ఇప్పుడు మంత్రిగారు తెలియజేయాలి.

రెండవ విషయం. functioning of Labour Department గురించి Labour Commissioner చాలా మంచివాడని వింటున్నాము. ఇంతకుముందు మేనేజిమెంటువారికీ, కార్మికులకూ మధ్య ఏదైనా disputes వచ్చేటట్లుగా వుంటే అట్టి disputes రాకుండా చేయుటకు ముందుగానే ప్రయత్నము చేసే వారు. Strike notice యిచ్చేటప్పటికి, మేనేజిమెంటువారి తరఫున పొరపాటు లున్నా, కార్మికులలో పొరబాటులున్నా ముందుగానే సరిదిద్దడానికి పూనుకొనే వారు. కాని ఇప్పుడు అటువంటి ఏర్పాట్లు లేబరు డిపార్టుమెంటు ద్వారా జరగడంలేదు.

ఇప్పటి లేబరు కమీషనరు సాధారణంగా ఆఫీసులోనే ఉండడని తెలుస్తు న్నది. దీనినిబట్టి labour deparment సరైన పద్ధతిలో నడవడంలేదు. కార్మికుల విషయం చూసేటట్లు చేయాలి. ఎప్పుడైనా strike notices యిస్తే, కార్మికులలో ఏమైన అవకతవకలుంటే సరిదిద్దడానికి ఈ లేబరు డిపార్టుమెంటు పూనుకోవా లని నేను సలహా ఇస్తున్నాను.

Industrial Relations Act విషయం చెబుతాను. కార్మికులకు, employees కూ మధ్య ఎటువంటి స్నేహసంబంధాలుండాలి, అనేదానినిగురించి మనకు legislation లేదు. బెంగాలు, బీహార్, బొంబాయి మొదలయిన రాష్ట్రా లలో Industrial Relations Act ఉన్నది. మద్రాసులో కొత్తగా వచ్చిన labour minister గారు కూడా ఇటువంటి లెజిస్లేషన్ తీసుకురావడానికి ప్రయ

త్నిస్తున్నామని చెప్పారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంతవరకూ కార్మికులకూ ఉద్యోగులకూ మధ్య ఫలాన విధమైన స్నేహసంబంధాలు ఉండాలి అనే ఖచ్చితమైన పాలసీ లేదు. మంత్రిగారు ఎటువంటి legislation తీసుకురాబోతున్నారో తెలియజేయాలి.

Labour disputes కు సంబంధించిన cases హైకోర్టులోనూ, Supreme Court లోనూ ఎన్నో ఉన్నాయి. అవి త్వరగా పరిష్కారం కాకపోవడమువలన కార్మికులకు చాలా కష్టం కలుగుతున్నది. మేనేజిమెంటువారు ఎంత డబ్బైనా ఖర్చుపెట్టి High Courts లో writ petitions వేయగలరు. కార్మికులదగ్గర డబ్బులేదు. ఖర్చుచేయలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి వారినిగురించి ఏదైనా లెజిస్లేషన్ తీసుకురావాలని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. Tribunal award publish అయిన తరువాత ఆ award ను immediate గా implement చేయాలి. ఆ తరువాత ఎవరికైనా అభ్యంతరం వుంటే వారు మళ్లా హైకోర్టుకో, సుప్రీం కోర్టుకో appeal చేసుకోవచ్చు. Local experts తో ఒక కమిటీని constitute చేసి ఇటువంటి disputes అక్కడనే settle అయ్యేటట్లు ఏర్పాటు చేయడానికి ఒక లెజిస్లేషన్ తీసుకురావాలి.

1953 వ సంవత్సరంలో సింగరేణి కాలరీస్, కొత్తగూడెంలో strike జరిగింది. బెల్లంపల్లిలో కూడ strike జరిగింది. బెల్లంపల్లిలో ఏ grounds మీద strike జరిగిందో అదే grounds మీద కొత్తగూడెంలో కూడ strike జరిగింది. 1953 లో కొత్తగూడెం కార్మికులకు బోనస్ ఇచ్చారు. అదే grounds మీద strike చేసిన బెల్లంపల్లి కార్మికులకు bonus ఇవ్వడానికి నిరాకరించారు. కాని, బెల్లంపల్లి strike illegal గా చేశారు, కొత్తగూడెంవారు legal గా చేశారు. కారణాలుమాత్రం రెంటికీ ఒకటే. ఏమీ తేడాలేదు. దానివిషయమై ఇదివరకు representation చేయడంజరిగింది. అప్పుడు ఉన్న మంత్రిగారు దానిని వాయిదా వేశారు.

శ్రీ డి. సంజీవయ్య : గనులలోని కార్మికుల సంక్షేమం కేంద్రప్రభుత్వం వారు చూస్తారు.

శ్రీ కె. రాజమల్లు : కార్మిక మంత్రి కాబట్టి వారిదృష్టికి తీసుకువస్తున్నాను. ఇదివరకు కార్మికమంత్రిగారి దృష్టికి ఈవిషయం వచ్చింది. దానిని గురించి ఆలోచించారు. అందువల్లనే ఇప్పుడు ఈ మంత్రిగారి దృష్టికికూడా తీసుకువస్తున్నాను. Labour Department లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఈమధ్య ప్రత్యేకంగా Electricity Department లో general strike జరిగింది. 5 రు॥లు interim relief ఇవ్వమని వారి demands లో అడిగారు. కాని ఆ 5 రు॥లు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించలేదు. కాని

ఆ strike ను రద్దుచేయుటకుమాత్రం 2,36,440 రు॥లు ఖర్చుచేశారు. 5 రు॥లు interim relief ఇచ్చినట్లయితే నెలకు 7,500 రు॥లు మాత్రమే ఖర్చు అయ్యేది. 2,36,440 రు॥లు interim relief క్రింద ఇచ్చినట్లయితే, రెండు సంవత్సరాలకుపైగా ఇవ్వడానికి అవకాశముండేది. 2,36,440 రు॥లు ఖర్చు చేయడానికి సిద్ధపడినారు, కాని 5రు॥లు interim relief యివ్వడానికి మాత్రం అంగీకరించలేదు. అది యింతవరకూ pending లో ఉన్నది.

Labour policy ఆవిధంగా ఉండగా, Scheduled Castes, Scheduled Tribes గురించి రెండు నిమిషాలు చెబుతాను. Social equality ని maintain చేయడానికీ, social dis-advantages ను దూరంచేయడానికీ అసలు ఈ డిపార్టు మెంటు ఉన్నది. కాని ఈ డిపార్టుమెంటుకు ఖర్చుచేసే డబ్బంతా వృధా అయిపోతున్నది, ఇది Waste Department. కొంతమందికి ఉద్యోగాలు కల్పించడంకోసం మాత్రమే ఈ డిపార్టుమెంటు' ఉన్నది, కాని దానివల్ల ఏమీపనులు జరుగుటలేదు, ఇట్లాఅయితే social equality ఎట్లావస్తుంది ? కుల మత తత్వాలు పోవాలనేది ప్రధానమైన విషయం. దానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు. Socialistic Pattern of Society అంటే caste-less and class-less societies ను నిర్మించాలని ఒకవైపు అంటున్నారు. ఒకవైపున హారిజనులు, గిరిజనులు, కొండజాతులవారు, అని వేరే కేటాయించామంటారు. ఇదినాకు ఇష్టంలేదు. హరిజనులకు మేలుచేస్తున్నామంటే నేను అంగీకరించను, వారికి ఏమీమేలు జరగడంలేదు. హరిజనులు, గిరిజనులు, రెడ్లు అని ఈ విధంగా పేరుపెట్టి caste-wise పద్ధతిని ఏమాత్రం encourage చేయకూడదు. ఆంధ్ర ప్రదేశ్‌లో రెడ్డి హాస్టల్, వైశ్య హాస్టల్, బ్రాహ్మణ హాస్టల్ అని caste-wise గా hostelsను encourage చేస్తున్నారు. ఇటువంటి అవకాశంఎప్పుడుదొరకుతుందా, ఎప్పుడు ఈ caste-wise hostels ను inaugurate చేస్తామా, మాకు పూలమాలలు ఎప్పుడుపడతాయా అని చూస్తుంటే లాభంలేదు.

శ్రీ డి. సంజీవయ్య : అయితే, ఈ డిపార్టుమెంటును abolish చేయ మంటారా ?

శ్రీ కె. రాజమల్లు : ఈ డిపార్టుమెంటును రద్దుచేసినా నేను అంగీకరిస్తాను. దీనివలన ఏమీ లాభంలేదు. ఇటువంటి caste-wise పద్ధతి అభివృద్ధికాకుండా ఒక legislation తీసుకురావాలి. మనమందరం ఏకం కావాలి. caste - wise పద్ధతి పోవాలని ఒకవైపునచెబుతూ, రెండవవైపున ప్రతీదీ caste basis మీద మొదలు పెడితే అవి ఎట్లాపోతాయి, ఎట్లా దూరంఅవుతాయి? రెడ్డిహాస్టల్సు, ఇస్లామియా హాస్టల్సు, బ్రాహ్మణ హాస్టల్సు-ఇవన్నీ ఈ ప్రజాస్వామిక దేశంలో పెద్దమోసం. మన దేశంలో కొంతమంది సిక్కులున్నారు. వారు సిక్కుస్థాన్ అడుగుతారు,

ముస్లిములు పాకిస్థాన్ కావాలని అడిగినారు. ఇందులో వారి తప్పు ఏమిటి? మనం యిట్లా చేస్తున్నట్లయితే caste - wise గా ముందుముందు కొన్ని ప్రదేశాలు అడగడానికికూడా అవకాశాలుంటాయి. కాబట్టి వాటిని encourage చేయకుండా వుండేందుకు ఒక legislation తీసుకురావాలి. వీటిని discourage చేయడానికి ప్రయత్నించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : Constitution లోనే అట్లా ఉన్నది.

శ్రీ కె. రాజమల్లు : Constitution కూడా తప్పే.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం - జనరల్): టెంపరరీ అధ్యక్షా,

ఒక గౌరవసభ్యుడు : పెర్మనెంటు ఎప్పుడు అవుతారో చెప్పండి.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : మనమంతా ఎప్పుడు పర్మనెంటు చేస్తే అప్పుడే అవుతారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Point of order, Chairman అనవచ్చు లేక అధ్యక్షా అనవచ్చు కాని టెంపరరీ అధ్యక్షా అనవచ్చా ?

మిస్టర్ చైర్మన్ : Chairman అనే శబ్దానికి అధ్యక్షా అనే అర్థం తీసుకోవలసి ఉంటుంది, కాబట్టి టెంపరరీ, పర్మనెంటు అనే వివక్షతలేకుండా అధ్యక్షా అంటే చాలు.

* శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : అధ్యక్షా, ఇవాళ Social Welfare శాఖా మంత్రిగారు demand ను ప్రతిపాదిస్తూ, అద్భుతమైన ఉపన్యాసం యిచ్చినందుకు వారికి నా కృతజ్ఞతాభివందనాలుఅర్పిస్తూ, demand ను బలపరుస్తూ, కొన్ని విషయాలు మనవిచేయదలచాను.

ముందు నా నియోజకవర్గములోని హరిజనుల యిండ్ల స్థలాలవిషయం మనవిజేస్తాను. మద్రాసు రాష్ట్రంలో నేను మెంబరుగా అయినతరువాత యిప్పటివరకు చాలా ప్రయత్నాలుచేసి నా నియోజకవర్గంలో సుమారు వెయ్యి యిండ్ల స్థలాలు సాధించుకున్నందుకు, దానికి మంత్రిగారు చేసిన సహాయానికి, నా అభినందనలు అర్పిస్తున్నాను. నా నియోజకవర్గంలోని జల్లూరు అనే గ్రామంలో District Collector గారు discretionary grant యిచ్చిన సందర్భంగా అక్కడ 70, 80 యిండ్లు అద్భుతంగా కట్టించుకున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఆ విధంగా యితర సభ్యులుకూడా, యిచ్చిన యిండ్ల స్థలాల్లో యిండ్లు కట్టించవలెనని కోరుతున్నాను. తరువాత- నా నియోజక

వర్గంలో పెదరామభద్రపురంలోను, ఎలమంచిలి తాలూకాలో కొన్ని గ్రామాల లోను 230 యిండ్ల స్థలాలు యిచ్చారు. అందులో ఒక్కొక్క ఇంటికి 3 సెంట్లు చొప్పున యిచ్చారు. పల్లపుభూమి అయితే 3 సెంట్లు, మెరకభూమి అయితే 5 సెంట్లు ఈవిధంగా యిచ్చారు. ఈ పల్లపుభూమిలో 3 సెంట్లు అవడంవల్ల కొంత యిబ్బంది కలుగుతున్నది. అందువల్ల పల్లపుభూమిలోకూడ 5 సెంట్లు యివ్వవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : ఇప్పుడు ఆ విధంగానే చేయిస్తున్నారండీ.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : అయితే యిదివరకు యిచ్చిన వారికి మార్చడానికి యేమైనా అవకాశం ఉంటుందా ?

ఇక మంచినీటి బావుల విషయం చూచినప్పుడు హరిజనులు 10% contribution యిస్తేనేగాని నుయ్యి త్రవ్వడానికి వీల్లేదని ఒక order ఉంది. నేను మా తాలూకాలో 3 నూతులగురించి Director గారికి ఒక petition పెట్టుకున్నాను. దానిని Harijan Welfare Officer గారు తహశీల్దారు దగ్గరకు పంపిస్తే అక్కడ ఉన్న Revenue Inspector గారికి అక్కడ ఉన్న హరిజనుల సంగతి తెలియకపోవడంవలన వారికి తిరిగి contribution యివ్వ నవసరంలేదని వ్రాసినట్లు నాకు తెలిసింది. కనుక ప్రభుత్వంవారు ఆ 10% contribution వారికి వచ్చేట్లుగా చేయవలసిందని కోరుతున్నాను.

ఇక గిరిజనుల విషయంలో గూడెం తాలూకాగురించి శ్రీకాకుళంజిల్లా వారు తెలియజేశారు. నాకు తెలిసినంతవరకు శ్రీకాకుళం జిల్లాలోను విశాఖ పట్నం జిల్లాలోను ఉన్న గిరిజన స్థలాల్లో ఒక Hostel కూడా లేదు. బహుశా మిడిల్ స్కూల్ కూడా లేదనుకుంటున్నాను. మంత్రిగారు వచ్చినప్పుడుకూడా వారికి దృష్టికి ఈ విషయం తీసుకొచ్చినాము. చింతలపల్లిలో ఒక Elementary School ఉంది. దాన్ని వెంటనే మిడిల్‌స్కూలు చేయించి, తరువాత ఒక High School స్థాపించవలసిందిగా కోరుతున్నాను.

తరువాత అక్కడ వెదురుబుట్టల యిండస్ట్రీ ఒకటి open చేసి, కొంత మంది Students కు contribution యిస్తూ పని నేర్పిస్తున్నారు. కాని వాళ్లకు contribution 2, 3 నెలల వరకు యివ్వకపోవడంవలన Students చాలా బాధపడుతున్నారు. కనుక మంత్రిగారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని ఆ Industry వారికి తెలియజేసి, Students కు ఏ నెల కా నెల contribution అందేట్లు చేయవలసిందిగా కోరుతున్నాను.

కూలీల విషయంలో చాలామంది మాట్లాడినారు. Agriculture labour కు minimum wages ను adopt చెయ్యాలని, యింతవరకు 14 గ్రామాలలోనే

చేశారని, చాలామందివిమర్శించారు. ప్రత్తికొండవైపున wages ఏర్పాటుచేసినా లాభంలేదని మంత్రిగారు సెలవిచ్చారు. Minimum wages ఏవిధంగా చేశారో, ఆ విధంగానే minimum time కూడా fix చేసి యిన్నిగంటలు పనిచేయాలనే ఒక నియమం కల్పించాలని కోరుతున్నాను. నేను ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, ఒక్కొక్క గ్రామంలో స్త్రీలు ఊడ్పుకు వచ్చినపుడు, అందులో 4 గంటలు ఊడ్చే వారిచేనులు, 6 గం. లు ఊడ్చేవి, 8 గం. లు ఊడ్చేవి కొన్నిఉంటవి. కాని వారందరికీ ఒకేమోస్తరు కూలి నిర్ణయించినప్పుడు వారు చాలా యిబ్బందిపడుతున్నారు. ఎక్కువకాలము తక్కువ కూలికి పని చేయవలసియున్నది.

ముఖ్యంగా ఈనాడు ఏదైనా factory స్థాపించినట్లయితే ముందు strike కు ఒక labour leader తయారవుతాడు. 'గొడ్డు పడేసరికి రాంబందు వస్తుందన్నట్లు'గా ఒక leader తయారవుతాడు. వాడుచేసే దురన్యాయాలవల్ల అమాయకులైన ప్రజలు ప్రపంచజ్ఞానంలేక అతను చెప్పింది నిజం అనుకొని ఎన్నోవిధాలుగా strikes చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను నిరోధిస్తూయున్నారు. అందువలన కొంతమంది కార్మికులు డిస్‌మిస్ అయిపోవడం కూడా జరుగు తున్నది. ఆ విధంగా కాకుండా కార్మికులు, management వారు ఐకమత్యంగా కలిసి పనులు కొనసాగే విధంగా చేసే నాయకులు తయారవాలి. ఇటువంటి దురన్యాయాలను యే విధంగా అరికట్టవలెనో నాకు అర్థంకావడంలేదు. కనుక ప్రభుత్వంవారు ఈ విషయాన్ని ఆలోచించి, కార్మికుల పరిస్థితి బాగుచేయ గలందులకు కోరుతున్నాను. ఈ అవకాశ మిచ్చినందులకు అధ్యక్షులవారికి అభినందనలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ యం. మాచరాజు : అధ్యక్షా, Social welfare demand ను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా మంత్రివర్యులకు మనవిజేస్తాను. విశాఖపట్నం జిల్లా గూడెం agency 800 చ॥ మైళ్లును, 1675 గ్రామాలును గలిగిఉన్నది. అటువంటి area లో విద్యాసౌకర్యాలేమి లేవనే సంగతి మంత్రి గారికి తెలుసు. అక్కడ ఒక High School కూడాలేదు. ఈ విషయాన్ని మంత్రి వర్యులకు ముఖస్తంగా మనవి చేసియున్నాను. తరువాత 1955-56 సం॥ లో మంప, రంపులు, జర్రెలు, కొమ్మంగి ఈ ప్రాంతాల్లో schools open చేస్తా మని Tribal Directer గారు చెప్పారు. కాని యింతవరకు దానికి ఏవిధమైన ప్రయత్నాలు చేయలేదు. ఇప్పుడున్న schools లో కూడా కొన్ని భూపతనం అయిపోయినవి. వాటికి సకాలంలో రిపేర్సు లేకపోవడంవల్ల పాడైపోతున్నవి. కనుక ఉన్న స్కూల్సునైనా సరియైన కంట్రాక్టరుకు యిచ్చి వెంటనే బాగు చేయించవలసిందిగా కోరుతున్నాను. తరువాత అక్కడఉన్న school teachersకు 5, 6 సంవత్సరములనుండి వారి యింక్రిమెంట్సు డ్రా చేయడంలేదు. ఆ

5, 6 సంవత్సరముల డబ్బు రావాలంటే మళ్ళీ Accountant General కు పోవాలి. ఆవిధంగా చాలా ఆలస్యం అయిపోతుంది. 'ఎందువల్ల ఈ విధంగా జరిగిందని' Sub-Collector's office లో అడిగితే సరియైన సమాధానం రావడంలేదు. వాళ్లు ఎక్కడినుండో ఉద్యోగాలకోసం వచ్చారు. అటువంటప్పుడు యింక్రిమెంట్లు యివ్వకుండా 'యిదుగో యిస్తాం, అదుగో యిస్తాం' అని కాలాతీతం చేయడం ఏమి న్యాయం? సుజనకోట Elementary School లో బెల్లాం కూర్మారావనే వారికి 13 మాసాలనుండి, బురిటి సిద్ధేశ్వరరావు అను వారికి ఒక సం॥ నుండి జీతాలు రావలసియున్నది. 'ఎందుకు ఈవిధంగా జరిగిందని' అడిగితే ఆ posts sanction కాకపోవడంచేత జీతాలు రావడంలేదని వాళ్ళు చెప్పారు. వాళ్ళు వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలనుండి అక్కడకు వచ్చారు. పైగా వాళ్ళ జీతమే అసలు సరిపోవడంలేదు. అందులో యింటివద్ద వున్నవాళ్ళకు పంపించాలి. యిక్కడ తాము బ్రతకాలి. ఈవిధంగా దుర్భరంగా ఉంది వాళ్ళ పరిస్థితి. ఒకటవ తారీఖు రాగానే జీతంరాకపోతే ఎంతోమంది ఆఫీసర్లు ఖేదపడతారు. అటువంటిది సంవత్సరాల తరబడి వాళ్ళకు జీతాలు యివ్వకపోతే వాళ్ళు ఎంతబాధపడతారో ఆలోచించాలి. ఇది చాలా శోచనీయ మైన విషయం. కనుక ప్రభుత్వం యిటువంటివన్ని తిరిగి పరిశీలించి వాళ్లకు సక్రమంగా ప్రతినెలా అందేట్లు చేయగలరని ఆశిస్తున్నాను.

తాజంగు దగ్గర, మొంప దగ్గర కించేవాని పాకలు దగ్గర యీ colonisation schemes పెట్టారు. అక్కడ 4 వేల ఎకరాలు అవుతుందని అంచనా వేశారు. వెంటనే అక్కడ గడ్డగట్లుకట్టించి Colonization Schemes ద్వారా రైతులకిప్పించినచో వారికి చాలా సౌకర్యం కలుగుతుంది.

తరువాత agency ప్రాంత ప్రజలు పండించే సరుకులు అనగా పిప్పలి, కాఫీ, పసుపు, అల్లం వగైరా దినుసులు త్వరగా తీసుకపోవడానికి 10 మైళ్ళ నుంచి రావలసియున్నది. వారికి రోడ్లులేనందువల్ల చాలా అసౌకర్యంగా యున్నది. ఇక్కడ Marketing Co-operative Societies అనేవి open చేశారు అవి నర్సపట్నంలో 6; కేడిపేటలో 1; దరుమూరులో 1; మాడుగులలో 1 open చేశారు. ఈ Co-operative Society తాలూకా లారీలు ప్రతి సంతకు దినుసులు తీసుకువెళ్ళి, 'యివి మీకు కావాలా, అక్కరలేదా' లేకపోతే Society తెచ్చివ్వాలని propaganda చేయవలసియున్నది. మరియు agencyలో సుమారు 4 లక్షల కిమ్మతు చేసే పిప్పళ్ళు, మోడి, 1, 2 లక్షల కిమ్మతుగల coffee కి పండుతున్నది. మామూలుగా మార్వాడీలు, షావుకార్లు వాళ్లలోవాళ్లు మాట్లాడుకొని, దాన్ని కిమ్మత్ చేసి తరువాత Bombay కి export చేస్తున్నారు. ముఖ్యంగా coffee, పిప్పళ్ళు, మోడి మొదలైనవాటిని Corporation వారే

take up చేస్తే tribal people కు కూడా కొంత నిజాయితీ అయిన ధర దొరుకుతుంది. ఇవన్నీ తిరిగి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఆరోగ్యము విషయంలోకూడా ఎంతో శ్రద్ధతీసుకోవాలి. 20,30 మైళ్ళు పోతేనే కాని ఆస్పత్రులు లేవు. గంగరాజు మాడుగలకు చింతపల్లికి 24 మైళ్ళ దూరమున్నది. యీ 24 మైళ్లూ పోవాలి. లేదా పాడేరుకు వెళ్ళాలంటే 14 మైళ్లు పోవాలి. యీ ప్రాంతంలో రెండువందల గ్రామాలవారు వైద్య విషయంలో చాలా బాధపడుతున్నారు. అందుచేత రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలోనైనా ఆస్పత్రులు ఏర్పాటుచేయాలి. గంగరాజు మాడుగలో సృజన కోటలోనూ ఆస్పత్రులు పెట్టడానికి సూచనలున్నాయి. కాని ఇదిగో అదిగో అని కాలయాపన చేస్తున్నారు. సుమారు 100 గ్రామాలకైనా ఒక ఆస్పత్రిని పెట్టమని కోరుతున్నాను. గంగరాజు మాడుగలు లంబశింగిలు మధ్య రోడ్డు వేస్తామన్నారు, ఇంతవరకూ 5 మైళ్ళ రోడ్డు వేయలేదు. ఛీఫ్ ఇంజనీరుగారికి వ్రాసినా అదిగో, ఇదిగో అని కాలయాపనచేస్తున్నారు. యీ విషయం డిస్ట్రిక్టు కమిటీలో కూడా చెప్పాము. గంగరాజు మాడుగలు పాడేరుల మధ్య రోడ్డు వేస్తామన్నారు కాని ఆ పని కూడ జరుగడంలేదు. ఈ రోడ్ల విషయంలో కానీ, ఇతర అభివృద్ధి విషయాలలో గాని ఊరికే కరసాృంజెన్సు జరుగుతున్నదే గాని పనులుజరగడంలేదు. సరస్వతీ కటాక్షమే కనృడుచున్నది కాని లక్ష్మీ ప్రసన్నమే కనృడుటలేదు.

వ్యవసాయ విషయంలో మాట్లాడుతూ అంతా సస్యశ్యామలం చేస్తున్నామంటున్నారు. ఎక్కడా కూడా అభివృద్ధి కనృడుటలేదు. సాలబ్ మొఖాసా అని కొయ్యూరు సమీపంలో నున్నది. రెండు వేల రూపాయలు ఖర్చుచేస్తే షుమారు వెయ్యి ఎకరాలు సాగులోనికి వస్తుంది. వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుంది. అక్కడివాళ్ళు కొండజాతులవాళ్ళూ, నిరుపేదవాళ్ళూ ఎద్దులు కూడ కొనుక్కునే డబ్బుకూడ లేనివాళ్ళూ. అటువంటి ప్రదేశములో ప్రభుత్వం వారు కొద్దిమొత్తాన్ని ఖర్చుచేసినట్లయితే ఆ పేదవాళ్ళకు సహాయంచేసినట్లవుతుందని మనవిచేస్తున్నాను.

తాజంగిలో కాలనైజేషన్ స్కీములు పెట్టడానికి ఒక ప్రపోజలు ఉంది, 20 ఇండ్లు కట్టించారు. 12 కుటుంబాలవారు వచ్చారు. మంత్రివర్యులుకూడా అక్కడకు దయచేసి చూశారు. కాని తాడంగి జలాశయం ఇంకా నిర్మించలేదు. నీటి సౌకర్యం లేనిదే అక్కడ వ్యవసాయం సాగటం కష్టం. డుడుమా వాటర్ ఫాల్సు దగ్గర నుంచి కాళీచేయించిన కుటుంబాలవారిని కూడ తీసుకువచ్చి ఒక కాలనైజేషన్ స్కీము పెడతారని నేను ఆశిస్తున్నాను.

ఏజెన్సీ ప్రాంతాలలో ఏదైనా ఒక స్కీమును ప్రభుత్వంవారు అమలు చేయదలచుకుంటే ఆ ప్రదేశంలో గృహసౌకర్యం ఉన్నదో, లేదో ముందుగా చూచి ఆ స్కీమును ప్రారంభించడం మంచిది. అంతేకాని గృహవసతి లేకుండా ఉద్యోగులను నియమించినందువల్ల తగినంత ప్రయోజనం గలుగదు. తహశీల్ దార్లూ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లూ, యీ కాలనైజేషన్ స్కీమ్సుగురించి వచ్చిన వాళ్ళూ, చాలా బాధపడుతున్నారు. వాళ్ళకు ఇళ్ళు దొరకవు. మునసబుకో, కరణానికో ఇష్టంఉంటే ఇళ్ళు ఇస్తారు. లేకపోతే పొమ్మంటారు. ఏజెన్సీలో ఏమీ ఉండదు. గృహవసతి లేకుండా ఉద్యోగంలో వేస్తే వాళ్లు ఏనర్సీపట్నం దాకానో వచ్చి యీ అధ్వాన్న పరిస్థితులన్నీ తెలుసుకుని తిరిగి వెళ్ళిపోతున్నారు. అందువల్ల ఏ స్కీమును ప్రభుత్వం శాంక్షన్‌చేసినా ముందు ఇండ్లవసతి ఏర్పాటు చేసినతర్వాత ఆ స్కీమును శాంక్షన్‌చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక హాస్టల్సువిషయం ఉన్నది. కొన్నిటికి పిల్లలు వస్తున్నారు, కొన్నిటిలో తగ్గిపోతున్నారు. యీ హాస్టల్సుకు ఇళ్ళులేవు. అందువల్ల యీ పిల్లలు ఉండడానికి అవకాశములేదు. యీ హాస్టల్సుకు బిల్డింగులు కట్టండయ్యా అంటే ఇదుగో కడుతాం, అదిగో కడుతాం అంటున్నారు. వంటచేసే అవకాశం కూడా లేకుండా ఉంది. మా గ్రామంలో దానికి ఓ చిన్న చావడి ఇచ్చాము. చింతపల్లి, గంగరాజు మాడుగుల, పాడేరు, సుజనకోట మొదలగు గ్రామాలన్నిటిలో వెంటనే హాస్టలు బిల్డింగ్సు కట్టే విషయాన్ని గవర్నమెంటువారు take up చేసి చాలావరకు సదుపాయములు కలుగజేస్తారని ఆశిస్తూ ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా నమస్కారములు తెలుపుతూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాల్ నాయుడు (తవనంపల్లి): అధ్యక్షా, యీనాడు మోటారు కార్మికుల దుస్థితి చెప్పడానికి వీలు లేకుండా ఉన్నది. బస్సు యజమానుల దయాదాక్షిణ్యముల మీద వారు ఆధారపడియున్నారు. ఈ యజమానుల దౌష్ట్యమునకు, దుర్మార్గమునకు అంతులేకుండా పోతున్నది. శాసనములున్నవేకాని వాటిని ఒక్కరూ కూడా అమలు పరచడంలేదు. శాసనముల ప్రకారము కార్మికులు నేరము చేసినట్లయితే వారికి నోటీసు ఇచ్చినతర్వాత సస్‌పెన్డు చేయడముగాని, డిస్‌మిస్ చేయడముకాని జరుగవలెను, కాని అలాంటి నోటీసులు ఇవ్వడంలేదు. అందువల్ల వారికి రక్షణ లేకుండా పోతున్నది. యీ బస్సు యజమానులు ఓవర్‌లోడ్ చేయమని కార్మికులను నిర్బంధము చేస్తున్నారు. వారితోపాటుగా పోలీసులు కూడా ఓవర్‌లోడ్ చేయడానికి కారణభూతులవుతున్నారు. అలా చేయడానికి వీలులేదని చెబితే ఏదో ఒక కారణము చెప్పి వారిని డిస్‌మిస్ చేస్తున్నారు. అందువల్ల వారికి రక్షణ కావాలి. సెక్యూరిటీ లేకపోతే సాధ్యంకానిపని. ఓవర్‌లోడ్ చేయకుండా, పోలీసులు ఓవర్

లోడ్ చేయుమని నిర్బంధము చేయకుండా ప్రభుత్వం చూసుకొనవలసిన అవసరం ఉన్నది. ఒకవేళ యజమానులు కార్మికులకు నోటీసులు ఇచ్చినప్పుడు అవి సరి అయినటువంటి ధోరణిలో ఉండవు. ఒకటి రెండు ఉదాహరణలుగా చదివి వినిపిస్తాను. ట్రేడ్ యూనియన్సు యాక్టు ప్రకారము వర్కర్సు ట్రేడ్ యూనియన్ పెట్టుకోవాలని అనుకుంటే అలాటి వారిని విక్టిమైజ్ చేయడానికి యీ బస్సు ఓనర్లు ప్రయత్నం చేస్తున్నారు. దానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. కృష్ణమూర్తి అనే అతనిని డిస్‌మిస్ చేశారు. డిస్‌మిస్ చేయడానికి కారణం ఇది. అతను పనిచేస్తూఉన్న బండిలో కండక్టర్సును డ్రైవర్సును ఇద్దరు ముగ్గిరిని బస్సులో తీసుకొనిపోవడం, దానితో బాటు పోలీసువానిని కూడా తీసుకొని పోవడం జరిగింది. ఇలాగ బస్సు ఇంతకుముందు అనుమతిస్తూ ఉండడంవల్ల సహజంగా తీసుకొని వెళ్ళినాడు. చెకింగ్ ఇన్‌స్పెక్టరు చెక్ చేసినారు, దానిమీద యఫ్. యస్. అని వ్రాసినారు. ఆ విధంగా వ్రాసినప్పటికీ అతనిమీద చర్య తీసుకుని అతనిని డిస్‌మిస్ చేసినారు. దానిమీదను అతను వెనువెంటనే లేబరు డిపార్టుమెంటుకు అప్లికేషను పెట్టుకొనడానికి, తానుగా ఒంటిరిగా పెట్టుకోడానికి సాధ్యంకాదని ఒక యూనియన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినాడు. ఆ యూనియన్‌లో సుందరం అనే మెకానిక్ ట్రెజరర్‌గా చేరినాడు. ఎప్పుడైతే చేరినాడో వెంటనే అతనిని విక్టిమైజ్ చేయడానికి ప్రయత్నం చేసినారు బస్సు ఓనరుగారు. అతనికి నోటీసు ఇవ్వబడింది. ఆ నోటీసులో నున్నదిది: "యీదినం తెల్లవారి 10-45 గం. లకు ఎ. డి. సి. 262 బస్సుకు రెండు సెట్ల స్ప్రింగులు సెట్ చేయమని మీకు పనిని ఇచ్చినాము. మేము ఇచ్చిన పనిని నాలుగు గంటలలో చేయవచ్చును. ఆ పనిని చేయుటకు మీకు 5½ గంటలసేపు పట్టినది. నీవు కావలయునని కాలయాపన చేసినట్లు మాకు అర్థమవుతున్నది. కాబట్టి ఎ. డి. సి. 262 సర్వీసు నిలచిపోయింది. పై కారణమున నీపై తగు చర్య ఎందుకు తీసుకొనరాదో మాకు తెలియచేయవలసినది." నాలుగు గంటలలో ఇన్ని స్ప్రింగులు సెట్‌ప్ చేయడమనేది మెకానిజంకు సంబంధించిన విషయము. అది అలాగా అయ్యేపని కాదు. అది సాధ్యముకాని పని. అందువల్ల ఆలశ్యము జరిగినది. అంతకుముందు ఆలశ్యము చేసినవాడు కాదతడు. అతడు మెకానికుగా మాత్రమేకాక రెండు మూడు ఇతర పనులు కూడా చేస్తూ ఉంటాడు. మరొక పర్యాయము కార్బైడ్ అయిపోయిందని ముందుగా ఎందుకు తెలియచేయలేదని కూడా నోటీసు ఇచ్చారు. కార్బైడ్ ఉన్నది లేనిది స్టోర్‌కీపరు చెప్పవలసిన పనికాని, మెకానిక్ చెప్పవలసినపనికాదు. మరొకసారి బజారులో యీ వస్తువులు తీసుకుని రమ్మంటే నీవు ఎందుకు రెఫ్యూజ్ చేసినావని అడిగినారు. బజారునుంచి వస్తువులు తెమ్మన్నప్పుడు అతను తెచ్చేవాడే కాని ముందరదినం అలాగ వస్తువులు తెచ్చేదానికి అతను ప్రయత్నం చేస్తే మరల ఫోన్ చేసి ఇతడు డబ్బు నీకు ఇచ్చినాడా, లేదా అని ఇతని ముందరనే అంగడి

అతనును అడిగినారు బజారులో. అది తెలిసికొన్నతర్వాత అతను మరల పోవడానికి అంగీకరించలేదు. తనమీద ఎప్పుడైతే విశ్వాసములేదో అప్పుడతనుపోవడానికి అంగీకరించడు కదా? దానినిబట్టి ఇలాగ నీవు డిస్ ఒబీడియన్టుగా ఉన్నావు కాబట్టి నీమీద చర్య తీసుకున్నామనిచెప్పి అతనిని డిస్‌మిస్ చేసినారు. యీ విధముగా రక్షణ లేకుండా ఉన్నది. ఒకవేళ బస్సు యజమానుల దయ లేకపోయినప్పటికీ శాసనములలో ఉన్నటువంటి లోపములవల్ల జరిగే జాప్యం కారణమువల్ల వారికి రక్షణలేకుండా పోతున్నది. ఈ కృష్ణమూర్తిని డిస్‌మిస్ చేసినది 10-4-56 వ తేదీన. ఆ మీద లేబరు ఆఫీసరుకు అర్జీ పంపుకున్నారు. ఆయన 15-6-56 వ తేదీన వచ్చినారు. తరువాత ఆ కాగితములను ట్రిబ్యునలుకు 11-9-56వ తేదీన పంపినారు. దానిమీద 2-10-56న క్లయిము స్టేట్‌మెంట్ వేయబడినది. మొదటి హియరింగు 12-12-56, రెండవ హియరింగు 24-1-57, మూడవ హియరింగు 28-2-57, నాలుగవ హియరింగు 2-4-57, ఐదవ హియరింగు 26-4-57, ఆరవ హియరింగు 12-6-57, ఏడవ హియరింగు 23-8-57 కు పోస్టు చేసినారు అంటే సుమారు ఒక సంవత్సరము 4 మాసములు అయినప్పటికీ కూడా అతని కేసు విచారణై పరిష్కారము కాలేదు.

దానిలో మరొకటి ఉన్నది. ఎవరైతే dismiss అవుతాడో అతడు ఎప్పుడైతే ఈ Labour Officer కు petition పెడుతాడో అప్పటినుంచి అతడు వేరేకంపెనీలో ఉద్యోగము చేయడానికి వీలులేదు. అతడు వేరేచోట ఉద్యోగము చేసినట్లైతే ఈ కేసు పరిష్కారం చేయడానికి వీలులేదు. ఈ విధంగా ఒక సంవత్సరం, నాలుగునెలలు worker గా ఉన్నటువంటివాడు తాను ఎంత ప్రయత్నం చేసినా, labour tribunal ద్వారా అది పరిష్కారం కాకపోయినట్లైతే అతనిగతి ఏమవుతుందో ఆలోచించండి. ఎప్పుడైతే worker ఈచిక్కును చూస్తాడో అప్పుడు మరల Labour Officer ద్వారానో, Labour Department ద్వారానో తమ కేసును పరిష్కారం చేసుకోవాలంటే ఎంతకష్టమో చూడండి. ఈ విధంగా జరుగుతున్నప్పుడు వారికి Labour Department ద్వారా రక్షణ లేనప్పుడు వారు సమ్మెచేయక ఏమిచేయగలరు. కాబట్టి సమ్మె పరిస్థితులు ఏర్పడడానికి అసలు శాసనాలలో ఉన్నటువంటి లోపాలుకూడ కారణమని చెప్పవలసి యుంటుంది. Conciliation Board అంటున్నారు. Labour Officer workers ను రమ్మంటే workers వస్తారు, కాని bus యజమానులు రావడంలేదు, బస్సు యజమానులు రాకపోతే వచ్చితీరాలని చెప్పేటటువంటి సూత్రం ఏ శాసనంలోకూడా లేదు. కనుక వారు రావడంలేదు. Labour Officer గారు తన ఆఫీసుకు పిలిపించడంకాకుండా బస్సు యజమానుల కాళ్ళదగ్గరకు వెళ్ళవలసిన దుస్థితి ఈ శాసనాలలో ఉండే లోపాలవలన కలుగుతున్నది. ఆఫీసర్లు

ఏపని చేయడానికి వీలులేకుండా పోతున్నది. యజమానులు ఆఫీసర్ల దగ్గరకు రాకుండా పోతున్నారు. ఒకవేళ ఈలాంటి చిక్కులు వచ్చినపుడు, ఏదైనా agreement చేసుకొని దానిమీద సంతకాలు పెట్టుకొంటే ఆ agreement కూడా ఏమీ చెల్లుబడి కావడంలేదు. దాన్ని చెత్తలాగా చూస్తున్నారు.

శ్రీ డి. సంజీవయ్య : Agreement మీద సంతకం చేసినతరువాత దానిని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తాము. Management వారు గనుక విభిన్నంగా ప్రవర్తిస్తే వారిని prosecute చేయవచ్చు, జైలుకుకూడా పంపవచ్చు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ధన్యవాదాలు. ఈలాగు జరుగుతున్నది. కాబట్టి ఈ కార్మికులకు ప్రత్యేక సౌకర్యము కలిగించాలి. Agreement చేసుకొన్న తరువాతకూడా ఈ బస్సు యజమానులు workers ను victimise చేస్తున్నారు. దానికి ఒక ఉదాహరణ చెప్పుతున్నాను. నరసింహులు అనే అతడు ఒక బండి తోలుతూంటే ఆ బండిలోనుంచి అతనిని వెనువెంటనే మార్చి ఒక short route కు వేసినారు. ఆ తరువాత ఒక నోటీసు ఇవ్వబడింది. Labour Inspector instructions ప్రకారం నీకు 4 దినాలు leave ఇస్తే నీవు ఎందుకు avail చేసుకోలేదు, బండిని ఎందుకు hand over చేయలేదు అని. కాని అతడు 8 గంటలే పని చేయవలసిఉంటే 15 గంటలు పనిచేస్తున్నాడు. అతడు బండితోలే రూటులో తెల్లవారి 5-30 గంటలకు అరుగొండలో బయలుదేరి రాత్రి 8-30 గంటలకు చిత్తూరుకు వస్తున్నాడు. ఈ విధంగా అతడు రోజుకు 15 గంటలు పనిచేస్తున్నాడు. Act ప్రకారం 8 గంటలు పనిచేయాలని ఉంటే, అతడు 15 గంటలు చేస్తున్నాడు. అతడు యజమానుని ఈ విధంగా అడిగాడు. ఏ agreement లో అయితే నీవు సంతకంచేశావో, ఆ agreement ప్రకారం నేను 15 గంటలు పనిచేసినప్పుడు నాకు దినమరసదినము సెలవు ఇవ్వవలసియున్నది. ఆ విధంగా ఇవ్వకుండా నాలుగు దినాలు లీవు తీసుకోవాలంటే ఆ విధంగా తీసుకోడానికి వీలులేదని చెప్పితే అంగీకరించకుండా ఉన్నాడు. అదేకాకుండా అరుగొండ రోడ్డు పరిస్థితి అందరికి తెలిసిన విషయమే. ఈనాడు Labour Commissioner గా ఉంటున్నటువంటివారు కలెక్టరుగా కూడ ఉండినారు. కాబట్టి వారికికూడా తెలుసు, ఈ రోడ్డు ఏవిధంగా ఉండేది. ఈరోడ్డు 12 మైళ్ళు ఉన్నప్పటికి అదంతా గోతులు పడిపోయింది. అటువంటప్పుడు ఆ బస్సులో ఒక spring విరిగిపోతే ఆ driver కు ఒక నోటీసు ఇచ్చారు, నీవు rash గా drive చేశావు కాబట్టి spring విరిగిపోయింది, దీని కేమి చెబుతావు అని. అతడు 15 ఏళ్ళుగా service చేస్తున్నాడు. ఎప్పుడూ ఏ పోలీసు వారుగాని అతనిని శిక్షించడంగాని, పట్టుకొనటంగాని జరగలేదు కంపెనీకూడా ఎప్పుడూ ఏమీ చెప్పిందికాదు. ఆరోడ్డు సరిగాలేనందున స్ప్రింగ్ విరిగిపోయింది.

దానికి నన్నేమి చేయమంటారు అని ఆ driver సమాధానం ఇస్తే, మరల అతనికి ఇంకొక నోటీసు ఇచ్చినారు. 1954 సంవత్సరంలో బండిలో conductor ఇద్దరిని over load వేస్తే నీవు ఎట్లు allow చేసినావు అని అడిగితే నీవు సమాధానం చెప్పలేదు, దీనికి ఏమి చెప్పుతావు అని నోటీసు ఇచ్చారు. ఇదేదో ఒక సామెత చెప్పినట్లు ఉన్నది. 'తోడేలు ఒక గొఱ్ఱెపిల్లతో అనిందట; ఒక సంవత్సరం క్రిందట నీవు నన్ను ఎందుకు తిట్టావు అని. అప్పుడు గొఱ్ఱెపిల్ల నేను పుట్టే అరు నెలలైంది అంటే, అట్లయితే నీ తల్లి ఎందుకు తిట్టింది అని తోడేలు మరల అడిగిందట'. ఆ విధంగా 1954 సంవత్సరంలో ఎవరో conductor చేసి నటువంటి నేరానికి driver ను సంజాయిషీఅడుగుతున్నారు. దానికికూడా అతడు సమాధానం చెప్పినాడు, "నేను conductor ను అడిగితే ఆ విధంగా చేయమని proprietor చెప్పినాడు. నన్ను అడిగే అధికారం నీకులేదు" అని conductor బదులిచ్చినాడు. ఈ విషయం విచారించమని చెప్పితే, దానిని విచారించకుండా అతనిని నానా యాతనలు పెడుతున్నారు. ఒకటి, రెండు కంపెనీలలో ఈవిధంగా workers ను victimise చేస్తున్నారు. కనుక ఈ విషయాలన్నీ ప్రత్యేకంగా విచారించాలని నేను మంత్రిగారిని కోరుతూ ఉన్నాను.

శ్రీ మహమ్మద్ తహశీల్ : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు తీసుకొనివచ్చినటువంటి ఈ Demand ను నేను బలపరచలేకపోయినప్పటికినీ కొన్ని సూచనలు వారిదృష్టికి తీసుకొనిరాదలచాను. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో గిరిజనులు విద్యనభ్యసించేందుకు గాను schools కు పోవడం చాలా అరుదు. ప్రభుత్వంవారు అనేక ప్రాంతాలలో schools పెడుతున్నప్పటికీ వాళ్ళు సక్రమంగా schools కు హాజరు కావడంలేదు. దీనికి కారణం, చాలా మంది తల్లి తండ్రులు తమ పిల్లలను వారివృత్తికొరకు, లేక తమ పశువులను కాచుకొనుటకో లేక వ్యవసాయము చేసుకొనుటకో ఉపయోగించుకొం టున్నారు. అందుచేత ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో schools పెట్టేటప్పుడు, hostels పెట్టవలసిన అవసరమెంతైనా ఉన్నది. 500 మంది జనాభా ఉన్నటు వంటి ప్రతిఒక్క ప్రదేశములోనుకూడా ఒక hostel పెడితేగాని ఆపిల్లవాడు చదువుకోడానికి రావడం జరగదు. నేను అనేకప్రాంతాలలో చూస్తున్నాను. Hostels పెట్టినటువంటిచోట్ల ఎక్కువమంది పిల్లలురావడం, hostels లేనిచోట్ల రాకపోవడము జరుగుతున్నది.

తరువాత ముఖ్యంగా ఈనాడు, Forest Department వారుగాని, Excise వారుగాని, గిరిజనులమీద చాలా కేసులు పెడుతున్నారు. ఇంకా వారిమీద అనేకమైన civil కేసులు, criminal కేసులుకూడా పెడుతున్నారు. వాళ్ళను కోర్టులు చుట్టూ త్రిప్పుతూ నానాబాధలు పెడుతున్నారు. వాళ్ళకు

legal సౌకర్యము ఏమీలేదు. వారికి లాయర్లు అందుబాటులో లేకపోవడంవల్ల, వారుచేసింది తప్పుఅయినా, ఒప్పుఅయినా, వారిమీద జరిమానాలు విపరీతంగా విధించడమో, లేకపోతే వారిని జైలుకు పంపించడమో జరుగుతూ ఉన్నది. ఆవిధంగా జరుగకుండా వాళ్ళకు కొంత legal సహాయము ఇవ్వవలసిన అవసరమెంతైనా ఉన్నది. అంతేకాకుండా వాళ్ళపైన ఉన్నటువంటి కేసులన్నీ ఎత్తివేయవలసిన అవసరంకూడా ఉన్నది. వారిపైన ఉన్న కేసులు ఎత్తివేసి, ఇకముందు వారు తప్పులు చేయకుండునట్లు వారికి సరియైన ప్రచారము చేయవలసిన అవసరమున్నదని మంత్రిగారి దృష్టికి నేను తీసుకొనివస్తున్నాను.

ముఖ్యంగా ఈనాడు గిరిజనులందరూకూడా భూములులేక అనేకమైన బాధలు పడుతున్నారు. వారు కొండపోడు వ్యవసాయము చేసుకొంటున్నారు. దానివలన వాళ్ళకుసక్రమమైన ఆదాయము రావడంలేదు. అయితే ప్రభుత్వము వారు కొన్ని colonization schemes పెట్టారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో నాలుగు స్కీములు పెట్టారు; అవి కొంతవరకు జరుగుతూఉన్నాయి. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఇంకొక నాలుగు స్కీములు ఏర్పాటుచేస్తారని వారు ఇచ్చినటువంటి పుస్తకాలలో ఉన్నది. కాని మలయప్పన్ కమిటీ రిపోర్టులో మొత్తము 34 స్కీములు ఆంధ్రప్రాంతానికి సూచిస్తే ప్రభుత్వమువారు మొదటి పంచవర్ష ప్రణాళికలో నాలుగు, రెండవ పంచవర్ష ప్రణాళికలో ఇంకొక నాలుగు మాత్రమే తీసుకొంటున్నారంటే, ఈ rate లో ఇంక తొమ్మిది ప్రణాళికలు అయితేనేగాని ఆ స్కీములు పూర్తికావు అన్నమాట. మలయప్పన్‌గారు ఆ గ్రామాలకువెళ్ళి ఇక్కడ ఈ స్కీములు పెడతాము, ఇవన్నీ పెట్టడంమూలాన మీరందరూ అభివృద్ధిలోకి వస్తారు, మీ యొక్క జీవన ప్రమాణం హెచ్చుతుంది, మీరంతా ఆర్థికంగాను, సాంఘికంగాను, మిగతా ప్రజలతో సమానంగా అవుతారు అని చెప్పినతరువాతకూడా వారు 50 సంవత్సరముల వరకు వేచియుండవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఆవిధంగా కాకుండా మలయప్పన్ కమిటీలో ఉన్నటువంటి ప్రధానమైన సమస్యలను తీసుకొని వాటిని అమలుపరచడంకోసం కనీసం సంవత్సరానికి నాలుగు స్కీములైనా తీసుకొనేపద్ధతి ఆలోచిస్తేనేగాని లాభం లేదు. ఇపుడు తీసుకొన్నటువంటి colonization schemes లో భూములు కొన్ని యిచ్చారు. అవి అడవిప్రాంతములు. వాటిని బాగుచేస్తున్నారు. కాని ఈ రెండు సంవత్సరాలనుంచి అక్కడ వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు, దాంట్లో సక్రమమైనపంట రాకపోవడంమూలాన వాళ్ళు సరియైనటువంటి ఆహార పదార్థాలు పండించుకోలేక ఆకలితో అలమటిస్తున్నారు. గడ్డలుతిని బ్రతుకు తున్నారు. వాళ్ళకు కొన్ని అప్పులుకావాలని applications పెట్టుకొంటే, ఇప్పటికే మీకు చాలాఇచ్చాము, మీకు భూములు ఉచితంగా ఇస్తున్నాము.

పశువులను ఇస్తున్నాము, ఇంకా ఎక్కడనుంచి తీసుకొనివచ్చి ఇవ్వాలి అని అక్కడ ఉన్నటువంటి అధికారులు వాళ్ళను బెదరించడం జరుగుతూ ఉన్నది. 'మీరు అడిగితే యివ్వము' అని అంటున్నారు. ఆ విధంగా కాకుండా అవసరాలకు సరిపోయిన అప్పులుయిచ్చి వ్యవసాయమును అభివృద్ధిలోకి తీసుకువచ్చుటకు ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం యున్నది.

రహదార్ల విషయంలో మంత్రిగారు కూడ నొక్కిచెప్పారు. రహదారి సౌకర్యములు వుంటే వెల్లడి ప్రాంతాల ప్రజలతో నిత్యసంబంధము పెట్టుకొని అభివృద్ధిలోకి రావటానికి అవకాశంవుంటుందనిచెప్పారు. భద్రాచలం ఏజన్సీలో యున్న ప్రదేశంలో మెటల్ రోడ్డు వున్నది. అది ఆరుమాసాలు పనికివస్తుంది, మిగతా ఆరుమాసాలు పనికిరావటంలేదు. అక్కడ ప్రధానమైన అయిదారు వాగులు ఉన్నవి. వాటికి వంతెనలు కట్టమని చాలాకాలంనుంచి ఆందోళన చేస్తున్నారు. అనేక మెమోరాండంలు పంపారు. దానికి సమాధానంగా, ఇప్పూరు, రామపాదసాగర్ ప్రాజెక్టు కట్టుట మూలంగా అవన్నీ మునిగిపోతాయని, అందువలన కట్టినా ప్రయోజనంలేదనిచెప్పారు. కాని, ఎప్పుడో ప్రాజెక్టు కట్టెదమని, యిప్పుడు ప్రజలకు యిబ్బంది కలుగచేస్తూ ఆ స్కీమ్ను ఆపివేయుట ఏమాత్రం సబబుకాదని మనవిచేస్తూ, ఆ వాగులపైన వంతెనలు వెంటనే నిర్మించి వెల్లడి ప్రాంతములతో సంబంధం పెట్టుకొనుటకు రహదారీ సౌకర్యములు కలుగజేయవలెనని కోరుతున్నాను. భద్రాచలం బోటుప్రమాదం జరిగిన తరువాత అక్కడ గోదావరికి బ్రిడ్జి కట్టాలని ఆ ఎంక్వైరీ కమిటీవారు సిఫారసు చేసినట్లు పత్రికలలో వచ్చింది. కాని దానిలో ఒక క్లాజు ఉన్నది. రామపాదసాగర్, ఇప్పూరు ప్రాజెక్ట్సు కట్టితే అది మునుగుతుందని చెప్పారు. కట్టుతామని మాటలుచెప్పి, చేతలలో, రామపాదసాగర్ కట్టితే వృథాఅవుతుందని చెప్పుటకంటే ప్రజల అభివృద్ధి కాంక్షించేవారయితే, తప్పకకట్టాలని మనవి చేస్తున్నాను.

ఆ ప్రాంతాలలో విద్యావిధానం అభివృద్ధిలోకి తెచ్చుటకు మలయప్పన్ స్కీములో చెప్పినట్లు, ఇంటీరియర్ ప్రాంతాలలోకి వెళ్లే స్కూలు టీచర్లకు, అధికంగా అలవెన్సులు యిచ్చి పంపిస్తే, వారు ఉత్సాహంతో పనిచేయుటకు అవకాశంవుంటుందని వారు చెప్పారు. ఆ విధంగా కాకుండా వెల్లడి ప్రాంతాల వారితో సమానంగా యిస్తే వాళ్లు వెళ్లి అడివిలో చదువు చెప్పవలసిన ఉత్సాహంఉండదు. అందువలన ఆ ప్రాంతములకు వెళ్లి, వుండి, సరిగా చదువు చెప్పుటకు, టీచర్సుకు అధిక అలవెన్సు యిచ్చి ప్రోత్సహించవలెనని కోరుతున్నాను.

నూరు రూపాయల జీతము తీసుకొనే ప్రతి ఉద్యోగికి 6 రూపాయలు D. A. ఎక్కువచేశామని గవర్నమెంటు ప్రకటించారు. ఆ ప్రకారం చాలామంది

తీసుకొంటున్నారు, అనుభవిస్తున్నారు. కాని, ఆ డబ్బు ఏజన్సీ ప్రాంతంలో, డిస్ట్రిక్టు బోర్డులో పనిచేసేవారికెవరికీ యిప్పటివరకు యివ్వటంలేదు. ఇవ్వాలో లేదో తెలియదని డిస్ట్రిక్టుబోర్డువారు అంటున్నారు. గవర్నమెంటుకు వ్రాశారు. అది అందరికీ, ఏజన్సీ డిస్ట్రిక్టుబోర్డు గుమాస్తాలకు, టీచర్సుకు వర్తింపచేయాలని కోరుతున్నాను.

N. E. S. Blocks అటు ఏజన్సీ ప్రాంతంలో ఎక్కడా పెట్టలేదు. అక్కడి ప్రజలు తమకు బ్లాకు కావాలని అడగలేదని, అడిగితే పెట్టేవాళ్ల మేనని మంత్రులు చాలామంది మా ప్రాంతాలకు వచ్చినప్పుడు చెప్పారు. వారు ఆ మాట చెప్పిన తరువాతనైనా, కొన్ని బ్లాకులు పెడతారని ఆశిస్తున్నాను. Local contribution 50% యిచ్చుకోవాలనే సిద్ధాంతంమీద కాకుండా, అది ఆ ప్రాంతానికి మినహాయించి N. E. S. Blocks పెట్టాల్సిన అవసరం వున్నది. ఆ శాఖకు సంబంధించిన మంత్రిగారు యిప్పుడు యిక్కడ లేకపోయినా, యీ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు సిఫారసుచేసి ఆ ప్రకారం చేయిస్తారని ఆశిస్తున్నాను.

బూర్గంపాడు తాలూకా, పాల్వంచ తాలూకాలలో గిరిజనులు నివశిస్తున్నారు. వారికి రహదారి సౌకర్యములు లేవు. ఆ విషయంలో భద్రాచలం ఏరియాయే కొంత నయం. అక్కడకూడ రహదార్లు నిర్మించి వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలి. బూర్గంపాడు తాలూకాలో యున్న N. E. S. Blocks కు 50% contribution వసూలుచేస్తున్నారు. ప్రజలు యిచ్చుకోలేనందువలన ఆ స్కీమ్సు ఆగిపోతున్నాయి. Contribution లేకుండాచేసి, వాటిని ప్రభుత్వమే నడిపే ఏర్పాటు చేయించాలి. బూర్గంపాడు, ములుగు అది అంతా గిరిజన ప్రాంతం. దానిని ఏజన్సీఏరియాగా ప్రకటించమని మంత్రిగారినికోరుతున్నాను.

కర్నూలులో యుండగా ఒక విషయం నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. దుమ్ముగూడెం దగ్గర నల్లబెల్లి చెరువు యున్నది. ఒక వెయ్యి ఎకరాలు పల్లపు సాగుఅవుతుంది. చెరువుకు గండిపడింది. మరమ్మతుచేయవలసిన అవసరంవుంది. పంట కాల్వలు తీయవలసిన అవసరం కూడ ఉన్నది. భూమికి నీరుపెట్టాలంటే 10, 15 రోజులు పట్టుతుంది. ముందు పైనవున్న పొలాలు నిండితేగాని, క్రిందికి నీరురాదు. అక్కడిప్రజలు పంటకాల్వ అడుగుతున్నారు. స్వయముగా తీసుకొనుటకు, డబ్బు యివ్వటానికికూడ అంగీకరిస్తున్నారు. కాని పైన భూములున్న ఆసామీలు, కాల్వ తీయటానికి అంగీకరించుటలేదు. అందుచేత పంట కాల్వలు తీయుటకు గవర్నమెంటు ఉత్తర్వులు పంపే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

ఏజన్సీ జిల్లాబోర్డు యున్నది. అది నామినేషన్ పద్ధతిని పెట్టారు. దానికి ఏమీ **funds** రావడంలేదు. ఇంచుమించు అది గవర్నమెంటు డిస్ట్రిక్టుబోర్డు అని అర్థము. అది పూర్తిగా ఎత్తివేసి దానిక్రింద చాలా అధ్వాన్నపరిస్థితిలోయున్న స్కూలుస్స, డిస్పెన్సరీస్, గవర్నమెంటు తీసుకొని అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం యున్నది. కూనవరం హైస్కూలుకు సరైన బిల్డింగు, లేబరేటరీ లేదు, టీచర్సు రావడంలేదు. రాష్ట్రిమొత్తంగా చూస్తే last year, 87% pass అయ్యారు. ఈ సంవత్సరం చాలా కఠినంగా దిద్దినా, 60% pass అయ్యారు. ఉచ్ఛస్థాయిలోకి రావలసిన అవకాశములున్న అటువంటి స్కూలుస్సను గవర్నమెంటు తీసుకొనవలసిన అవసరం ఉన్నదనే విషయం మంత్రిగారి దృష్టికి తెస్తూ యీ అవకాశంఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదములు అర్పిస్తున్నాను.

శ్రీ డి. నరసయ్య : అధ్యక్షా, ఈ డిమాండుమీద ఇప్పటికి చాలామంది సభ్యులు మాట్లాడుతూ దీంట్లో చాలా లోపాలు జరుగుతున్నట్లు చెప్పారు. వీరి ఉద్దేశాలకు, జరుగుతున్న విషయాలకు సంబంధంలేకుండా ఉన్నవని చాలామంది సభ్యులు వివరించారు. ఐతే యీసందర్భంలో మంత్రిగారు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల గురించి చెబుతూ, ముఖ్యంగా సాంఘికాభివృద్ధికొరకు, విద్యాభివృద్ధికొరకు విజ్ఞానాభివృద్ధి కొరకు ప్రభుత్వం ఏవిధంగా కృషిచేస్తోందో కొన్ని లెక్కలు కూడా చూపుతూ వివరించారు. 408 హాస్టలుస్స ఆంధ్రలో ఉన్నట్లు వారు చెప్పారు. ఆంధ్ర సంగతి మాకు తెలియదు అనుకోండి. మా తెలంగాణా ప్రాంతంలో జరుగుతున్న అనుభవాన్నిబట్టి చూస్తే, ఇక్కడ వారు పేపర్ మీద చూపుతున్నదానికి, ఆచరణలో వెనుకబడిన తరగతుల వారికి, అంటరానివారికి అనుసరిస్తున్న పద్ధతులకు చాలా తేడా కన్పిస్తున్నది. వారు కాగితాలమీద చూపినదానికి భిన్నమైన పద్ధతిలో ఇక్కడ ఆచరణలో జరుగుతున్నట్లు మనము అనుభవములో చూస్తున్నాము. ఉదాహరణకు హుజూర్ నగర్ తాలూకాలో చదువుకొంటున్న విద్యార్థులలో హరిజనులు ఎందరున్నారో చూస్తే, సాధారణంగా 43 మందిలో ఒకరు మాత్రమే హరిజనులు ఉంటున్నారని అక్కడి లెక్కలుసేకరిస్తే అర్థమవుతుంది. జనాభారీత్యాచూస్తే, ఇక్కడ తెలంగాణాలో 80 లక్షల పైచిల్లర హరిజన జనాభా ఉన్నది. కాని చదువుకొంటున్న విద్యార్థుల పర్సెంటేజి చూస్తే, 43 గ్గురుకు ఒకరు మాత్రమే ఉంటున్నట్లు అక్కడున్న అనుభవాన్నిబట్టి అర్థమవుతుంది. అక్కడ చదువుకొంటున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కలిగించవలసిందిగా అనేకసార్లు ప్రభుత్వ అధికార్ల దృష్టికి తీసుకువచ్చాము. హాస్టల్ సౌకర్యాలు కల్పించకపోవటంవల్ల విద్యార్థులు చదువుకొనే అవకాశం లేకుండాపోతుంది. ఎంతోమంది తమ అభివృద్ధికొరకు చదువుకోటానికి ముందుకు వస్తున్నప్పటికీకూడ, వారికి ప్రభుత్వమునుంచి కావలసిన సదుపాయములు,

సౌకర్యములు రాకపోవటంవల్ల వారు చదువుకోకుండా చాకిరీ చేసుకొనేదాని కోసము ప్రయత్నం చేస్తున్నారు. అసలు మా తాలూకా మొత్తంమీద ఒకటే హైస్కూలు ఉన్నది. చదువుకొనే హరిజనుల సంఖ్య తగినంత ఉన్నప్పటికీ, వారు తమకు హాస్టల్సు కావాలని కోరినప్పటికీహాస్టల్సు నిర్మించటానికి ప్రభుత్వం ఎందుకు శ్రద్ధతీసుకోవటములేదో నాకు తెలియటంలేదు. అక్కడ హరిజనులు ఎంతో వెనుకబడిఉన్నారు అన్న సంగతి మంత్రిగారికి కూడాతెలుసు. విద్యా విషయంలో మనం చేసే ప్రయత్నాలు విఫలమవుతున్నాయని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ఇళ్ల వసతి సమస్య ఉన్నది. మనము చట్టాలు చేస్తున్నాము. ఆ చట్టాలే వారికి అభ్యంతరంగా తయారవుతున్నట్లు మనకు అనుభవముద్వారా తెలుస్తోంది. లాండ్ ఎక్విజిషన్ చట్టము ఏదైతే ఉన్నదో, ఆ చట్టం ఆచరణలో హరిజనులకే నష్టము కలిగించేదిగా ఉన్నది. హరిజనులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఎన్ని చట్టాలు చేసినా, ఆచరణలో అవి వారికి అనుకూలంగా ఉపయోగపడటంలేదు. హుజూర్‌నగర్ తాలూకాలో ప్రతిగ్రామంనుండి హరిజనులు తమకు ఇళ్ళవసతి ఇవ్వాలని, తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని నాలుగు సంవత్సరాలుగా ధరఖాస్తులు పెట్టుకొంటున్నారు. ఎంతోమంది ధరఖాస్తులు పెట్టుకొంటే, నామమాత్రంగా నాలుగైదు ప్రదేశాలలో తప్ప, మిగతా వారికి ఇంతవరకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటంజరగలేదు. కొన్నింటికి మంజూరుకూడా వచ్చాయి. కాని అక్కడి భూస్వాములు స్వయంగా అడ్డుతగిలి ఏదో తతంగంచేసి వారు హరిజనులకు ఆ స్థలాలు రాకుండా చేస్తున్నారు. ఈ విధంగా నేను హుజూర్‌నగర్ తాలూకాలోనివి 30, 40 ఉదాహరణలు చూపగలుగుతాను. వెనుకబడిన ప్రజలను బాగుచేస్తామని ప్రభుత్వం చెప్పేదానికి, ఆచరణలో అది చేస్తున్నదానికి సంబంధంలేకుండా ఉన్నదని నా అభిప్రాయము. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే కానూన్‌లు ఉన్నంతమాత్రాన చాలదు. అవి అమలు జరిపే బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. ఈ లోపాలను సవరించటానికి మనం తీవ్రంగా ఆలోచించాలని నా యొక్క మనవి. హరిజనులలో ముఖ్యంగా వ్యవసాయ కూలీల గురించి కొంత మాట్లాడుతాను. వ్యవసాయకూలీలకు కూడాకనీస వేతనాలచట్టాన్ని తీసుకువచ్చి, దానిని అమలుజరపాలని చెప్పారు. మంత్రిగారు కూడా అందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మరి, ఆ చట్టాన్ని తీసుకు రావటానికి ఎవరు అడ్డుపడుతున్నారు? వ్యవసాయకూలీలకు కనీసవేతన చట్టాన్ని తీసుకురావటానికి మంత్రిగారికి ఇంత ఆదుర్దా ఉంటే, ఇక తీసుకు రావటానికి ఎవరు అడ్డుతగులుతున్నారు? హరిజనులు వ్యవసాయములో ప్రధాన బాధ్యత తీసుకొంటున్నారని, వ్యవసాయములో ముఖ్యపాత్ర వహిస్తున్నారని మనమంతా చూస్తున్నాము. అటువంటివారికి కనీస వేతన

చట్టాన్ని తీసుకురావటానికి అడ్డుపడుతున్నది ఎవరు ? ఇది తీసుకురావటానికి మంత్రిగారు ఎందుకు తటపటాయిస్తున్నారు ? మంత్రిగారు యీ చట్టాన్ని ఇంత త్వరలో తీసుకురాబోతున్నామని ఇక్కడ స్పష్టంగా చెప్పకపోతే, వారు మొసలి కన్నీళ్ళు కారుస్తున్నారని అర్థముచేసుకోవచ్చును. వారు బీదప్రజల గురించి చెప్పేటప్పుడు బాధ్యతగా మాట్లాడవలసి ఉంటుంది. ఆ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని అతిత్వరలో కనీసవేతన చట్టాన్ని తీసుకురావటానికి ప్రయత్నంచేయాలని నేను వారికి మనవిచేస్తున్నాను.

అంటరానితనం గురించి మంత్రిగారు చెబుతూ, ప్రజలలో హృదయ పరివర్తన కలిగితేతప్ప సాధ్యంకాదని అన్నారు. మీరు వారిలో హృదయ పరివర్తన ఎలా తీసుకురాదలచారు ? హరిజనులకు భూములివ్వటానికి అడ్డుపడే పెద్దవాళ్ళకు హృదయ పరివర్తన ఎలా కలుగుతుందో చెప్పాలి. నాలుగురోజుల క్రిందట కోదాడ గ్రామంలో మంగలిషాపుకు హరిజనులు క్షవరం చేయించుకోటానికి వెడితే, రావటానికి వీల్లేదని సమ్మెకట్టారు. పెద్ద పెద్ద ప్రాబల్యము గలవారే అడ్డుపడ్డారు. వారిలో హృదయపరివర్తన ఎవరు తీసుకురావాలి ? ఇవాళ సమాజంలో ఎవరైతే ప్రాబల్యం కలిగిఉన్నారో, వారు తీసుకురావాలి. వారిని బ్రతిమాలి ఇళ్ళస్థలాలు తీసుకువస్తే చాలా బాగుంటుందని మంత్రిగారు చెప్పారు. ఆరకంగా హృదయపరివర్తనద్వారా భూదానఉద్యమం ఇళ్ళస్థలాలకు ఉపయోగపడితే మంచిదే. కాని ఆ రకంగా సాధ్యమేనా అని ? ఉదాహరణకు అమరారం అనే ఊరు ఉంది. అక్కడ 400 ఎకరాలు భూమిగల స్వంతసేద్యం గల జమీందారు ఉన్నాడు. ఆ భూమిని హరిజనుల ఇళ్ళస్థలం కోసం మూడు సంవత్సరాలుగా కోరుతూంటే "దానికి బదులు నేను ఉచితంగా ఇస్తాను,— ఆ సర్వేనెంబరును Gazette లో ప్రకటిస్తూ ఆవిధంగా మంజూరై వచ్చినతర్వాత— నేను మరొక భూమి ఉచితంగా దానంచేస్తాను, లేకపోతే గవర్నమెంటుకు నష్టంఅవుతుంది. దీనికి డబ్బుకట్టి ఇవ్వవలసివస్తుంది" అని ఒక అడ్డుకాలువేశాడు. గజిట్‌లో ప్రకటించి కూడ, దానిని ఆపివేశారు. ఎందుకయ్యా ఇది జరిగిందని తెలుసుకొంటే,— అది వేరేస్థలం; ఉచితంగా గవర్నమెంటుకు దానం చేయబోతున్నాడు ; ఆ విధంగా దానంచేస్తే గవర్నమెంటుకూడా హరిజనులకు ఉచితంగా ఇళ్ళస్థలంకోసం ఆ భూమి దానంచేయబోతుందని మాకు తెలిసింది. తీరా మేమంతా ఆ స్థలంవద్దకు పోయిచూస్తే, అది చెరువుయొక్క అలుగు నుంచి, అలుగులో ఉచితంగా ఎందుకు పనికిరాకుండా ఉన్నదానిని,—తప్పించుకొనేదానికోసం— యీ హృదయ పరివర్తన భూదాన ఉద్యమాన్ని అక్కడి జమీందారు ఉపయోగించాడు. దానిని తహశీల్‌దార్లు కూడా సపోర్టుచేశారు.

ఈరకంగా హృదయ పరివర్తనగురించిన మంత్రంయేమిటో దానిని కూడా తొందరగా ప్రయోగించి హృదయంమార్చడానికి ప్రయత్నిస్తారేమో

చెప్పగోరుతాను. ఉన్నదానిని పూర్తిచేయాలిగాని హృదయపరివర్తన సిద్ధాంతముతో మాత్రం యీ ప్రజలయొక్క అవసరాలు తీరుస్తాం, యీారకంగానే మనబాధ్యతలను నిర్వహిస్తాం అనుకుంటేమాత్రం అది సాంఘిక సంక్షేమం కాకుండా పోతుందనే నా దృఢమైన అభిప్రాయం యింకోసారి మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

[*Mr. Speaker in the chair.*]

శ్రీ యస్. నారాయణప్ప (గూటి - జనరల్): గౌరవనీయులైన మంత్రిగారి మంత్రం ఉపకరించకపోతే గౌరవసభ్యులు తమ సోదాలో తమ తంత్రాన్ని ఉపయోగించి త్వరగా నిర్వర్తించలేక పోయినారా?

శ్రీ డి. నరసయ్య: వారేమంటారు?

మిస్టర్ స్పీకర్: మీరు స్థానికంగా వున్నారుకనుక మీరు ప్రయత్నం చేయండి అన్నారు.

శ్రీ డి. నరసయ్య: నేనుమనవిచేశానండి. ఆ గ్రామంలోవున్న భూస్వామిని ఉదాహరణగా చెప్పినాను. ఆయనకు హృదయపరివర్తన సిద్ధాంతంవర్తించదని తేలిపోయింది. పేదప్రజలను బాగుచేయాలంటే ప్రభుత్వంచట్టాలుచేసి వాళ్ళమీద సరిగా ఆచట్టాలను అమలుజరిపేబాధ్యత వహిస్తేతప్ప బ్రతిమాలి సాంఘిక సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తాం అని చెబితేమాత్రం చాలా పొరపాటనీ ఆచరణలో సాధ్యంకాదనీ నా అభిప్రాయం.

*శ్రీ జి. గంగారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు యీ కూలిమంత్రి, అస్పృశ్యతా నివారణమంత్రి కొన్ని పద్దులు సభవారిముందర పెట్టి దాని మంజూరు కొరకు ఆశిస్తున్నారు. కాని యిప్పుడు చూసినట్లయితే అస్పృశ్యతా నివారణలో అస్పృశ్యులు యిద్దరుంటారు. ఒకరు 'ముట్టకు' అనేటోళ్ళు ఇంకోరు ముట్లనివ్వ మనేటోళ్ళు. ఐతే యిద్దరిపై చర్య తీసుకుంటారా! ఒకరిపైననే చర్య తీసుకుంటారా? అస్పృశ్యులు అనేటటువంటివాళ్ళు బావిత్రవ్వితే ముట్టనీయమనే బాహ్మణులు దానిలోపలచేరి వాళ్ళుమాత్రం దానిని పుణ్యాహవాచనల చేయించిన తరువాతనే ఉపయోగిస్తారు. మా నియోజకవర్గంలో వున్న వాడుకను గురించి చెబుతున్నాను. ముట్టనీయమనేటటువంటి వాళ్ళకు ముట్టకనేటటువంటి వాళ్ళకు యీ చట్టం అనుకూలంగా వుంటుందా? ఇంతకు పూర్వం మాలమాల అని పెద్ద గోలగాచెప్పి, మాటతప్పినవాడే మాల అన్నారుగాని దానిని మనం మరచినాం. కంఠమున ధరించనిదే అది మాల కాదు. అది కంఠమాల కాదు. ఈ మాల తయారైవుంది. మనము ఈ మాలను మెడలో ధరించితే ఎంత అందముగా వుంటుంది! ఎంత శోభగా వుంటుంది! ప్రక్కనున్న మాలను పైన

మెడలో వేసుకోవాలని కోరుతున్నాను. ఆ 'మాల' అనేటటువంటి దానికి ఎంత ప్రాముఖ్యత వున్నది! మాల అంటే చంద్రమాల, కంఠమాల; ఇప్పుడు ముట్టక పోతే బహుశ అది గండమాల కావచ్చు. పల్లెటూర్లలో హరిజనుల పరిస్థితి యేమీ బాగులేదు. ఇప్పుడున్న మంత్రిగారు హరిజనులను దేవునిగా భావించి తాను పూజారి విధంగానే వుండినారు కాని ఆదేవతలకు యేమీ అనుభవంలో లేదు.

శ్రీ డి. సంజీవయ్య : అటువంటి దౌర్భాగ్య పరిస్థితిలో నేను లేనండి.

శ్రీ జి. గంగారెడ్డి : వుండవచ్చు. గాని నేను అట్లా అనడంలేదు. నా నియోజకవర్గంలోని పల్లెటూర్లలోని హరిజనులకు కలిగిన ఇబ్బందులలో కించెత్తయినా మేలు కలుగలేదు. అందుకొరకై వాళ్ళను ఒక మూర్తి స్వరూపంగా వుంచి తానొక పూజారి విధంగా వుండి దేవతలకు నైవేద్యం అర్పిస్తామని చెప్పినారు; పూజారులకు ప్రసాదం దక్కుతున్నదిగాని ఆ దేవుడు తినడంలేదు. పూజారులే దానిని అనుభవిస్తున్నారని నేను చెప్పకతప్పదు.

శ్రీ డి. సంజీవయ్య : శాసన సభ్యులు తమ నియోజకవర్గంలో ఇంత బాగా పనిచేసినారని దీనివల్ల వ్యక్తం అవుతున్నది.

శ్రీ జి. గంగారెడ్డి : ఆఁహా! నా నియోజకవర్గంలో ఇంతకుపూర్వం వున్నవారు శ్రీ దిగంబరరావు బిందు అనే మాజీ హోంమంత్రిగారు. అక్కడ అదివరకు అస్పృశ్యతా నివారణగాని, వెట్టి చాకిరి నిర్మూలనగాని ఒక వీస మంతైనా చేయలేని మహామంత్రి. అందువల్లనే, ఆ పుణ్యంవల్లనే మేము గెలిచాము.

(*At this stage some people in the Visitor's Gallery were found clapping their hands*)

మిస్టర్ స్పీకర్ : ప్రేక్షకులు విజిటర్స్ గ్యాలరీనుంచి కరతాళ ధ్వనులు చేయకూడదు, అట్లా చేసినట్లయితే బైటకు పంపాల్సి వస్తుంది.

శ్రీ జి. గంగారెడ్డి : హరిజనులనేటటువంటివాళ్ళు తలారీలు.

Srimathi Masuma Begum (*Pathergatti*): Mr. Speaker, Sir I do not think it is correct to mention the names of persons who are not present here. They are not here to answer the remarks.

Mr. Speaker: But he had to reply to a remark made by the minister. That is all.

శ్రీ జి. గంగారెడ్డి: మాలమాదిగలకు జీవనోపాధి ఏ విధంగా కలిగిస్తారు? ఎందుకంటే గ్రామాలలో తలారీలు చాలా పనులు చేస్తారు. తెలం

గాణాలో వారిని మేక్ మేంధీలు,నీరుడీలు, గైనోళ్ళు అంటారు. ఆంధ్రప్రాంతంలో వారినేమంటారో నాకు తెలియదు. మొన్న ముఖ్యమంత్రిగారు 10% జీతంలో తగ్గించుకుంటే మిగతా 90% తో ఏమవుతుందని విన్నవించినారు. ఈ సేత్ మెంధీలకు నెలకు ఆరు రూపాయలిస్తే వాళ్ళు ఎట్లాబ్రతకాలో నాకు అర్థంకావడము లేదు. ప్రభుత్వానికి అటు దృష్టేలేదు. వాళ్ల బిడ్డలకు చదువుకునే సదుపాయం ఎట్లాకలుగుతుంది? దినానికి మూడణాల జీతంతో వారెట్లా బ్రతకగలరు ? వారు మీదనున్న వారి జీతాలు తక్కువ చేయనంటారు. ఒక ఉదాహరణ చెబుతాను. నాలుగు రొట్టెలున్నాయనుకొండి. దానిని ఆకలిలేనివానికి మూడు రొట్టెలిచ్చి ఆకలి ఎక్కువగా వున్నవానికి ఒకరొట్టె మాత్రం యిచ్చినట్టయితే న్యాయమా ? ఆకలిగలవానికి రొట్టెలులేవు, రొట్టెలున్నవానికి ఆకలిలేదు. నా నియోజకవర్గములో కుబీరు అనే గ్రామం వుంది. ఆ గ్రామంలో 10 ఎకరాల భూమిగల జమీందారున్నాడు. అతని యింటికి ఎన్నిగజాలు సరిపోతుంది ? ప్రక్కనున్న భూమిలేని మాలమాదిగల గతియేమవుతుంది ? వానికి యీ ఆరు రూపాయలు ఎట్లా సరిపోతాయి. ఇంతకుపూర్వం మూడు రూపాయలుండేది. ఆరు రూపాయలుగా ఖానూన్‌లోపల మేము మంజూరుచేశామని పెద్ద డంబాచారంగా చెబుతున్నారు. నెలకు ఆరు రూపాయలు, సిగరెట్లఖర్చుకయినంత లేదు. లెక్క కట్టండయ్యా, అది ధామన్ అవుతదా ? దానితోవాళ్ల పిల్లవాళ్ళ చదువులు ఏమికావాలి ? వారట్లావుంటే మీకు సౌఖ్యం దొరుకుతుందని మీ ఉద్దేశ్యమా ? లేకుంటే యేమిటి ?

Sri D. Sanjivayya: Mr. Speaker, Sir, I do not know how far this is relevant to the demand in question.

श्री जि. गंगारेड्डी : आप ज़रा हिन्दी में फ़रमाएँ तो मैं उसका जवाब दूँगा।

శ్రీ డి. సంజీవయ్య : నాకు ఉర్దూలో మాట్లాడడానికి తర్జుబాలేదు.

శ్రీ జి. గంగారెడ్డి : వారికది రాదు. నాకిది రాదు. అస్పృశ్యత ఎంతవరకు నివారణ అయిందోనని ఆశ్చర్యంగా చూస్తున్నాం. ఈ రోజు ఖారిజ్ ఖాతా, పోరంబోకు భూములు వాళ్ళకు పంచిపెట్టినామని కట్టుదిట్టంగా చెబుతున్నారు. కాని నా నియోజకవర్గంలో భగవంతరావు దేశాయి అనే భూస్వామి 45 ఎకరాల ఖారీజ్‌ఖాతా పైనా కబ్జాచేసుకుని కూర్చున్నాడు. కొంత తన భార్యపేరున వ్రాసినాడు. మరల తన భార్యపేరు కాదనిచెప్పి నౌకరుపేరున వ్రాశాడు.

మిస్టర్ స్పీకర్ : లేనివాళ్ళను గురించి చెప్పరాదు.

శ్రీ జి. గంగారెడ్డి : ఇకముందు చెప్పేప్రయత్నం చేయను.

శ్రీ డి. సంజీవయ్య : నాదగ్గరకు అటువంటి పికాయతులేమీ ఆయన తీసుకురాలేదు.

శ్రీ జి. గంగారెడ్డి : ఈ మాలమాదిగలకు కొన్ని భూములు ఇచ్చినారు. వాళ్ళు దున్నుకోడానికి అవకాశంవుంది. కాని వడ్రంగి దగ్గరకుపోతే, ఆపనిముట్టు కావాలని అడిగితే, వానిని ముట్టుకోడు. అప్పుడు ఇంకోఆయనను తోలుకొని రావాలి, ఎక్కడ ? మళ్లా కమ్మరి దగ్గరకుపోతే యిద్దరు కావాలి. ఒకడు ఒత్త ఊదేటోడు, ఒకడు సుత్తికొట్టేవోడు. ఇద్దరిని తెచ్చుకోవాలని కా పాయిన దగ్గరకుపోతే "ఆగు, నాకు కట్టెలుకొట్టి వెళుదువుగాని" అంటేకట్టెకొట్టాకా— 'చేన్కుకలిసె దున్నాలంటే ఆయనభార్యను తోలించాలి. ఇక్కడ పనిచేయాలి. ఇంతాచేస్తే ఆపనిముట్లు, అరక సామగ్రి నిజంగా సరిగా వుంటాయా ? దాంట్లో ఎలుగు, సలుగు అని ఒకవిధంవుంటుంది. ఇంతమట్టుకైతే సక్రమంగా దున్నుతది, ఇంతమట్టుకైతే దున్నదు అనేటటువంటి నాగలి పెట్టించే పరిస్థితి వుంటుంది. అప్పుడువాడు "బొడ్డు కాడికి పట్టుకుంటేనే ఇది నాఎడ్లను దున్నుతదని" చెబుతాడు. ఆ దున్నేటటువంటి వాడి బొడ్డుకు, యీ చేయించే టటువంటి వాడి బొడ్డుకు లెక్కరాదు. అది మరల చేనులోకి పోయేవేళకు అదిదున్నదు. విత్తనం సరైన సమయంలో వేసేదానికొరకై, పైసలుయిస్తారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నన్నా ?

శ్రీ జి. గంగారెడ్డి : మంత్రులకు తమద్వారా చెబుతున్నాను. పైసలు అవసరంలేని పనులైనా సక్రమంగాచేయడానికి యత్నం చేస్తున్నాము. ఒకసర్క్యులరువేసి ప్రతిగ్రామంలోను దండోరావేయిస్తే అంటరానితనం దూరం అవుతుంది. అంటరానితనాన్ని హృదయపూర్వకంగా దూరంచేయాలంటే ఎంతోఆలస్యం కావలసినపనిలేదు. కాని హృదయంలోపల అటువంటిఅభిప్రాయం లేదు. ద్రోణాచార్యులు, ధృతరాష్ట్రుడు, కృపాచార్యులు ఇటువంటివారు ఎంతో హృదయపరివేదనపడి తల్లడిల్లి పాండవులకు అన్యాయం అవుతున్నదని చెప్పినా యుద్ధసమయంలో బరాబరి శస్త్రంవిడిచినారు. కాంగ్రెసు సభ్యులలో చాలా మంది మిత్రులకు హృదయపూర్వకంగా తెలుసును; అన్యాయం జరుగుచున్నది అని. కాని లడాయివచ్చి వోటుతీసుకునే సమయంవచ్చినపుడు బరాబరి శస్త్రంవేస్తారు.

The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 25th July 1957.

★